నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, నాగమాంబపురం హరిజనులకు యిండ్ల వసతి యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allctment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, పెమ్మారెడ్డిపాలెం గ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, నార్తు మోపూరు అరుంధతీయులకు యిండ్ల స్థలము యిప్పించుటలో తీరని జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22.55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, కోవూరు గ్రామ మజరా చుండు గుంట హరిజనులకు యిండ్ల స్థలము యిప్పించుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, పురిణి హరిజనులకు సరియైన యిండ్ల స్థలము లేక వర్షాకాలము నీటివెల్లువ వలన నానా బాధలు పడుచుంటే ప్రభుత్వము హరిజనులకు సరియైన గృహ వసతి కల్పించలేనందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, యిందుపూరు గ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యేర్పాటుచేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc.. by ... Rs. 100

హరిజనులకు బాలబాలికలకు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయుటలో క్రైస్తవ పేరులున్నందున వారు హరిజనులైనను స్కాలర్‌షిప్పులు మంజూరు చేయకుండా నిరాకరించుటలో ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

To reduce the allotment of Rs. 1,22.55,400 for Welfare of Scheduled Tribes, Castes etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా, బీరగుంట అరుంధతీయులకు మంచి నీటి బావిని యేర్పాటు చేయించుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, దగదర్తి గ్రామ హరిజనుల యిండ్ల స్థలము యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా దామరమడుగు గ్రామ హరిజనులకు యిండ్ల స్థలాలు యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, కాశాయకాగొల్లు హరిజనులకు యిండ్ల స్థలము యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. ... Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, సంగం గ్రామ హరిజనులకు మంచినీళ్ల బావి ఏర్పాటు చేయుటలో తీరని జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, దామవరం హరిజనులకు యిండ్ల వసతి యేర్పాటు చేయుటలో జాప్యము చేయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes; Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, బొడ్డువారిపాలెం హరిజనులకు ఇండ్ల వసతి యేర్పాటు చేయుటలోను, స్మశానమునకు దారిని యేర్పాటు చేయుటలో తీరని జాప్యము చేయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, చెన్నూరు మజరా సిద్దారెడ్డిపాలెం హరిజనులకు మంచినీళ్ళ బావి త్రవ్వించుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, తురిమెర్ల గ్రామ హరిజనులకు యిండ్ల స్థలము యేర్పాటు చేయుటలో జాప్యము చేయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా పడమటపాలెం మజరా వెంగారెడ్డి పాలెం హరిజనులకు ఇండ్ల స్థలము యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందున.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, దువ్వూరు హరిజన ఇండ్ల స్థలము పల్లముగా వున్నందున దానిని మెరక చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, పడమటపాలెం హరిజనులకు పల్లె కాపులకు ఇండ్ల స్థలములు యేర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, యిస్కపల్లి గ్రామ హరిజనులకు స్మశానమునకును, రోడ్డుకు పోవుటకున్న దార్లు ఏర్పాటు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

Mr. Speaker :— Motions moved.

Sri Arutla Ramachandra Reddy :— I beg to move:

To reduce the allotment of Rs. 1,22,55,400 for Welfare of Scheduled Tribes, Castes, etc., by .. .. Rs. 100

తాలూకా, జిల్లా కేంద్రాలందు, హైద్రాబాదులాంటి ... పట్టణాలందు వెనుకబడిన తరగతులకై నడుపబడుచున్న ప్రభుత్వ సహాయముతో హాష్టళ్ల నిర్వహణ సరిగా లేవందున విద్యార్థులకు కలుగుచున్న ఇబ్బందులదూరము చేయుటలో ప్రభుత్వము విఫలమైనందుకు చర్చించుటకు.

Mr. Speaker :— Motion moved.

Sri S. K. Narayana Reddy :— I beg to move:

To reduce the allotment of Rs. 1,22.55,400 for Welfare of Scheduled Castes, Tribes, etc., by ... .. Rs. 100

1. to sanction drinking water wells in all the hamlets where Scheduled caste and Scheduled tribes live.

2. to provide enough funds to grant residential scholarships to all Harijans and poor Backward community students.

Mr. Speaker :— Motion moved.

DEMAND No. XXIX—IRRIGATION : Rs. 2,34,98,200.

Sri Tenneti Viswanadham :— I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by .. .. Rs. 100

For Neglect of the Sarada River basin.

Ta reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by ... .. Rs. 100

To discuss the attitude of the present Government on the Godavari-Krishna Water dispute.

Mr. Speaker :— Motion moved.

Sri P. Rajgopal Naidu :— I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by .. .. Rs. 100

For not closing the breach of Ramanna Cheruvu. Sarakallu village, B. Palam Sub-Taluk, Chittoor District since 16 years.

Mr. Speaker :— Motion moved.

Sri A.V.P. Vajravelu Chetti :— I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by .. Rs. 100

To urge on the Government to construct a channel from Palar River to Venkatagiri Kota Tank which would assist about 15 villages in the area.

Mr. Speaker :— Motion moved.

Sri Mudragada Veeraraghava Row :— I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by .. Rs. 100

To discuss the delay in taking up the Eleru Reservoir Scheme.

Mr. Speaker:—Motion moved.

Sri A. Venkateswar Rao:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by ... Re. 1

వరంగల్ జిల్లా పాఖాల, మాడన్నపేట కాల్వలు మరమ్మతు చేయించనందుకు సంగెపు కాల్వను పల్లపు కాల్వగా మార్చుటకుగాను క్రాసింగ్ కెనాల్ ను త్రవ్వించనందుకు అసమ్మతికి తెల్పుటకు.

Mr. Speaker:—Motion moved.

Sri Mudragada Veeraraghava Rao:— I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by .. Rs. 100

To discuss the neglect of repairs and restoration of tanks in Prattipadu Firka (East Godavari District) Bogamdani Cheruvu near Peddipalam.

Mr. Speaker:— Motion moved.

Sri K. Govinda Rao:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

For failure to construct any irrigation projects in Visakhapatnam District during the last 15 years.

Mr. Speaker:—Motion moved.

Sri Guntur Bapanayya:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

For failure of the Government to repair Gunderu drainage canal in Divi Taluk, Krishna District to facilitate the peasantry to grow more food crops.

Mr. Speaker:—Motion moved.

Sri D. Seetharamiah:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

To discuss the attitude of the Government in dropping down Nimmanapalli Project of Madanapalli Taluk though it is essential as a best measure against the famine conditions of this taluk.

Mr. Speaker:—Motion moved.

Sri Poola Subbiah:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

మార్కాపురం తాలూకాలోని తోకపల్లె ఆనకట్ట విషయం ఇన్వెస్టిగేషన్ పది సంవత్సరముల క్రిందట జరిగి, ప్రాజెక్టుకుగాను కంకర వగైరా తోలినప్పటికి, యింతవరకు ప్రాజెక్టు పని శాంక్షను చేయక, పని ప్రారంభించనందున.

Mr. Speaker:—Motion moved.

Sri C. D. Naidu:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

For not conducting repairs to the supply channel of Kajur Tank in Chittoor Taluk.

Mr. Speaker:—Motion moved.

Sri Swarna Vemayya:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

To urge on Government to provincialise the services of the work charged Lascars and enhance their pay scales.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

To urge on Government to repair the Ura tank of Chennur village, Kovur Taluk of Nellore District.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, జువ్వల దిన్నె మజరా చెన్నరాయని పాళెం హరిజనులకు గత 40 సంవత్సరములుగా మురుగునీటి పథకమును మంజూరుచేసి, అమలుపర్చుటలో జాప్యము చేయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, నార్తు మోపూరు గ్రామ హరిజన పాలెం వద్ద, అల్లూరు టాంకు సప్లై కెనాల్ రిపేర్లు చేయనందున హరిజన పాలెంలోనికి నీరు పోయి, వారి రాకపోకలకు అవరోధము కల్గుతుంటే యెట్టి చర్య తీసుకోనందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, రాచర్లపాడు, దగదర్తి కాల్వవల్ల 11 నాన్ డెల్టా గ్రామాదులకు పనికి వచ్చే కాల్వ పనిని యీ సంవత్సరము పూర్తి చేయనందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, అల్లూరు గ్రామములోని సుమారు 4000 ఎకరాలకు ఉపకరించే పాద భూముల స్కీమును చేపట్టి అమలు పర్చుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 2,34,98;200 for Irrigation by Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, దువ్వూరు చెరువులో తట్టు భూములు పనికి వచ్చే కట్టను పోయించి, అచ్చట రాజకీయ బాధితుల యొక్కయు, పేదల యొక్కయు భూములు సాగు వసతులు యేర్పాటు చేయనందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా, మునులపూడి గ్రామమునకు ఉపకరించే లిఫ్టు యిరిగేషన్ స్కీమును మంజూరు చేయుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా, నిడుమునలి గ్రామమువద్ద హరిజన పాలెమునకు పోవుటకు పి. డబ్ల్యు. డి. ఫుట్ బ్రిడ్జి 10 సం. ల క్రిందట పడిపోతే యిప్పటికి, కట్టక హరిజనుల యిబ్బంది పెట్టుచున్నందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, పురిటిపాలెం హరిజనులకు నీటి పారుదల సౌకర్యము గల్గించుటలో ప్రభుత్వము 16 సంవత్సరములుగా జాప్యము చేయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, తోచాం, వద్ద పెన్నేరు అను పథకమును మంజూరు చేయుటలో గత 15 సంవత్సరములుగ జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

To urge on Government for having abandoned fully or partially the tanks furnished hereunder for the purpose of assignment to the landless poor in Nellore and Kovur Taluks.

Kovur Taluk

1. Vegur, 2. Tarunarji, 3. Durvur, 4. Beeramgunta, 5. Indrapoor, 6. Purini, 7. Ramana tank Allur, 8. Mattam tank Allur, 9. Graddagunta, 10. Pedaputrudu, 11. Uppalapadu, 12. Varini, 13. Dampoor, 14. Vidavalur, 15. Mudivarthy, 16. Yelamanchipad, 17. Choukacherla, 18. Kovur, 19. Turimarla.

Nellore Taluk

1. Indukurpet, 2. Papireddipalem, 3. Padur, 4. Totapalligudur, 5. South Amulur, 6. Gangepatnam, 7. Kudithipalam, 8. Mudivasthipalam, 9. Brahmadevam, 10. Madarajugudur, 11. Kalivelapalam, 12. Mypad, 13. Chinnacherukur, 14. Narukur, 15. Kodur, 16. Edur, 17. Punnur, 18. Lebur, 19. Edggali, 20. Komirica, 21. Kakupalli, 22. Anakepalli, 23. Somarajupalli, 24. Pemubasthy, 25. Varigonda, 26. Pidatapolur, 27. Pynampuram, 28. Vallur, 29. Ipur.

Mr. Speaker:—Motions moved.

Sri C. K. Narayana Reddy:—I beg to move:

To reduce the allotment of Rs. 2,34,98,200 for Irrigation by Rs. 100

To urge the Government to take up Padiputlabailu irrigation scheme Pakala Firka of Chandragiri taluk immediately as a measure of permanent solution against this famine belt.

To further urge the Government to expedite the completion of supply channel to Agraharam Tank in Vayalapad Taluk forthwith as the same is in a famine area.

Mr. Speaker:—Motion moved.

DEMAND NO. XXX—ELECTRICITY : Rs. 1,51,45,200

Sri Y. C. Veerabhadra Gowd:—I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by Rs. 100

For not extending electricity to Gonegandla, Mulugundam, H. Karivadi villages in Pattikonda taluk, Kurnool District.

Mr. Speaker:—Motion moved.

Sri P. Narayana Reddy:—I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by Rs. 100

For not taking up the work of constructing a sub-station (Electricity) at Proumamilla in Badvel taluk, Cuddapah district.

Mr. Speaker:—Motion moved.

Sri Vanka Satyanarayana:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

For failure of the Government to extend electricity to the uplands areas in West Godavari District, i. e., Kovur, Chintalapudi, Tadepalligudem and Polavaram taluks.

Mr. Speaker:— Motion moved.

Sri D. Seetharamiah:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

To urge the Government to restore the supply of power to small workshops and other small units working below 15 H. p.

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

To urge the Government to give top priority to supply electricity for irrigation purposes at Kothakota, Nimmanapilli and Mudivedu areas of Madanapalli taluk, a chronically famine affected taluk.

Mr. Speaker:— Motions moved.

Sri Poola Subbaiah:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

మార్కాపురం తాలూకా, యెర్రగొండపాళెం గ్రామానికి, తదితర పరిసర ప్రాంతాలకు వ్యవసాయానికి గాను, విధ్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలని అర్జీ పెట్టుకున్నా యింతవరకు నెలకొల్పలేదు కాన వెంటనే యెర్రగొండపాళెం వగైరా గ్రామాలకు విధ్యుచ్ఛక్తి సరఫరా చేయునిమిత్తం.

Mr. Speaker:— Motion moved.

Sri. C. D. Naidu:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

For not taking up the scheme to extend electricity to Kukkdapalle and other village in Chittoor taluk.

Mr. Speaker:— Motion moved.

Sri. Swarna Vemayya:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

To urge on the Government to give effect to the pay scales of Bill-Collectors working in the Electricity Department on a par with the other Government servants in the State without any disparity.

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity bv
Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, ఉలపాళ్ల గ్రామమునకు విద్యుచ్ఛక్తి యిచ్చుటలో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 1,51,45, 200 for Electricity by
Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, అన్నారెడ్డిపాళెం గ్రామమునకు విద్యుచ్ఛక్తిని సప్లై చేయుటలో ఆలశ్యము జరుగుచున్నందుకు.

Mr. Speaker:— Motions moved.

Sri Arutla Ramachandra Reddy:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

తెలంగాణాలో విద్యుచ్ఛక్తిని తగ్గించి వ్యవసాయ పనులకు యివ్వవలెనని ప్రభుత్వం ప్రకటించుట వల్ల అధికాహారోత్పత్తికి జరుగనున్న ప్రమాదాన్ని తప్పించుటకు యథాప్రకారం విద్యుచ్ఛక్తి ఇచ్చుటకు గాను చర్చించుటకు గాను.

Mr. Speaker:— Motion moved.

Sri. B. Dharma Bhiksham:— I beg to move:

To reduce the allotment of Rs. 1,51,45,200 for Electricity by
Rs. 100

1 తెలంగాణాజిల్లాలో ప్రత్యేకముగ నల్లగొండ జిల్లాల్లో విద్యుచ్ఛక్తిని వ్యవసాయానికై సప్లైచేయుటకు జర్గుతూవున్న నిర్లక్ష్య వైఖరిని చర్చించుటకుగాను

Mr. Speaker:— Motion moved.

DEMAND No. XXXI- PUBLIC WORKS : Rs. 3,06,35,800.

Sri. P. Narayana Reddy:— I beg to move:

To reduce the allotment of Rs. 3,06,35,800 for Public Works by
Rs. 100

For not yet sanctioning the Maderu Project in Badvel Taluk, Cuddapah district.

Mr. Speaker:— Motion moved.

Sri A. P. Vajravelu Chetti:— I beg to move:

To reduce the allotment of Rs. 3,06,35,800 for Public Works by
Rs. 100

To urge on the Government to repair the Sogadaballa P.W.D. tank immediately.

Mr. Speaker:— Motion moved.

Smt. Arutla Kamala Devi:— I beg to move:

To reduce the allotment of Rs. 3,06,35, 800 for Public Works by
Rs. 100

భువనగిరి తాలూకాలోని దూది వెంకటాపురంలో గల ప్రభుత్వ భవనాలను ఆ గ్రామం భూ స్వామి స్వాధీన పరుచుకోగా ప్రభుత్వం 4 మాసాల క్రింద ప్రభుత్వ భవనాల భూస్వామి చేతిలో నుండి స్వాధీనపరచుకొనుటకు ఆజ్ఞలు గావించినా నేటి వరకు జిల్లా తాలూకా అధికారులు ప్రభుత్వ ఆజ్ఞలు అమలులో పెట్టనందుకుగాను చర్చించుట గురించి.

Mr. Speaker:— Motion moved.

Sri Arutla Ramchandra Reddy:— I beg to move:

To reduce the allotment of Rs. 3,06,35,800 for Public Works by Rs. 100

హైదాబాదు నుండి ప్రవహించుచున్న మూసీనదికి రెండు వైపుల చాల కాలం క్రింద కట్టుబడిన ఆనకట్టు 28 శిథిలావస్థలో వున్నందుకు ప్రభుత్వం వాటి మరమ్మత్తుకు పూనుకొనక పోవుట గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 3,06,35,800 for Public Works by Rs. 100

భువనగిరి తాలూకాలోని కొలనుపాక, ఇక్కుర్తి, గంధమిళ్ల, తదితర గ్రామాలందుగల మైనర్, మీడియమ్ సైజు చెరువుకుంట మరమ్మతుల గురించి చేర్చనందుకుగాను చెల్లించుటకు గాను.

Mr. Speaker:— Motions moved.

Sri B. Dharma Bhiksham:— I beg to move:

To reduce the allotment of Rs. 3,06,35,800 for Public Works by Rs. 100

నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ఎంప్లాయిసు మూని ప్రాజెక్టు ఎంప్లాయిస్ సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం అవలంబిస్తువున్న నిర్లక్ష వైఖరిని నిరసించుటకు గాను.

Mr. Speaker:— Motion moved.

DEMAND No. XXXII - FAMINE RELIEF : Rs. 32,50,200.

Sri. D. Seetharamiah:— I beg to move:

To reduce the allotment of Rs. 32,50,200 for Famine Relief by Rs. 100

To discuss the utter failure of the Government in tackling and solving recurring famine conditions in Rayalaseema districts on a permanent basis by launching a wide irrigational-well scheme and instituting for this purpose a Hydro-graphic Survey of the entire area of Rayalaseema and by supplying power to all existing irrigation wells of Rayalaseema as a top priority.

Mr. Speaker:— Motion moved.

Sri Swarna Vemayya:—I beg to move:

To reduce the allotment of Rs. 32,50,200 for Famine Relief by Rs. 100

రాష్ట్రములో శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలోను, రాయలసీమ జిల్లాలోను ప్రబలివున్న కరువు నివారణకు ఫామిన్ కోడును అమలు పర్చక, అచ్చట ప్రజలు, పనులు లేకను, తిండిగింజలు లేక, మంచినీరు లేకను, నానా యాతనలకు గురిఅగు చుండుటయేకాక, అచ్చట పశువులకు గడ్డి లేక కృశించి చనిపోవుచుంటే యీరాకాని, కరువు నివారణకు తగు శ్రద్ధ ప్రభుత్వము తీసుకోనందుకు.

Mr. Speaker:—Motion moved.

DEMAND No. XXXIV-TERRITORIAL AND POLITICAL PENSIONS: Rs. 6,16,700.

Sri Swarna Vemayya:—I beg to move:

To reduce the allotment of Rs. 6,16,700 for Territorial and Political Pensions by .. Rs. 100

ప్రభుత్వపు ప్రింటింగు ప్రెస్‌లో పనిచేయు కార్మికుల ఉద్యోగములు ఖాయము చేయుటలోను, వారి జీతాలు, బత్తెముల పెంచుట విషయములోను, వారి సాంకేతిక విద్య, గృహ, ప్రయాణ, ఆరోగ్య, వైద్య, విశ్రాంతి, మల మూత్రాల విసర్జన వసతులు యేర్పాటు చేయక కార్మికులు నానా యిబ్బందులకు గురిచేయుచున్న ప్రభుత్వమును విమర్శించుట.

Mr. Speaker:—Motion moved.

DEMAND No. XXXVII-FOREST DEPARTMENT: Rs. 46,12,300.

Sri Artutla Ramachandra Reddy:—I beg to move:

To reduce the allotment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

చెట్లు మొలుకలు మొలవని భూములను ప్రభుత్వం ఫారెస్టు ఏరియాలోకి చేర్చుకొని ఆ భూములను వ్యవసాయమునకై రైతాంగానికి ఇచ్చుటలో ప్రభుత్వం విఫలమైనందుకు చర్చించుటకుగాను.

Mr. Speaker:—Motion moved.

Sri Swarna Vemayya:—I beg to move:

To reduce the allotment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

నెల్లూరు జిల్లా, రేబాల, యిస్తపాలెం, కొత్తవంగలు, పవ్వేరు గ్రామాదులకు చెందిన సుమారు 600 ఎకరాల ఫారెస్టు నుండి తొలగించి వ్యవసాయ కార్మికులకు ఆ భూములు సాగుకు మంజూరు చేయమని కోరుటకు.

To reduce the allotment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

గిరిజన ప్రజలను, నిలువు దోపిడి చేయబడుచున్ననూ వారి చేత వెట్టి చాకిరి చేయించబడుచున్నను, వారి చేత నిర్బంధముగ పనులు చేయించబడు

చున్నను, వారి భూములు యితరులకు అన్యాక్రాంతము చేయబడుచున్నను ప్రభుత్వము వారికి యెట్టి న్యాయమును చేకూర్చనందుకు.

To reduce the allotment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

To urge on the Government to assign all Forest waste lands on which there is no tree growth, which is fit for cultivation, to the landless agriculture labourers.

To reduce the allotment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, దగదర్తి గ్రామములో చెట్టులేని సాగుకు లోయక్కైన ఫారెస్టు సుమారు 400 ఎకరముల భూమిని గదవర్తి హారిజనులకు యివ్వమని కోరుటకు.

To reduce the allotment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

ఫారెస్టు, సెటల్‌మెంటు సక్రమముగాను, న్యాయముగాను, జరగక, సాగు భూములను, ఫారెస్టుల క్రిందను, గ్రామాదులకు ఆనుకొనివున్న భూములను రిజర్వు ఫారెస్టుల క్రిందను, నమోదు చేయబడుచున్న అవకతవకలను చర్చించుటకు.

Mr. Speaker:—Motions moved.

Sri D. Seetharamiah:—I beg to move:

To reduce the alloment of Rs. 46,12,300 for Forest Department by .. Rs. 100

To urge on the Government to lease out all forest lands fit fo cultivation in Madanapalli Revenue Division to the neighbouring landless poor.

To further urge on the Government to remove the Reserve Forest line quite away from the hamlets of Kondamarri village of Madanapalli taluk.

Mr Speaker:—Motion moved.

DEMAND No. XXXIX-LOCAL ADMINISTRATION: Rs. 35,27,500.

Sri Tenneti Viswanadham:—I beg to move:

To reduce the allotment of Rs. 35,27,500 for Local Administration by .. Rs. 100

To discuss the policy of supersession of Municipalities.

Mr. Speaker:—Motion moved.

Sri D. Seetharamiah:— I beg to move:

To reduce the allotment of Rs. 35,27,500 for local Administration by .. Rs. 100

To urge on the Government to appoint a trained Valuation Officer forthwith for Madanapalli Municipality to correct the wrong and

irregular measures of taxation taken up by the Special Officer and Commissioner of Madanapalli Municipality and to stay all collection of Municipal Taxes till then.

Mr. Speaker:— Motion moved.

Sri P. Panasaramanna:— I beg to move:

To reduce the allotment of Rs. 35,27,500 for Local Administration by .. Rs. 100.

ద్వారపుడి గ్రామంలో పెద్ద సంత ప్రతివారం వారంలో మూడు రోజులు జరుగుతోంది 'వరుసగా' యిచ్చట చేనేత బట్టల వ్యాపారం విరివిగా జరుగుతుంది. మార్కెటు సరిగా లేనందున గోడవున్ను, వ్యాపారానికి వీలుగావుండే కొట్లు లేనందున వారి వ్యాపారం దెబ్బతింటోంది. వర్షం వస్తే రక్షణలేదు. చేనేత పారిశ్రామికులు వారి నాయకులు అనేక సం॥ల నుండి కోరుచున్నప్పటికి మార్కెట్టు కట్టనందుకు.

Mr. Speaker:— Motion moved.

Sri D. Seetharamiah:—I beg to move:

To reduce the allotment of Rs. 35,27,500 for Local Administration by .. Rs. 100

To discuss the abnormal enhancement of property profession and animal taxes and licence fee for shops and bunks in Madanapalli and Tirupathi Municipalities.

Mr. Speaker:—Motion moved.

DEMAND No. XLIV-CAPITAL OUTLAY ON INDUSTRIAL DEVELOPMENT: Rs. 1,37,89,600.

Sri Vanka Satyanarayana:—I beg to move:

To reduce the allotment of Rs. 1,37,89,600 for Capital Outlay on Industrial Development by .. Rs. 100

For failure of the Government to intervene and protect the sugarcane growers under Andhra Sugars Ltd., Tanuku, when the management is showing political discrimination in taking sugarcane among the growers and delay in payment to growers.

Mr Speaker:—Motion moved.

Sri Guntur Bapanayya:—I beg to move:

To reduce the allotment of Rs. 1,37,89,600 for Capital Outlay on Industrial Development by .. Rs. 100

For failure of the Government to intervene and protect the sugarcane growers under Chalapalli Sugars Factory when the management is showing political discrimination among the growers and delay in payment to the growers.

To reduce the allotment of Rs. 1,37,89,600 for Capital Outlay on Industrial Development by Rs. 100,

To criticise the Government's failure in Nationalising bus transport in East Godavary, Nellore and Rayalaseema district s.

Mr. Speaker:— Motions moved.

DEMAND No. LI—COMMUTED VALUE OF PENSIONS :

Rs. 12,34,000.

Sri P. Rajagopal Naidu:— I beg to move:

To reduce the allotment of Rs. 12,34,000 for Commuted Value of Pensions by .. Rs. 100

For not giving Dearness Allowance to pensioners.

Mr. Speaker:— Motion moved.

BUSINESS OF THE HOUSE.

Mr. Speaker :—I have to announce to the House the following decisions of the Business Advisory Committee held yesterday at 10-30 a.m.

The House will consider the Bills on the dates as shown below:
30-3-1962 (*Morning*):

1. The Andhra Pradesh Appropriation (Vote on Account) Bill, 1962.

2. The Andhra Pradesh Appropriation Bill, 1962 (Supplementary Budget).

3. The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1962 (Excess Grants).

4. The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1962 (Excess Grants).

30-3-62 (*Evening*) *and* 31-3-1962 (*Morning and Evening*).

1. The Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill, 1962.

2. The Andhra Pradesh Motor Vehicles (Taxation of Passengers and Goods) (Amendment) Bill, 1962.

3. The Andhra Pradesh (Andhra Area) Tenancy (Amendment) Bill, 1962.

1-4-1962 (*Morning*):

1. The Andhra Pradesh (Andhra Area) Village Panchayats (Amendment) Bill, 1962.

We shall now resume the discussion on the Budget.

Privilege Motion *re*:—Reply of the Finance Minister to the discussion on the Budget in the Legislative Council.

**Sri Tennti Viswanatham* (*Madugula*):—Mr. Speaker, Sir, I wish to raise a matter relating to a breach of privilege of this House. The newspapers have reported——and it is a fact——that the hon. Finance Minister gave his reply to the debate on Vote on Account in the Council.

It is a serious infringement of the rights of this House and breach of privilege. While the debate is going on in the Assembly he ought not to have made a reply in the Council and wind up the debate there. It is a breach of privilege of this House and I want, Sir, that you should protect our rights.

Mr. Speaker:—The hon. Finance Minister will take note of this. We shall deal with it tomorrow.

BUDGET (VOTE ON ACCOUNT) FOR 1962-63.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, నేను ఒక కట్ మోషన్ పంపించాను. అది టైమ్‌కే పంపించానను కొంటున్నాను.

A motion may be moved to reduce the amount of a grant under Rule 158 which says:

"(1) The Minister who moves a demand for a grant may make a statement explaining the policy underlying the demand.

(2) Any member may then make a motion to reduce the demand by a specified sum. No motion shall, however, be made which will have the effect of increasing or altering the destination of the demand.

(3) A motion may be moved to reduce the amount of a demand in any of the following ways:— ....

(4) Notice of motions under sub-rule (2) should reach the office of the Assembly not later than 3 p.m. on the third day of the general discussion of the budget.. ....

Rule 164 relating to Vote on account says:—

"The rules of procedure regarding the Budget shall generally apply to the grants called votes on accounts, votes of credit and exceptional grants, referred to in Article 206 of the Constitution.

(2) In particular and without prejudice to the generality of the foregoing provision, the following rules shall apply to votes on account:

(*i*) A motion for a vote on account shall state the total sum required and shall contain a schedule containing the details of expenditure of which that sum is composed and the various amounts needed for each department.

(*ii*) Discussion of a general character may take place on the motion as a whole.

(*iii*) Amendments may be moved for the reduction of the whole grant or for the reduction or omission of the items of which it is composed.

జనరల్ డిమాండ్స్‌కు ఏవైతే వున్నాయో అవే ఓట్ ఆన్ ఎకౌంట్స్‌కు కూడా అప్లయి అవుతా యనేది మన జనరల్ పాలసి. సామాన్యంగా జనరల్ డిస్కషన్‌కు అయిదు రోజులు ఎలాట్ చేస్తారు. అయితే బిజినెస్ ఎడ్వైజరి కమిటీలో ఏమి నిర్ణయించారో దీనికి మూడు రోజులే చేశారు. అయినా మూడవరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు ఇవ్వాలని వుంది. స్పీకర్‌కు డిస్క్రిషనరి రెసిడ్యుయరి పవర్స్ వున్నాయి. ఆ రెసిడ్యుయరి పవర్స్ ఎక్కడ స్పెసిఫిక్‌గా చెప్పబడి వుండదో అక్కడ వుంటాయి. స్పెసిఫిక్‌గా చెప్పిన తరువాత రెసిడ్యుయరి పవర్స్ రావటానికి వీలు లేదు.

I feel that my amendment is in order.

మూడవ రోజు ఇవ్వటానికి అవకాశం వుంది కనుక మూడవ రోజు ఇచ్చాను. కనుక నా ఎమెండ్ మెంట్‌ను ఎలౌ చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:—As I observed in the beginning itself, they cannot be strictly speaking called cut motions under rule 164, which says:

"Amendments may be moved for the reduction of the whole grant. or for the reduction or ommission of the items of which it is composed".

Under Rule 158, 3 p. m. has been fixed as the last hour on the third day of the general discussion of the budget for the receipt of cut motions on the general budget presented to us. According to Rule 155, the time allotted for general discussion of the budget is 5 days. But since only 3 days have been allowed for general discussion of the Vote on Account, even going by clause (4) of Rule 158, viz. that notice of motion should reach the office of the Assembly not later than 3 p. m. on the third day of the general discussion, if we compute the time, the hon. Member should have sent the amendment 50 hours before the last hour allotted for general discussion. Since he has given notice only yesterday morning, I am not admitting the amendment as it is not in accordance with the rules.

Sri Vavilala Gopalakrishnayya:—I request you that under the residuary powers exercised by the Speaker the amendment may be allowed.

Mr. Speaker:—Under Rule 263 relating to residuary powers, "all matters not specifically provided in these rules and all questions relating to the detailed working of these rules shall be regulated in such manner as the Speaker may from time to time direct."

According to Rule 164:—

"In particular and without prejudice to the generality of the foregoing provision, the following rules shall apply to votes on account:

(*i*) A motion for a vote on account shall state the total sum required and shall contain a schedule containing the details of expenditure of which that sum is composed and the various amounts needed for each Department.

(*ii*) Discussion of a general character may take place on the motion as a whole.

(*iii*) Amendments may be moved for the reduction of the whole grant or for the reduction or omission of the items of which it is composed."

"Discussion of a general character may take place on the motion as a whole". It says 'may take place'; it is not compulsory or mandatory.

Sri Vavilala Gopalakrishnayya:—I know it is general. When a specific matter is there, no general character will come. You have fixed the time as Saturday evening. That is, you have taken the general to the specific. As you have residuary power to allow or disallow a motion, this may be taken into consideration and you may

allow the motion under your residuary or discretionary power. There is no bar.

Mr. Speaker:—But on principle I do not want to allow it.

*శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) :—అధ్యక్షా, గంజి రామారావుగారు ఆలస్యంగా వచ్చారు. వారి cut motions ను allow చేయవలసిందిగా కోరుచున్నాను. He was not in his seat when his name was called. I request you to consider his case.

Mr. Speaker:—I am sorry I cannot consider it. If he had come and taken his seat before all the names were read, certainly I would have allowed.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :—అధ్యక్షా, ఇపుడు బడ్జెట్ debate జరుగుచున్నది. ఈవేళ ఆఖరురోజు అయినప్పటికి R. T. C. పైన ప్రభుత్వము ఏమికూడా ప్రసంగము చేయలేదు. మన ప్రభుత్వము నిర్వహించేటటువంటి Corporations లో ఇది చాలా ప్రధానమైనది. దాంట్లో ఎక్కువ పెట్టుబడివుంది. కనుక అది ఎలా నడుస్తున్నది, దాని financial position ఏమిటి, ఆ వివరాలు House ముందు పెట్టకపోవడం సరియైనది కాదు. కనుక ప్రభుత్వాన్ని దాన్నిగురించి వారి అభిప్రాయము చెప్పవలసిందిగా తమరు direct చేయాలని కోరుతున్నాను.

*శ్రీ వి. గున్నయ్య (కొత్తూరు) :—అధ్యక్షా, ఈ సభా కార్యక్రమములలో గౌరవసభ్యులు, విశ్వనాథంగారు, గోపాలక్రిష్ణయ్యగారు, ఇంకెవరైనాగాని, దయచేసి ఇంగ్లీషులో మాట్లాడకుండా, తెలుగులోనే వీలైనంతవరకు మీ హయాములో మాట్లాడవలెనని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సాధ్యమైనంతవరకు తెలుగులోనే అన్ని ప్రసంగాలు జరిగేటట్లు ఈ అయిదు సంవత్సరాలు పూర్తి అయ్యేలోపల ప్రయత్నము చేస్తాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, R. T. C. report విషయంలో మరి ఇంతవరకు మీరు ఏమీ చెప్పలేదు.

Mr. Speaker:—I request the Government to please take note of it.

*శ్రీ జె. వెంగలరావు (వేంసూర్) :—అధ్యక్షా, ఈ బడ్జెటును బలపరుస్తూ ఒక విషయము మనవి చేయదలచుకొన్నాను. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలు సరిగా ఖర్చు అవుతున్నాయా లేదా, lapse అవుతూ ఉంటె ఎందుకు lapse అవుతున్నాయి. Departments lapse చేస్తున్నాయా, అనేవిషయం జాగ్రత్తగా పరిశీలించి, అవి lapse కాకుండా తగుచర్య తీసుకొనవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మధ్యతరగతి ప్రాజెక్టులకు ప్రతి సంవత్సరము కేటాయింపు జరుగుతున్నది గాని, రెండవ పంచవర్ష ప్రణాళికలోగాని, మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి భాగములోగాని, ఇంతవరకు అవి ప్రారంభించడం జరగలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. వాటికి technical sanctions ఇస్తే, administration sanction లేదని, అది వస్తే, ఇంకొకటి లేదని ఈ విధంగా కాలయాపన జరుగుతున్నదేగాని తెలంగాణా ప్రాంత

ములో ఒక మధ్యతరగతి ప్రాజెక్టు కూడా ఇంతవరకు, మూడవ ప్రణాళిక మొదటి దశలో కూడా ప్రారంభం కాలేదు. అంతేకాకుండా, జిల్లా పరిషత్తులకు పంచాయితీ సమితులకు ఇప్పుడు ఇస్తున్నటువంటి ధనము చాల తక్కువ. వాటికి ఇంకా ఎక్కువ grant చేయవలెనని నేను కోరుతున్నాను. చాలా మంది, ఈ జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు డబ్బు దుర్వినియోగం చేస్తున్నాయని చెప్పినట్లుగా నేను చూశాను. అది సరిఅయిన అభిప్రాయము కాదు. ఎవరో కొంచెము పొరబాటు చేస్తే దానిని మొత్తం అందరిమీద రుద్దడం న్యాయంకాదు. ఇదివరకటి కంటె పటిష్టంగా, బాగా జిల్లా పరిషత్తులు పని చేస్తున్నాయని మనవి చేస్తున్నాను. వీటికి ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వాలి. ముఖ్యంగా జిల్లా పరిషత్తులకు, పంచాయితీ సమితులకు ఆదాయం చాలా తక్కువ. కనుక వాటికి ఇంకా అదనంగా equalization fund క్రింద grants ఇవ్వాలని కోరుతున్నాను. అంతేకాకుండా, ఈ Revenue Board అనేటటువంటిది, ఉండకూడదు. దీనివల్ల అనవసరంగా ఆలస్యం జరుగుతుందనే విషయం మన ముఖ్యమంత్రిగారైన సంజీవరెడ్డిగారికి తెలుసును. ఇదివరకే ఈ విషయం గురించి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అటువంటప్పుడు, ఈ Revenue Board లో ఇంకొక సభ్యుడిని పెంచారు. Panchayat Raj Commissioner అని ఒకరిని పెట్టారు. దానివల్ల ఇంకొక మెట్టు ఆలస్యం అవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. Decentralization of power అనిపెట్టి పంచాయితీరాజ్ కమీషనరు అని వారికి ఈ అధికారాలు ఇస్తే, జరగవలసిన కార్యక్రమాలు వెనుకటికన్నా ఎక్కువ ఆలస్యంగా జరుగుతాయి. అందువల్ల, Planning Secretary కే ఈ Panchayat Raj Commissoner హోదాను ఇచ్చి, ప్రత్యేకంగా ఈ Panchayat Raj Commissioner అనే ఉద్యోగాన్ని తీసివేయాలని, రివిన్యూబోర్డులో ఒక సభ్యుని తగ్గించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. తరువాత ముఖ్యమంత్రిగారు సింగరేణి కాలరీస్ విషయంలో తీసుకొన్న నిర్ణయం చాలా మంచిది. వారు చాలా ధైర్యంగా, సాహసంతో చేసినటువంటి ఆ నిర్ణయమునకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఆ నిర్ణయం నుంచి వారు వెనుదీయకుండా, ఆ పారిశ్రామికసంస్థను కేంద్రానికి ఇవ్వకుండా, రాష్ట్రప్రభుత్వ ఆధీనంలోనే ఉంచవలెనని వారిని కోరుతున్నాను. ఎందుకంటె, అది ఆంధ్రప్రభుత్వానికి ఉన్నటువంటి మంచి పారిశ్రామికసంస్థలలో ఒకటి, మరియు లాభకరమైనటువంటిది. దానిని కేంద్రప్రభుత్వము తీసుకొన్నట్లయితే, మనకు చాలా నష్టము కలుగుతుంది. అందుచేత దానిని మన ఆధీనంలోనే ఉంచాలి.

ఈ మధ్యన కొత్తగూడెంలో, మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, ఏదో కల్లు దుకాణంలో ఒక తగాదా రాగా, దానిని అక్కడఉన్న స్థానికాధికారులు చక్కగా అదుపులో తీసుకువచ్చారు. కాని, అక్కడ కొంతమంది దానినే సాకుగా తీసుకొని ఈ వారం రోజులనుంచి అక్కడ ఉత్పత్తిని ఆపుచేయడానికి ప్రయత్నం చేశారు. ఒక ప్రక్కన ప్రపంచములో ఉన్న కార్మికులంతా ఒకటే నని చెప్పుతూ, ఇంకొకప్రక్కన national integration అని చెప్పుతూ, మూడవ ప్రక్కన భారతదేశములో ఉన్నటువంటి ఇతర ప్రాంతములో వాళ్ళుకూడా,

ఘోరక్‌పూర్ వాళ్ళుకూడా ఇక్కడ పనిచేయకూడదని చెప్పేటటువంటినినాదము చాలా ఆశ్చర్యకరమైనటువంటిది, ప్రాథమిక హక్కులకే భంగకరమైనటువంటిది. భారతదేశములో ఉన్నటువంటి పౌరుడు ఎక్కడైనా వచ్చి కూలి చేసుకోవచ్చు. అటువంటప్పుడు, వారిని పంపించాలి, వారు అక్కడ ఉండకూడదు అనేటటు వంటి వొత్తిడిని కార్మికులు management మీద వొత్తిడిచేసి, ఈ వారము రోజులనుంచి సింగరేణికాలియరీస్, కొత్తగూడెంలో ఉన్నటువంటివారు ఉత్పత్తిని ఆపు చేశారు. ఇది చిన్న విషయంకాదు. ఒకప్రక్కన కొత్త పరిశ్రమలు స్థాపించాలి, ఉత్పత్తిని పెంచాలి, ఇది ప్రభుత్వము చేయలేదని విమర్శిస్తూ, రెండవ ప్రక్కన ఉత్పత్తిని ఆపు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక్క కొత్తగూడెంలోనె రోజుకు అయిదువేల టన్నులు బొగ్గు ఉత్పత్తి అవుతుంది. 120 వాగన్లు అక్కడ ఎగుమతి అవుతున్నాయి. 13,000 మంది స్థానిక కార్మికులు, 1200 మంది ఘోరక్‌పూర్ కార్మికులు అక్కడ పని చేస్తున్నారు. అటువంటి దానివిషయంలో, ఎవరో కల్లు దుకాణంలో కొట్టుకొన్నారనే దానిని సాకుగా తీసుకొని, ఈవేళ ఘోరక్‌పూర్ labour ను పంపించకపోతె మేము పని చేయము అనే వొత్తిడిని management మీదవేసి ఈ కార్యక్రమాన్ని చేస్తున్నటువంటి వారి విషయంలో ప్రభుత్వం తగుచర్య తీసుకొని ఇకముందు ఇట్లాంటిది జరగకుండా చేయాలని కోరుతున్నాను. ఈ కార్మికుల బెదరింపులకు లొంగిపోయి కొన్నివందల కోట్లు రూపాయలలో స్థాపించినటువంటి ఈ పరిశ్రమలను వారి దయాదాక్షిణ్యాలలో ఉంచకుండా దానిని emergency services గా declare చేసి అటువంటి పరిస్థితిని ఇకముందు కలగకుండా చేయవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. సూర్యనారాయణ (పాలకొండ):—అధ్యక్షా, మన ఎన్నికలలో జరిగిన అత్యాచారాలను, అక్రమాలను write off చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారు సెలవిచ్చారు. కాని ఉద్యోగస్తులు చేసినటువంటివి మాత్రము write off చేయకూడదని నేను వారికి మనవి చేస్తున్నాను. ఉద్యోగస్తులు ఎన్నికలలో వోటర్లమీద తమ అధికారాన్ని ప్రభావాన్ని చూపించి వోటర్లను వంచించి వారిచేత ప్రభుత్వ పక్షమున వోటు చేయడం అనేది చాలా అన్యాయము, అక్రమమని నేను మనవి చేస్తున్నాను. మా పాలకొండ తాలూకాలో జరిగిన కొన్ని విషాద సంఘటనల తమద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. రాజాం గ్రామంలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు రాత్రింపగళ్లు జీపులు వేసుకొని ప్రచారము చేసి వోటర్లపైన వొత్తిడిచేసి, ప్రభుత్వ పక్షమున వోటు చేయని యెడల వారికి తగిన శిక్షలు, వేస్తామని, వారిని బెదరించి, లొంగదీసి చాలా అన్యాయాలు అక్రమాలు చేశారు. అంతేకాకుండా వారి తాలూకు విద్యుక్తధర్మ నిర్వహణ విషయంలో ఇదివరకు వారిపైన అనేక ఫిర్యాదులు కూడా చేసి ఉన్నాము. కాని వాటిపైన ప్రభుత్వము ఏవిధమైన చర్య తీసుకోలేదు. ఈ విషయంలో ఇప్పుడైన ప్రభుత్వము శ్రద్ధ తీసుకొని విచారించి తగిన చర్య తీసుకోవలెనని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత పాలకొండ తాలూకాలో, నందివాడవద్ద, నాగావళ్లి నదిపైన ఒక ప్రాజెక్టు నిర్మించే విషయంలో లోగడ మాజీ ముఖ్యమంత్రిగారిని నీటిపారుదల

మంత్రిగారిని దానికి శంఖుస్థాపన చేయడానికి అక్కడ స్థానిక శాసన సభ్యులు, రైతులందరు కూడా ఆహ్వానించినారు. వేలాది ప్రజలు, రైతులు అక్కడ ఎన్నేళ్ళనుంచో కలలు కంటున్న ఒక ప్రాజెక్టు వస్తుందని ఆ ప్రారంభోత్సవం చూడడానికి వచ్చినారు. అందరు దానిని చూడడానికి వెళ్లాము. అక్కడకు వెళ్ళిన తరువాత ఒక సంఘటన జరిగింది. ఆ ప్రాజెక్టుకు అల్లాట్‌మెంటుగాని, ఎస్టిమేటుగాని, ప్లాన్‌గాని, డిజైన్‌గాని లేనందున ఆ నదిమీద ఎక్కడ ఆనకట్ట కట్టెదరో తెలియక ఎక్కడ foundation stone వేయాలో తెలియక ప్రభుత్వ ఉద్యోగస్తులకు మంత్రివర్యులకు ఇక్కట్టు కలిగింది. అప్పుడు ఉద్యోగస్తులు చెప్పారు. ఎక్కడో ఒకచోట stone వేయండి లేకపోతే కార్యక్రమం భంగం అవుతుందంటే ఒకమూల ఒకరాయి వేశారు. ఇది కేవలం ఎలక్షన్సు కొరకు వేసిన foundation గాని ప్రాజెక్టును వేసిన foundation కాదని అక్కడకు వెళ్ళినవారంతా దైన్యంతో తిరిగి ఇళ్ళకు చేరుకున్నారు. ప్రజలను ఏదో విధంగా ఎన్నికలలో మోసగించి వోట్లు పుచ్చుకొందామని యికముందు యిటు వంటివి చేయకుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ ఏదో ఒక foundation వేయటం జరిగింది గనుక ఇరిగేషన్ మంత్రిగారు శ్రద్ధతీసుకొని అక్కడ ఒక ప్రాజెక్టు కట్టించవలసిన అవసరం ఉన్నది గనుక, దాని నిర్మాణా నికి తగుచర్యలు తీసుకొనవలెనని కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో ఉన్న పార్వతీపురం డివిజన్‌కు చెందిన కోఆపరేటివ్ సంస్థలు విజయనగరం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ పెట్టినప్పటినుంచి అందులో చేరియున్నవి. సక్రమంగా పని చేస్తున్నవి. కాని ఏ కారణం చేతనో ఆ సొసయిటీలనన్నింటిని కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, శ్రీకాకుళంలో కలిపి వేయటానికి కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారు. అది సబబు కాదు. మొదటినుంచి ఉన్నట్లుగానే ఉంచమని ఆ సొసయిటీల వారు మహాసభ ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా తీర్మానం ప్యాస్ చేసినా ప్రభుత్వం 600 సొసైటీస్‌ను శ్రీకాకుళం కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకుకు affiliate చేయాలని వత్తిడి చేస్తున్నది ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మనవి చేస్తున్నాను. అట్టి ప్రయత్నం విరమించమని ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను.

పాలకొండ తాలూకాలో సంకిలివద్ద నాగావళి నదిపైన వంతెన కట్టుట జరిగింది. కాని దానిని open చేయక పూర్వమే కూలిపోయింది. మూడు సంవత్సరాలైనది. దానిని తిరిగి నిర్మించటంగాని, బాగుచేయించటంగాని జరగలేదు. అక్కడ submereable bridge కట్టించారు. అక్కడ నీటి ప్రవాహం వత్తిడి సాంకేతిక నిపుణులు తెలుసుకోలేదని భావిస్తున్నాను. అక్కడ high level bridge నిర్మించాలి. త్వరలో నిర్మిస్తారని ఆశిస్తున్నాను.

రైతులు land revenue మొత్తం ఎంతకట్టాలో తెలియుటలేదు. సంవత్స రం పొడుగునా—నీటి తీరువాలని, అదనపు పన్నులని, కమర్షల్ టాక్సులని, వేసి వారిని యిబ్బందుల పాలు చేస్తున్నారు. ఒక్కొక్క రైతు ఎంతకట్టాలో సంవత్సరారంభంలోనే డిమాండ్ నోటీసు పంపితే ఎట్లాగో బాధలు పడి

కట్టుకోగలరు. పంటల సైము అయిపోయిన తరువాత కూడ అక్టోబరు, నవంబరు నెలలో కూడ డిమాండుచేసి వత్తిడి చేయుట న్యాయంకాదని, దానిని గురించి తగు శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* *శ్రీ టి. పోతరాజు (విజయవాడ నార్త్)*:— అధ్యక్షా, గౌ. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలపై ప్రతిపక్ష సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో జనరల్‌గా ఏకీభవిస్తూ విజయవాడ పట్టణానికి సంబంధించిన ముఖ్యసమస్యలను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తేదలచాను.

విజయవాడ పట్టణంలో 2 అభివృద్ధి స్కీములు 1956 లో ప్రభుత్వం అమలు జరిపింది. ఈ స్కీములు అమలు జరిపే విధానం ఎంత దారుణంగా వుందో యీ రెండు విషయములు చూస్తే అర్థం అవుతుంది. పన్నులద్వారా ప్రజలనుంచి వచ్చే డబ్బును ఖర్చు చేయుటలో ఏమాత్రం శ్రద్ధ చూపించకుండ విపరీతంగా దుర్వినియోగం జరుగుతుంటే ప్రభుత్వం మెదలకుండ కూర్చుంటోందని మనవి చేయాల్సిఉంటుంది. ఈ స్కీములలో బెజవాడ కృష్ణలంక పైలట్ స్కీము అనేది మంచినీటి సరఫరా స్కీము ఉన్నది. ఆ పట్టణం జనాభా దాదాపు 3 లక్షలు. అక్కడ కృష్ణానది, జీవనది, ప్రవహిస్తోంది. దురదృష్టకరమైన విషయమేమంటే—ఈ మూడు లక్షల జనాభాలో మూడవ వంతుకు మాత్రమే **protected water supply** ఉన్నది. తక్కిన రెండు లక్షల జనాభాకు మంచినీరు త్రాగే సదుపాయాలు లేక చాలాకాలంగా బాధపడుతున్నారు. ఆ పట్టణంలో విపరీతమైన ఎండలు; అక్కడ శీతోష్ణ పరిస్థితులనుబట్టి సమృద్ధిగా నీటి సరఫరా చేయకపోతే అనారోగ్యం వ్యాపిస్తుంది. ఈ పైలట్ స్కీము, మంచినీటి సరఫరా కొరకు 1956 లో అమలులోకి తీసుకురాబడింది; 75 లక్షల స్కీము. ఇది **Public Health Engineering Department** వారికి వప్పచెప్పారు. మొట్టమొదట ఒక ట్యూబ్ వెల్ తీశారు. తీసినవెంటనే అది బ్రద్దలయినది. యంత్రాలు పాడైపోయాయి. 30 వేల రూపాయలు, ఒకచుక్క నీరు రాకుండ దుర్వినియోగం అయిపోయింది. **Public Health Engineering Department** లో కొంతమంది ఇంజనీర్లు తాము అపర భగీరథులమని భావిస్తుంటారు. అయిదు సంవత్సరాలకాలం సుదీర్ఘ ఘోర తపస్సుచేసి దాదాపు 25 లక్షలు ఖర్చుపెట్టి దాని పర్యవసానంగా మొట్టమొదటి అంచనాలో నిముషానికి 4 ట్యూబ్ వెల్స్ ద్వారా 4,800 గ్యాలన్ల నీరుకొత్త బస్తీకి సప్లై చేయవచ్చునని, హెడ్ క్వార్టర్స్‌ద్వారా సప్లై అయ్యేనీరు పాతబస్తీకి పరిమితం చేయచ్చునని అంచనా వేశారు. 25 లక్షలు ఖర్చుపెట్టిన తరువాత దాని పరిస్థితి ఏమి తేలినదంటే-దానిలో నాల్గవ వంతు నీరు మాత్రమే లభ్యం అవుతుందని, అనగా 4,800 గ్యాలన్ల బదులు 1200 గ్యాలన్లు మాత్రమే సప్లై అవుతుందని చెబుతున్నారు. దానికి 20 H.P. **submerge able pump sets** మనదేశంలో తయారుకావు, ఇతర దేశాలనుంచి మనకు లభ్యం అయితే — వాటిద్వారా యీ నీటిని ఉత్పత్తి చేయవచ్చునని చెబుతున్నారు. దానినిబట్టి యించుమించుగా ఆస్కీము విఫలమయినది. ప్రజల ద్రవ్యం అంత దారుణంగా దుర్వినియోగం చేస్తే, అది ఎవరు చేశారు, ఎందుకు చేశారు, దానికి మూలకారణాలు ఏమిటి ? — అని గత ప్రభుత్వం పట్టించుకొనకపోవటం అతిదారుణ విషయమని మనవి చేయవలసియుంటుంది.

ఈ అపర భగీరథులను ఏ రంభా ఊర్వశీ తిలోత్తమలలో ఎవరు చెడగొట్టారో తెలియదుగాని, దానికి మూలకారణం ఏమిటి అన్నది ప్రభుత్వము పరిశీలన చేయవలసి ఉన్నది. అవసరమైతే ఒక ఎంక్వయిరీ కమిటీవేసి పూర్తి విచారణ జరిపించాలని మనవి చేస్తున్నాను. బెజవాడ మునిసిపాలిటీ స్వంత చొరవ తీసుకుని కృష్ణా రివర్ బెడ్‌లో మూడుమాసాల క్రితం ఒక ట్యూబ్ వెల్ దించింది. అందులో ఆరంగుళాల ఒక టయల్ బోరింగ్ వేస్తే 18 వందల గాలన్ల నీరు ఉత్పత్తి అయినది. అలాంటివి ఆరు ట్యూబ్ వెల్స్ కట్టినట్లయితే 20 లక్షల గాలన్లకు తక్కువ కాకుండా నీరు సరఫరా చేయవచ్చునని ఛీఫ్ ఇంజనీర్స్ అంచనాలు వేశారు. 25 లక్షలు ఖర్చుపెడితే, 12 వందల గాలన్లు మాత్రమే నీరువచ్చే దుస్థితి యేర్పడింది అన్నమాట. ఒక్కొక్క బావికి 10 వేల రూపాయలు ఖర్చుపెడితే, నిమిషానికి 18 వందల గాలనుల నీరు సప్లయి చేసే పరిస్థితి ఉంది. మునిసిపాలిటీవారి అంచనాప్రకారం ఆరు ట్యూబ్ వెల్స్‌ను దించి దాని ద్వారా నీరు సరఫరా చేస్తే మొత్తం న్యూ టౌన్ ఏరియాకు నీరు సమృద్ధంగా సరఫరా అవుతుందని చెబుతున్నారు. అది చీఫ్ ఇంజనీర్ గారు కూడ ఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ 75 లక్షల స్కీము ద్వారా జరిగినటువంటి అవకతవకలను విచారించటంతోపాటు—అంతటితో ఆ సమస్యను అట్లాగే వదలిపెట్టకుండా, వెంటనే యీ కొత్త స్కీమును ఆమోదించి అమలులోకి తీసుకురావాలని మనవి చేస్తున్నాను. దీనిక్రింద ఇప్పటికి రెండు రిజర్వాయర్లు కంప్లీట్ అయినవి. మూడవది కడుతున్నారు. ఆ రెండు రిజర్వాయర్లు యీ కృష్ణలంక పైలట్ స్కీము ద్వారా సరఫరా అయ్యేటటువంటి నీరు సరిపోవటంలేదు. ఇప్పుడు యీ కృష్ణా రివర్ బెడ్‌లో దించినటువంటి బావుల ద్వారా ఆ రిజర్వాయర్లకు గొట్టాలు తగిలించి నట్లయితే, యీ స్కీము మొత్తము విలువ మూడులక్షల రూపాయలు మాత్రమే అవుతుంది. ఈ మూడు లక్షల రూపాయల వ్యయంతో నేరుగా యీ కృష్ణా రివర్ బెడ్ నుండి యీ ట్యూబ్ వెల్స్ ద్వారా ఆ వాటర్ టాంక్స్‌కు కనెక్ట్ చేయాలని మనవి చేస్తున్నాను. 28—6—61 న రెండవ రిజర్వాయర్ ఓపెనింగ్ సెరమనీ సందర్భంలో గౌరవనీయ మాజీ ముఖ్యమంత్రి గారు అక్కడి ప్రజలు ప్రశ్నలు వేసినపుడు ఒక మాట చెప్పారు. "ఏమైనాసరే, యీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌వారు చేసిన యీ బంగ్లింగ్ విషయంలో వెంటనే ఒక కమిటీవేసి ఎంక్వయిరీ జరిపిస్తాము" అని చెప్పారు. ఆవిధంగా వారు చెప్పి, ఇప్పటికీ సంవత్సరం గడిచింది. గత ప్రభుత్వం ఏ చర్యతీసుకోలేదు. కనీసం నూతనంగా ఏర్పడిన ప్రభుత్వమైనా యీ విషయంలో తక్షణమే చర్యలు తీసుకొంటుందని ఆశిస్తున్నాను, అప్పుడే బెజవాడలో ఎండలు ప్రారంభమైనవి. కాబట్టి వారికి మంచినీరు సరఫరా అయ్యే మార్గాలు త్వరితగతిని చేయవలసిన అవసరము ఉన్నది. బెజవాడకు ఇంకోస్కీము కూడ ఉన్నది. అది అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ స్కీము. అది కూడ 1956 వ సంవత్సరంలోనే అమలు జరుపబడింది. ఈ స్కీముకూడ దురదృష్టవశాత్తు యీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌కే అప్పజెప్పబడింది. రెండు బ్లాకులలో యీ స్కీము అమలు జరుపబడింది. 1956 నుండి దాదాపు మూడు నాలుగు సంవత్సరాలు అక్కడ ప్రజలను ఇంచుమించు యమయాతనలు పెట్టా

రని చెప్పవలసి ఉంటుంది. రోడ్లు త్రవ్వారు: గోతులు త్రవ్వారు: గొట్టాలు వేశారు; ఆ వేసినవితప్పు అని మళ్లీపీకారు; మళ్లీ గొట్టాలు బ్రద్దల కొట్టారు; మళ్లీ రోడ్లు కట్టేయటం జరిగింది. మొత్తంమీద మనిషి నడవటానికికూడ వీల్లేకుండా చేశారు. వర్షాకాలంలోకూడ గోతులు పూడ్చకుండా, విపరీతమైన బాధలకు అక్కడి ప్రజలను గురిచేశారు. ఒక గోతిలో పడి ఒక మనిషి చచ్చిపోవటం కూడ జరిగింది. ఈ దారుణమైన బాధలకు ప్రజలను గురిచేసిన తర్వాతకూడ దాని పరిస్థితి ఎట్లా ఉన్నదంటే, దీనికి సుమారు 25 లక్షలు ఖర్చుపెట్టారు. ఈ స్కీము మొత్తము విలువ 73 లక్షలు. ఈ 25 లక్షలు ఖర్చుపెట్టిన తర్వాత ఎక్స్‌పర్ట్స్ అయిన మన ఇంజనీర్స్‌కు జ్ఞానోదయం కలిగినట్లు తెలుస్తున్నది. నీళ్ల సరఫరా సమృద్ధిగా ఉంటేనేగాని యీ అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ పని చేయదుకాబట్టి, ఇప్పుడు ఆ నీటి సరఫరా అయ్యే అవకాశాలులేవు కాబట్టి, నీళ్లు లేకపోతే యీ స్కీమువల్ల లాభంలేదు కాబట్టి, యీ స్కీము ఆపుదల చేస్తున్నామని, యీ ఐదు సంవత్సరాల తర్వాత, ఇంత డబ్బు ఖర్చుపెట్టిన తర్వాత, ఇటువంటి దురదృష్టకరమైన నిర్ణయానికి వచ్చారు. సమృద్ధి అయిన నీటి సరఫరా ఉంటేనేగాని అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ స్కీము పనిచేయదు అనే విషయం దారినపోయే దానయ్యకుకూడా బాగా తెలుసు. కాని మన పెద్దపెద్ద ఇంజనీర్స్ ఆ విషయాన్ని మొట్టమొదట ఎందుకు ఆలోచించలేదో తెలియదు. కొంత డబ్బు ఖర్చుపెట్టి నతర్వాత, ప్రజలు బాధలుపడిన తర్వాత, కొందరు చచ్చిన తర్వాత, 25 లక్షల రూపాయలు ప్రజాద్రవ్యము దుర్వినియోగం అయిపోయిన తర్వాత. యీ స్కీము విఫలం అయిందని, లాభంలేదని, మూల పెడతామని ఇప్పుడుచెప్పటం అత్యంతదారుణమైన విషయమని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి నేరస్థులమీద కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అప్పుడే ప్రభుత్వం ఎడల ప్రజలకు విశ్వాసం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

మూడవది—కృష్ణలంక రివెట్‌మెంట్ స్కీము. దీని చరిత్రకూడ అతి దారుణమైన చరిత్ర అని చెప్పవలసిఉంది. కృష్ణలంక ఏరియాలో నివసించే దాదాపు 30 వేల జనాభా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో విపరీతమైనభయంతో గుండెలు చేత్తోపట్టుకొని జీవిస్తూ ఉంటారు. 1949 లో విపరీతమైన ఫ్లడ్స్ వచ్చినపుడు, అప్పటి కాంపోజిట్ మద్రాసుస్టేటుయొక్క ప్రభుత్వము యీ రివెట్‌మెంట్ స్కీమును ఆమోదించింది. ఇది 8 లక్షల వ్యయంతో కూడిన స్కీము. కాని ఆ డబ్బు ఇవ్వటానికి సిద్ధపడనందున ఆ ఆమోదించిన స్కీము అమలులోకి రాకపోతే కృష్ణలంకలో నివసిస్తున్న ప్రజలే పౌరసమితిగా ఏర్పాటై ముందుకువచ్చి "మేము చాలా బాధలు పడుతున్నాం; ఇక్కడ మాకు సంబంధించి కోటి రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయి: మేము సంవత్సరానికి లక్ష రూపాయిలు పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నాము: అవసరమైతే చదరపు గజానికి ఒక రూపాయి చొప్పున మేము కంట్రిబ్యూట్ చేస్తాము; మిగిలింది మునిసిపాలిటీగాని, ప్రభుత్వంగాని భరించి యీ రివెట్‌మెంట్ స్కీము అమలు జరపాలి" అని కోరటం జరిగింది. ఆవిధంగా ప్రభుత్వానికి వ్రాసింది. ప్రభుత్వం ససేమిరా ఒప్పుకోలేదు. ఫ్లడ్ రిలీఫ్ స్కీము క్రింద

ఇది తీసుకొని ఆ బండ్ కట్టాలని చెబుతూ, మునిసిపాలిటీ కూడ ఒక తీర్మానం పాస్‌చేసి పంపించింది. అది కూడ ప్రభుత్వం ఒప్పుకోలేదు. తదుపరి ప్రజలు, ప్రభుత్వము మునిసిపాలిటీ ఈ ముగ్గురు కలిసి సరిసమానమైన భాగాలుమీద దాని ఖర్చు భరించేవిధంగా యీ స్కీము అమలు జరప వలసిందిగా కోరితే అందుకూ ఒప్పుకోలేదు. 1959 లో మన ఆంధ్రప్రభుత్వం లోన్ ఇస్తానని, ఆ లోన్ మునిసిపాలిటీ పది సంవత్సరిక వాయిదాలలో తీర్చి, దీనిని అమలు చేయవచ్చునని చెప్పింది. మునిసిపాలిటీ వెంటనే ఆ ప్రతిపాదన ఆమోదిస్తూ ఒక తీర్మానంచేసి ఆ లోన్ శాంక్షన్ చేయాలని కోరితే ఇప్పటికి ఆ లోన్ శాంక్షన్ కాలేదు. ఈ రకంగా ప్రజలకు ఉపయోగపడే అత్యావసరమైన స్కీములు అమలు పడకుండా మూలపడుతుంటే, ప్రభుత్వం ఎడల ప్రజలకు ఎట్లా సదభిప్రాయం కలుగుతుందో నాకు అర్థం కావటంలేదు. దానికి మీరే ఎట్లాగైనా లోన్ తెచ్చుకోండి అన్నారు. పదన్నా లోన్ ఫ్లోట్ చేయాలంటే, ప్రభుత్వ అనుమతి కావాలి, ప్రభుత్వం అనుమతి ఇవ్వదు. మరి యీ స్కీము ఎన్నాళ్లు వాయిదా వేస్తారో తెలియదు. గత సంవత్సరంకూడా యీ ఫ్లడ్స్‌వల్ల ప్రజలు బాధపడ్డారు. ప్రభుత్వం వెంటనే యీ ఫ్లడ్ రిలీఫ్ స్కీముక్రింద ప్రభుత్వం లోన్ ఇచ్చి యీ బండ్ నిర్మించటానికి సహాయపడవలసిందిగా కోరుతున్నాను. "నాగార్జునసాగర్ ప్రాజెక్టు వస్తోంది కాబట్టి, ఫ్లడ్స్ రావటం తగ్గుతాయి; పర్మినెంట్ రివెట్‌మెంట్ పెట్టాలా ? టెంపరరీ రెవిట్‌మెంట్ పెట్టాలా ? ఎత్తుఎంత ఉండాలి ? పొడుగు ఎంత ఉండాలి ? అదంతా పరిశీలన చేయాలి" అని చెప్పి, వాటి పరిశీలనకు మళ్లీ ఒక కమిటీనివేసి కాలయాపన చేయకుండా వెంటనే ఆ స్కీము అమలు జరపాలని కోరుతున్నాను. గత ఫిబ్రవరి మాసంలో ఆ విషయాలను పరిశీలన చేయటానికి కొంతమంది ఎక్స్‌పర్ట్స్‌ను ప్రభుత్వం పంపించినట్లు విన్నాను. ఇది విచారకరమైన విషయము. 1949 నుండి 13 సంవత్సరాలు గడచిన తర్వాత, ఇప్పుడు తిరిగి ఎంక్వయిరీ పెట్టటం, విచారణ జరిపించటం అంటే పుణ్యకాలంకాస్తా గడచి పోతుంది కాబట్టి, విచారణ, ఎంక్వయిరీ పేరుతో ఆ స్కీమును వాయిదా వేయకుండా వెంటనే ప్రభుత్వం టేకప్ చేయాలని కోరుతూ, విరమిస్తున్నాను.

* శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి):—అధ్యక్షా, ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖా మాత్యులను అభినందిస్తూ కొన్ని విషయాలు మనవిచేయదలచుకొన్నాను. మా విశాఖ జిల్లాలో నీటిపారుదల విషయంలో ఇంతవరకు చెప్పుకోదగిన అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోలేదని మనవి చేస్తున్నాను. శారదానదిపై వరద నిరోధపథకం అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సంతోషము, కేవలం కరకట్ల అభివృద్ధిమీదనే వరద నిరోధకము ఆధారపడిలేదు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయితేగాని, వరద నిరోధం కాదు. వరద నిరోధకము కేవలం కరకట్ల మీదనే ఆధారపడిలేదని మనవి చేస్తున్నాను. శారదా నదిపైన ఇదివరకు రిజర్వాయర్ నిర్మించటానికి పూనుకొన్నారు. కాని ఎందుచేతనో అది ఆగిపోయింది. ఈ ప్రభుత్వం తప్పక దానిమీద రిజర్వాయర్ నిర్మిస్తారని ఆశిస్తున్నాను. వరహానదిలో కొన్ని గంటలు మాత్రమే హెచ్చుగా నీరు ప్రవహించి సముద్రంలోకి పోతున్నది.

ఆ నీరు పొలాలకు ఉపయోగపడటంలేదు. ఏటికొప్పాక దగ్గర లోయర్ వరహా ప్రాజెక్టు అని వరహానదికి దిగువలో ఒక రిజర్వాయర్ నిర్మిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం రాబట్టటానికి అవకాశం ఉంటుంది. దానికి కోట్లాది డబ్బు వెచ్చించవలసిన అవసరంలేదు. లక్షలతో పనిపూర్తి అవుతుంది. కోమరులోవర్ రిజర్వాయర్ అని ఉన్నది. లోవ ఆనకట్ట ఉన్నది. ఇలాటి చిన్నతరహా రిజర్వార్లు కూడ పెద్ద తరహా రిజర్వాయర్ లాగే ప్రభుత్వం వారు చేపట్టి పనులుపూర్తి చేసినట్లయితే మన ఆంధ్రప్రదేశ్ లో ప్రతిప్రాంతం వ్యవసాయరంగంగా పనిచేసి అధికాహారోత్పత్తికి మూలకారణం అవుతుంది. ఏప్రాంతానికి ఆప్రాంతంలో ప్రాజెక్టులు నిర్మించిన నాడే ఆంధ్ర దేశం పురోభివృద్ధికి వస్తుందని నేను భావిస్తున్నాను. ఆ ప్రకారంగా చేయవలెనని ప్రభుత్వం వారికి మనవి చేసుకుంటున్నాను.

Public Works Department వారు వర్షాకాలంలో contractor చేత పనులు చేయించినందువల్ల రైతులకు చాల యిబ్బందికరంగా ఉన్నది. కంట్రాక్టర్లు 4, 5 టెండర్లు పట్టి 4, 5 పనులు తీసుకొని సకాలంలో పనిపూర్తి చేయలేక, వర్షాకాలంలో పని ప్రారంభించి నందులకు నీరు ప్రవహించేటప్పుడు కాలువలు తెరుచుకుంటూ ఉండడంవల్ల చాలయిబ్బంది పడుతున్నారు. కాబట్టి డిశంబరు నెలలగాయతు May నెలాఖరులోపుగా నీటివనరుల మరమ్మతులు అయ్యేటట్లు ఏర్పాటు చేస్తారని భావిస్తున్నాను. రహదారుల విషయంలో మా ఎలమంచిలి తాలూకాలో 59 లో వరదలు వచ్చినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు భీమసేన్ సచార్ గారు శారద నదివల్లవచ్చిన భీభత్సాన్ని చూసి అక్కడ రెండు గడ్డలకు వంతెన నిర్మాణాలు వెంటనే sanction చేయించి మూడు మాసాలలో పూర్తి చేయించారు. వారు కూడ శారదానదిపై వంతెన నిర్మాణం చేయవలసి అవసరం ఉన్నదని భావించారు. తదుపరి 5, 6 మాసాలలో అప్పుడు ఉన్న జిల్లా కలెక్టరుగారు శారదా నదిపై వంతెన నిర్మాణానికి ఒక estimate తయారు చేయించారు ఆ estimate యింకా అమలులోకి రాలేదు. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలోనైనా దానిని అమలులో ఉంచి పూర్తి చేయిస్తారని ఆశిస్తున్నాను. ఎలమంచిలి మేజర్ పంచాయితీ గ్రామం నుంచి మంచి నీటి సరఫరాకు చాల యిబ్బంది పడుతున్నారు. మంచినీటి పథకం ఒకటి అమలు చేయిస్తారని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను. పంచాయితీ రాజ్యమునకు సంబంధించి పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్ లు ఏర్పాటు చేసినారు. జిల్లా పరిషత్ ల మూలకంగా ప్రతి ప్రాంతం త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నదనడానికి సందేహం ఏమిలేదు. జిల్లా పరిషత్ లలో శాసన సభ్యులకు ప్రాతినిధ్యం ఉండడం చాల సంతోషించవలసిన విషయం వారు ఆ ప్రాంతాలన్నీ అభివృద్ధి చేయడానికి చాల సావకాశం ఉన్నది. జిల్లా పరిషత్ లకు grants అధికంగా కేటాయించినట్లయితే యింకా త్వరితగతిని అభివృద్ధి చెందుతాయి. మంచినీటి సౌకర్యం విషయంలోగాని, పాఠశాల, రహదారుల విషయంలోగాని ప్రతి గ్రామంలో కూడ అభివృద్ధి బాగా సాగుతోంది. ఒక్క టెంకుటిల్లు మూడ

లేనటువంటి గ్రామంలో కూడ ఈనాడు 15, 16 వేల రూపాయల కిమ్మతు కలిగిన పాఠశాల భవనాలు నిర్మించుకోడానికి అవకాశం కలుగుతోంది. అందు చేత ప్రభుత్వం వారు పంచాయితీ సమితులకు జిల్లా పరిషత్‌లకు హెచ్చు మొత్తాలు కేటాయించి, యింకా ఎక్కువ పురోభివృద్ధికి తోడ్పడుతారని మనవి చేసుకుంటున్నాను. N. G. O's. విషయంలో కూడ సామరస్య పూర్వకంగా వారి సమస్యను పరిష్కరించవలెనని ప్రభుత్వము వారికి మనవి చేసుకుంటున్నాను. గ్రామోద్యోగులకు జీతాలు పెచ్చించారు. ప్రభుత్వం వారు grouping system ను అమలు చేస్తారని వారు భయపడుతున్నారు. grouping system ఏర్పాటు చేసినందువల్ల గ్రామోద్యోగి రెవిన్యూను వసూలు చేయడం అంత సులభం కాదు. గ్రూపులు చేసినట్లయితే నాలుగేసి గ్రామాలకు ఒక్కొక్క గ్రామో ద్యోగి పనిచేసి దాని తాలుకు రెవిన్యూను సకాలంలో వసూలు చేయలేరు. అది ప్రభుత్వానికి కూడ యిబ్బందికరము. వారికి కూడ హక్కులకు భంగం అందుచేత grouping system ను అమలు పరచకుండా ఉండవలెనని ప్రభు త్వాన్ని ప్రార్థిస్తున్నాను.

రెవిన్యూ విషయంలో రైతులకు తాను ఎంతచెల్లించవలసినదీ తెలియడం లేదు. settlement ఎప్పుడో 40 సంవత్సరాలకు పూర్వం జరిగింది. మళ్ళీ Government గ్రామాలలో settlement పూర్తి కాలేదు. 40 సంవత్సరా లలో అనేకమైన రెవిన్యూ మార్పులు జరిగాయి. Resettlement చేయించి ప్రతి రైతుకు గ్రామంలో ఉన్న తన తాలుకు మొత్తం భూమిపైన నికరంగా చెల్లించవలసిన పన్ను యింత అని నూతనంగా పట్టాలు యిప్పించినట్లయితే ఆ రైతుకు పన్నులు ఎంతెంత చెల్లించాలో తెలుసుకొని, తన తాలూకు రెవిన్యూను తానే చెల్లించుకోడానికి ఆధారం ఉంటుంది. కనుక మళ్ళీ settlement చేయించి నూతనంగా పట్టాలు యిప్పించే ఏర్పాటు చేయించవలెనని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

కోస్తా ప్రాంతాలలో గ్రామాలలో ఉన్న మత్స్య పారిశ్రామికులు మన ప్రాంతాలలో ఉన్న గిరిజనులతో సమానంగా అనాగరికులై నిస్సహాయకులై ఉన్నారు. వారికి కొన్ని మొత్తాలు కేటాయించి, వలలు, పడవలు నిర్మించుకో డానికి కొంత సబ్సిడీ యిచ్చి వారి పురోభివృద్ధికి తోడ్పడవలెనని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

మా గ్రామానికి దగ్గరలో ఉన్న reserve forest లో చిన్న చిన్న మొక్కలు కూడ లేవు, కాని reserve forest క్రింద భావింపబడడం చేత వరద ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో యిళ్లు రాతితో కట్టుకోవలసి ఉన్నది. యిల్లు కట్టుకోడానికి రాయితీసుకుందాం అంటే permission కు అవకాశం లేకపోతున్నది. అందుచేత యిప్పుడు 8, 10 మైళ్ళ దూరం నుంచి రాయి తోలించుకోవలసిన అవసరం వచ్చినది. కనుక ప్రభుత్వం వారు కనీసం 10 ఎకరాలు అయినాసరే reserve forest లో ఒక్కొక్క గ్రామానికి కేటాయించి దానిలోరాయి త్రవ్వుకోడానికి అవకాశం కల్పించవలెనని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

* శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు):— అధ్యక్షా, ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెటులో ఆలోచించవలసిన విషయాలు హెచ్చుగా ఉన్నప్పటికీ ప్రజలలో బ్రహ్మాండమైన ఆందోళన పెంచేవిధంగా ఉన్నదని నేను మీద్వారా మనవి చేస్తున్నాను. అత్యవసరమైన విషయాలు యిందులో బొత్తిగా కన్పించడంలేదు. ప్రణాళికా వినియోగం క్రింద ప్రణాళికా పథకాలను గురించిన పద్దులకు కేటాయించిన దానిలో విద్య వైద్యం పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు కన్పిస్తున్నది. అన్నిటికంటె అత్యవసరమైనవి విద్య వైద్యం అనేవిషయం ప్రభుత్వం గుర్తించనటువంటి పరిస్థితిలో ఉండడం, ఈ ప్రసంగంలో ఉండేటటువంటి ప్రధానాంశమని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో రైతులుపడే బాధలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఈనాడు ఉన్నది. భూమిశిస్తు విధానములో 1954 సంవత్సరంలో ఆంధ్ర ప్రభుత్వం 10 రూపాయలకు తక్కువగా పన్నుకట్టె రైతులకు శిస్తును మాఫీ చేస్తాము అని ప్రకటించింది. ఆ ప్రకటన అయిన తరువాత ప్రభుత్వం పడిపోవడం తటస్థించింది. పడిపోయిన తరువాత ఎన్నికలలో కాంగ్రెసు పక్షం, కాంగ్రెసు ప్రంటుగా ఏర్పడిన పక్షం ఆనాడు బ్రహ్మాండంగా ప్రచారాలు సాగించుకున్నారు. 10 రూపాయలకు తక్కువగా ఉండే శిస్తును మాఫీచేయడానికి మేము పూనుకుంటూ ఉంటే ప్రభుత్వాన్ని పడగొట్టినారరని ఆనాడు దేశాన్ని పాలిస్తున్న వర్గంవారు ప్రజలలో ఓట్లు సంపాదించుకోడానికి ఒక slogan గా ఉపయోగించుకున్నారు. 8 సంవత్సరాలు గడిచింది. 10 రూపాయలు శిస్తు కట్టేటటువంటి బీద రైతులు శిస్తును మాఫీ చేసే విషయాన్ని గురించి కాంగ్రెసు పక్షం గాని, కాంగ్రెసు పక్షంలో ఉండే పెద్దలు గాని ఆలోచించిన పాపాన పోలేదు. పైగా ఈ శిస్తు ఏ విధంగా ఉన్నదో ఆలోచించాలి. పాతకాలంలో, బ్రిటిష్ వారి హయాములో తరం రేటును fix చేసే టప్పుడు భూమిసారం అది ఫలించగలిగిన శక్తి మొదలైన వాటన్నిటిని దృష్టిలో పెట్టుకొని భూశిస్తు విధానాన్ని రూపొందించి ఉన్నారు. ఈ నాడు దానిపైన సెస్‌ను పెంచుతున్నారు. రూపాయికి అర్ధణాతో ప్రారంభమైన సెస్‌ను రూపాయికి అర్ధరూపాయి ప్రకారం ఈ సంవత్సరం నుంచి సెస్‌లు వసూలు చేయబోతున్నది ప్రభుత్వం. ఈ సెస్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. Commercial crop tax ఎకరం మొత్తం మీదనే వేస్తున్నారు. ఒక ఎకరంలో 10 మణుగుల మిరపకాయ పండితే ఇంకో ఎకరంలో 50 మణుగుల మిరపకాయ పండేటటువంటి పొలాలు ఉన్నాయి. దానియొక్క ఫలితం, దాని నుంచి రాగలిగిన ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఎకరాల వారీగా prop rata వేస్తున్నటువంటి Commercial crop tax వల్ల జరిగే అన్యాయం, దినదినానికి భూమిమీద పెరిగిపోయేటటువంటి శిస్తు చిన్న తరగతి రైతులను బ్రహ్మాండంగా బాధిస్తూ ఉండే విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఈనాడు అధికార వికేంద్రీకరణ కార్యక్రమమును ప్రభుత్వం అమలు జరుపుతున్నది. ఈసమయములో భూమిశిస్తు విధానమును సంస్కరించ వలసిన అవసరం చాల వున్నదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. దీనిలో ప్రస్తుతము

చాల యిబ్బందులున్నాయి. బీద రైతులు దీనివలన చాలా బాధ పడుతున్నారు. వ్యవసాయాదాయ పన్నును విధించుట అవసరమని నా సూచనగా ప్రభుత్వమునకు తెలియజేస్తున్నాను. ఆ విధంగా భూశిస్తు విధానములో సంస్కరణ తీసుకువచ్చి బీద రైతులను కాపాడవలసినదిగా ప్రభుత్వమును కోరుతున్నాను. ప్రభుత్వం వెంటనే ప్రస్తుతము అమలునందున్న భూశిస్తు విధానము రద్దుచేస్తూ తగు లెజిస్లేషన్ తీసుకువస్తుందని ఆశిస్తున్నాను.

గ్రామోద్యోగుల సమస్య గూర్చి యీ సందర్భములో ప్రభుత్వమునకు ఒక విషయము మనవిజేయ దలచుకున్నాను. ఇది చాలా పెద్ద సమస్యగా యీనాడు తయారైనది. రాజ్యాంగ చట్టమునకు విరుద్ధమని ప్రభుత్వము గ్రామోద్యోగుల వంశపారంపర్యపు హక్కును తొలగించుటకు పూనుకుంది. దీనిపై ఆంధ్రప్రదేశములో బ్రహ్మాండమైన ఆందోళన బయలుదేరినది. గత సంవత్సరం ఏప్రిల్ మాసములో పెద్ద సమ్మె కూడ జరిగినది. ఆ సమయములో అనంతరామన్ కమిటీ నియామకం కూడ జరిగింది. నాలుగు నెలలో వారు తమ రిపోర్టును అందజేస్తామన్నారు. కాని యీనాటివరకు ఆ రిపోర్టు అంద జేయబడలేదు. ప్రభుత్వానికి అందజేయబడిందని చెప్పారుగాని, దానిలోని విషయాలను యింతవరకు ప్రకటించలేదు. గ్రామోద్యోగులకు అస్థిరమైన పరిస్థితి ఏర్పడినది. అందువలన వారు ఉత్సాహంగా పనిచేయలేక పోతున్నారు. వంశపారంపర్యపు హక్కు అనేది ఇన్‌సెన్‌టివ్ అని మాత్రం గుర్తించవలసిందిగా కోరుతున్నాను. వారు మొదటినుండి తమకు గ్రామములో వుండే అనుభవముతో ఆ ఉద్యోగమును నిర్వహించేందుకు వీలు వుంటుంది. తద్వారా గ్రామ పరిపాలన కూడ సౌష్టవముగా వుంటుందని మనవి జేస్తున్నాను. ప్రభుత్వమును తిరిగి దీనిపై యోచించవలసిందిగా కోరుతున్నాను.

ఈ అవకాశమును పురస్కరించుకుని మా నియోజక వర్గమునకు సంబంధించిన ఒకటి రెండు విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకుంటున్నాను. కర్నూలు ఇది వరకు ఆంధ్రరాష్ట్రమునకు రాజధానిగా వుండినది. ఈ పట్టణములో మంచినీటి సరఫరా సక్రమముగా లేదు. అందుకు ఒక పథకము కూడ లేదు. ఇది చాలా విచారించ వలసిన విషయము. కనీసం వచ్చే సంవత్సరము నాటికైనా కర్నూలు పట్టణానికి సంబంధించి మంచినీటి పథకాన్ని రూపొందించి అమలు జరుపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కర్నూలు మునిసిపల్ వ్యవహారాలు ఏవిధంగా వున్నాయో కలెక్టరుగారి అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు చూస్తే తెలుస్తుంది. పరిపాలన చాలా అసహ్యాకరముగాను, అవకతవకగాను సాగు తున్నదని, మునిసిపల్ కౌన్సిల్ ప్రజల విశ్వాసమును పోగొట్టుకున్నదని వారు అందులో తెలిపారు. ఆ తరువాత దానిని సూపర్‌సీడ్ చేయడానికి నోటీసు యిచ్చారు. అయితే ఏ కారణాలవలన యింతవరకు ఆ విధంగా సూపర్‌సీడ్ చేయడం జరగలేదో తెలియదు. వెంటనే సూపర్‌సీడ్ చేసి పరిపాలన బాగు చేస్తారని ఆశిస్తున్నాను.

గవర్నరు గారి ప్రసంగముపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ముఖ్యమంత్రిగారు ఒక పేపర్‌మిల్లు ఆంధ్ర రాష్ట్రములో ఏర్పాటు చేసే

అవకాశమున్నదని తెలిపారు. ఈ సందర్భములో ప్రభుత్వ దృష్టికి ఒక విషయము తీసుకురాదలచుకున్నాను. కర్నూలు జిల్లాలో నల్లమలై కొండలున్నాయి. ఆ ప్రాంతములోని అడవులనుండే వెదురు సిరిపూర్ పేపర్ మిల్లుకు సరఫరా చేయబడుతోంది. పేపర్ మిల్లుకు కావలసిన మెటీరియల్ అంతా యీ ప్రాంతములో దొరుకుతుంది కాబట్టి ప్రభుత్వము ఆ పేపర్ మిల్లును కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను.

*శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు):—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెటు ప్రతిపాదనలకు ధన్యవాదాలు చెబుతూ యీ సమయంలో మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయములు తీసుకురావలచుకుంటున్నాను.

మనమీనాడు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమములను త్వరితగతిని అమలు జరుపుకుంటున్నాము. అయితే యీనాటికీ కొన్ని ప్రధాన సమస్యలు అపరిష్కృతంగానే వుండిపోయినాయి. అందులో ప్రధానమైనది నిరుద్యోగ సమస్య. గ్రామాలలోనికి వెడితే రోడ్డు కావాలనో, ఎలక్ట్రిసిటీ కావాలనో గాకుండా మా అబ్బాయికి గుమాస్తా ఉద్యోగము కావాలనో జవాను ఉద్యోగము కావాలనో అడుగుతూ వుంటారు. ఈ విధముగా యీ సమస్య నానాటికీ పెరుగుతూ పోతూండడము మంచి విషయము కాదని ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను. దీనిని ఏదో విధంగా ఎదుర్కొని త్వరితంగా పరిష్కరించాలని మనవిజేస్తున్నాను. ప్రభుత్వం ఇందుకు వెంటనే పూనుకోవాలి.

కేంద్ర ఆర్థికశాఖ సిఫార్సుమేరకు యిసారి బడ్జెటు ప్రతిపాదనలో మనకు అదనంగా కొంత కేంద్రపు గ్రాంటు లభించినది. అందుకు వారిని అభినందించి వలసిందే. అయితే యింతటితో మనం సంతృప్తిపడి ఊరుకోనకుండ కేంద్రము నుండి మనకు వచ్చే వాటాను మరింత పెంచుకొనడానికిగాను వత్తిడి తీసుకు రావలసి వుందని చెబుతున్నాను.

ఆంధ్ర రాష్ట్రం నుండి భారీ ఎత్తున పొగాకును విదేశాలకు ఎగుమతి చేసుకుంటున్నాము. దీని ద్వారా భారత ప్రభుత్వానికి కోటాను కోట్ల రూపాయలు వస్తున్నాయి. దాని లెక్కన చూస్తే మనకు అదనంగా ఇచ్చే గ్రాంట్లు ఎక్కువ కాదనే చెప్పాలి. దీని నుండి ఇంకా ఎక్కువ వాటా మనకు వచ్చేటట్లు ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంతకు ముందు మాట్లాడిన అనేక మంది సభ్యులు పన్నులు భారం గురించి భూమి శిస్తు రైతాంగానికి అలజడిగా ఉందని చెప్పారు. నిజమే ఇది ప్రతి ఒక్కరిని ఆందోళన పరుస్తోంది. పన్నులు భారం కంటే పన్నుల భారం ఎక్కువ అయినది. కొంచెం ఎక్కువ పన్నునైనా ఇవ్వడానికి రైతు వెనుదీయడు. కాని ప్రతి సంవత్సరం సెస్సులు పెంచుతూ పోతుంటే రైతుకు ఎంత కష్టాలో కూడా తెలుసుకోలేని స్థితిలో ఉంటున్నాడు. ఒకే దఫా రూపాయి పెంచినా బాధపడడు, ఈ ప్రభుత్వ హయాంలో అయిదు సంవత్సరాలకు వేయదలచుకున్న maximum పన్నును ఒకే సారి వేసి, అయిదు సంవత్సరాలలో క్రొత్త పన్నులను వేయము అని స్టేటుమెంటు ఇస్తే ఆ విధమైన

నిర్దుష్టమైన విధానంవల్ల ప్రతి సంవత్సరం పన్నులు పెంచే విధానాన్ని మానుకోవచ్చు. ఈనాడు రైతు సమస్యలను తీర్చలేని పరిస్థితిలో ఉన్నామనే సంగతి ఆలోచించాలి. ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం ఎక్కువ ఆహారోత్పత్తిని చేసి వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్న రైతులకు అదనపు వసతులు కలుగచేయవలసిన బాధ్యత మనపై ఉన్నది. వ్యవసాయ పరికరాలకై రైతు ఎంత ఇబ్బంది పడుతున్నాడో చెప్పడానికి లేదు. బారణ కట్టుకోవాలంటే జింక్ షీట్సు ఒక పెద్ద సమస్య. వ్యాపారస్థులకు పారిశ్రామిక వేత్తలకు 20 టన్నులు కూడా షీట్సు ఇస్తున్నాము కాని రైతుకు 10, 20 రేకులు కావాలన్నా ఇవ్వలేక పోతున్నాము. ఇది పరిశీలించవలసిన విషయము. పొగాకు ఉత్పత్తిదారులకు బొగ్గు సరఫరా విషయంలో చాల అన్యాయాలు జరుగుతున్నాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం టన్నుకు ఒక రూపాయి కమిషన్ రైతు నుంచి వసూలు చేసేవారు. ఈనాడు నాలుగు రూపాయలు వసూలు చేస్తున్నారు. పూర్వం ప్రకారం రూపాయి కమిషన్ నే ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం నిర్ణయించాలి. బొగ్గు వ్యాపారస్థులు కమిషన్‌ను అధికంగా తీసుకోవడమే కాకుండా ఇవ్వవలసిన బొగ్గు కోటాలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. బ్లాక్ మార్కెట్ చేస్తూ రైతాంగానికి తీరని అపచారం చేస్తున్నారు. లారీ లోడ్లు వచ్చే బొగ్గు yards లో పబ్లిక్ కోటాలు ఏర్పరచాలని కోరుతున్నాను. సహకార సంఘాలు కూడా ముందుకు వచ్చి 50% సరుకును వారికి ఇవ్వాలని కోరుతున్నారు. సహకార విధానాన్ని ప్రోత్సహించాలని మనం అంటున్నాము. ఈ పరిస్థితులలో ఎక్కువ సహకార సంఘాలకు ఇచ్చి సరఫరా అయ్యేట్లు చేసి కరప్షన్ తగ్గించి రైతాంగానికి తరుగుదల లేకుండా బొగ్గు లభించేటట్లు చేయాలి. ఇందుకు ప్రభుత్వం వారు వెంటనే చర్య తీసుకోవాలి. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలున్నాయి. తెలంగాణాలో కలెక్టర్ల అజమాయిషీలో కమిటీలున్నాయి. వీటికి సక్రమంగా ఎన్నికలు జరిపి ప్రజా ప్రతినిధుల ద్వారా మార్కెటింగ్ కమిటీల పని చేసేటట్లు చూడాలి. ఇది సత్వరంగా చేయించవలసి ఉంటుంది. మనం అనుకున్నట్లు శీఘ్రంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని అయ్యేటట్లు లేదు. మందగొడిగానే ఉందని నా ఉద్దేశం. అందుకు తగిన చర్యలు తీసుకొని ఖర్చు చేయవలసిన మొత్తాన్ని త్వరగా ఖర్చు చేసి 1965, 1966 నాటికైనా మొదటి దశ పూర్తి చేసుకుని అనుకున్న ప్రకారం రైతాంగానికి నీరు అందించేటట్లు చూడాలి. గ్రామాలకు రోడ్డు రవాణా వసతి, విద్యుచ్ఛక్తి కలుగచేస్తే మన ప్రణాళిక అవసరం లేకుండానే గ్రామాలు అభివృద్ధిచెందే అవకాశం ఉన్నది. ప్రతి గ్రామానికి కనీసం ప్రసూతి ఆసుపత్రి అయినా లేని స్థితిలో ఉన్నాము. ఇంతకు ముందే అన్ని అవకాశాలు ఉన్న పట్టణాలకు డ్రయినేజి, స్టేడియములు ఏర్పాటు చేస్తున్నారు. మానవులకు కావలసిన నిత్య అవసరాలైన రవాణా సౌకర్యాలు కూడా లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. రోడ్లకు, విద్యుచ్ఛక్తికి అదనంగా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. గ్రామ దుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ ఎమ్. పిచ్చయ్య :— అధ్యక్షా, కమ్యూనిస్టులముగా మేము ఎన్నికలలో కాంగ్రెసువారు దౌర్జన్యాలు చేశారంటే, డబ్బుఖర్చు చేశారంటే కాదు,

మీరే చేశారని కాంగ్రెసువారు ఎదురు సవాళ్లు చేశారు. మనరాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితి, విద్యుచ్ఛక్తి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పినపుడు కాని, మన వ్యవసాయ రంగం ఎదుగూ బొదుగూ లేకుండా stagnation లో ఉందని చెప్పినపుడు కాని, మన ప్రాజెక్టులు ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నాయని చెప్పినపుడు కాని కాంగ్రెసు వారెవ్వరూ కాదని అనలేదు. మన గ్రామాలలో చాలా చోట్ల మంచినీళ్లు, రోడ్లు సదుపాయాలు లేవని శాసనసభలో అనేక మారులు సభ్యులు ఏకాభిప్రాయం వెలిబుచ్చారని ప్రసంగాలవల్ల తెలుస్తుంది. దానిని బట్టి గత 14, 15 సంవత్సరాల కాంగ్రెసు పాలన దారుణంగా విఫలమైనది స్పష్టంగా తెలుతుంది. రాష్ట్రం ఎదుర్కొటున్న సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం prosperous కావడానికి ఆర్థిక మంత్రిగారు ప్రతిపాదించిన బడ్జెటు ఎంతవరకు తోడ్పడుతుందనేది జాగ్రత్తగా పరిశీలించాలి, కడిచిన సంవత్సరం లెక్కలు చూస్తే రెవెన్యూ ఖాతాలో 250 లక్షలు వరకు లోటు చూపించారు. సవరణ అంచనాల ప్రకారం అది 575 లక్షల వరకు పెరిగేటట్లున్నది, వచ్చే సంవత్సరం అంచనాలను 213 లక్షల లోటు చూపించారు, అది 9 కోట్ల వరకు పెరిగే ప్రమాదంఉంది, ఈ బడ్జెటులో చూపిన అంకెలు మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఏరకంగాను తోడ్పడవు అని చెప్పడానికే వీటిని చెబుతున్నాను. అంతేకాదు, మన దైనందిన ఆర్థిక పరిస్థితులు ఏరకంగా ఉన్నాయో మంత్రిగారు తమ ఉపన్యాసంలో యిలా వివరించారు :— "సాధన సదుపాయాల పరిస్థితి ఇంకా చిక్కగానే ఉంది. రిజర్వు బ్యాంక్ ఓవర్ డ్రాఫ్ట్ మీద ఆధారపడేస్థితిలోనే మనం యింకా ఉన్నాం. కాగా కొత్త సంవత్సరం రూ 7.15 కోట్ల తరుగు నిల్వతో ప్రారంభం అవుతుందని అనుకుంటున్నాం, 1962-63 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు కూడా మొత్తం మీద తరుగునే సూచిస్తున్నవి." ఇది మనయొక్క వాస్తవమైన పరిస్థితి. ఈ పరిస్థితుల నుంచి రాష్ట్రం ముందుకు వెళ్లాలనే విషయాన్ని జాగ్రత్తగా ఏపక్షానికి చెందిన వారమైనా పరిశీలించ వలసిన అవసరముంది. వ్యవసాయాన్ని పరిశీలించుదాము. దీనిలో రెండు భాగాలున్నాయి. ఈనాడు మనదేశంలో ఉన్న అనేక లక్షల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం ఉంది. సాగులోకి రావాలంటే ప్రాజెక్టుల నిర్మాణం చాలముఖ్యం, మనకు మేజరుప్రాజెక్టు లున్నాయి. పోచంపాడు ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రిగారు యిక్కడ ప్రస్తావన చేయడం జరిగింది వాస్తవానికి ఇది ఒకరకంగా శాంక్షనైన ప్రాజెక్టు, ఆంధ్ర దేశంలో అందరం కూడా పోచంపాడు ప్రాజెక్టు 250 T Mc మేరకు నిర్మాణం పూర్తిఅయితే 18 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందనీ, తద్వారా మనరాష్ట్రం ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి కావడమే కాకుండా యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి వీలుంటుందని ఆశించాము, కాని వాస్తవానికి పోచంపాడుప్రాజెక్టును మీడియం ప్రాజెక్టుగా రెడ్యూసు చేసి 437 రూ లకి దిగజార్చి పెట్టాలనే ఆలోచనలో ఉన్నారు, దీనికి కడెం ప్రాజెక్టు కలుపుకొంటే మూడు లేక నాలుగు లక్షల ఎకరాలుకన్న ఎక్కువ సాగులోకి రావడానికి వీలులేదు. రెండవది వంశధార ప్రాజెక్టు ఆలస్యం కావడానికి స్థానికంగా ఉన్న కాంగ్రెసువారు ప్రాజెక్టు ఎక్కడ కట్టాలన్నే దానిపై వివాదాలు రేపినారు. స్థల నిర్దేశమును టెక్నికల్ స్టాఫ్‌కి P. W. D. Staff కి పూర్తిగా వదలిపెడితేతప్ప యీసమస్యను త్వరగా పరిష్క

రించడం సాధ్యంకాదు. మేజరు ప్రాజెక్టుల నిర్మాణంను త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో చిన్న చిన్న ప్రాజెక్టులు కొన్ని లక్షలు ఖర్చుపెడితే కొన్ని వేల ఎకరాలు అదనంగా సాగులోకి రావడానికి అవకాశం ఉంది. పాయకరావుపేట నియోజకవర్గంలో ఇన్నేశం దగ్గర వరాహానది మీద 2 లక్షలు ఖర్చుతో ఆనకట్ట కడితే 26 వేల ఎకరాలు సాగులోకి రావడానికి వీలుంది, పాయకరావుపేట దగ్గర అదేనది మీద మరొక ప్రాజెక్టు కడితే 20 వేల ఎకరాలు సాగులోకి రావడానికి వీలుంది. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో చిన్న చిన్న మైనరు ఇరిగేషను వర్క్సు take up చేస్తే కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం ఉంది. పెద్ద ప్రాజెక్టుల పేరుతో చిన్న ప్రాజెక్టులను neglect చేస్తే ఆహారధాన్యాల పరిస్థితి చాల వెనుకబడుతుందని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించి చెరువులు కూడా ఉన్నవి. వాటిని మరమ్మతు చేయవలసి ఉంది. కంభం చెరువు 14 అడుగులు పూడి పోయినా మరమ్మతులను గురించి ప్రభుత్వం పట్టించుకోకుండా కుంభకర్ణుడి అవస్థలో ఉంది. రాష్ట్రంలో అనేక చెరువులు దివాళా తీసినట్లున్నాయి. వాటి మరమ్మత్తులను గురించి చూడవలసిన అవసరం ఉంది. వ్యవసాయంమీద ఆధారపడిన రైతాంగం యొక్క వ్యవసాయ కూలీల పరిస్థితి మెరుగుపరచాలి. రైతాంగం మీద శిస్తుల భారం తగ్గించాలి. వ్యవసాయానికి కావలసిన ఎరువులను పనిముట్లను సరఫరా చేయవలసిన అవసరముంది. వ్యవసాయ కార్మికులకు, ప్రాజెక్టుల క్రింద ఇతరత్ర ఉన్న బంజరు భూములను ఉచితంగా పంపకం చేయాలి. కనీస వేతనాల చట్టాన్ని అమలుపరచి కూలి రేట్లను పెంచడం ద్వారా పనిగంటల విషయంలో కొంత జాగ్రత్తగా ఉండడంవల్లనూ వ్యవసాయ కూలీల పరిస్థితులను మెరుగు పరచగలుగుతాం. అదే విధంగా సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ఉంది. గత 14 సంవత్సరాలలోను హరిజనులకు బీద ప్రజలకు ఇండ్లస్థలాల సమస్య చాల అశ్రద్ధచేయబడినది. ఇప్పటి కేటాయింపులను పరిశీలిస్తే హరిజనులకు ఇండ్లస్థలాల సమస్య ఏమాత్రం పరిష్కరించ బడుతుందనే ఆశాభావం కనబడడంలేదు. హరిజన విద్యార్థులున్నారు. ఇప్పటికి ప్రభుత్వం మంజూరు చేసిన మూడులక్షల రూపాయలతో అప్లికేషన్లు పెట్టిన విద్యార్థులందరికీ స్కాలర్షిప్పులివ్వడానికి సాధ్యంకాదు. అనేకమంది విద్యార్థులు పెట్టిన పిటిషన్లు గల్లంత అయినవని తెలుస్తున్నది. ఇప్పుడున్న విద్యార్థులందరికి ప్రభుత్వం స్కాలర్షిప్పులు యిప్పించాలి. అదేవిధముగా house sites కు కేటాయించిన పద్దులు చాల పేలవంగా ఉన్నాయి. దానిని పెంచితే తప్ప సమస్య పరిష్కారంకాదు. చివరకు విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లా రైతాంగం పరిస్థితి చెప్పి ముగిస్తాను. అక్కడ పంటలు పూర్తిగా చెడిపోయాయని గతంలో రెమిషన్ యివ్వడం జరిగింది. మెట్టపైరుల శిస్తు వాయిదా వేశారు. మరల పైరులు నష్టపోయాయి, చాల తేలిక పద్ధతులలో ప్రభుత్వానికి యివ్వవలసిన దానిని కట్టుకునే ఏర్పాటు చేయాలి. ఈ సంవత్సరం శిస్తు రెమిషను యిప్పించాలి. అలాగే మెట్టపైరుల శిస్తులు యీ సంవత్సరం వసూలు చేయకుండా చూడాలని నేను ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

**Sri P. Anthony Reddy(Ananthapur)*:—It is often said that a confirmed bachelor likes stale and insipid food. Unfortunately, our Vavilala who is a confirmed bachelor was remarking on that the budget is a rather చప్పటిbudget (insipid budget). I think if it is really like that, he would have praised it but fortunately it became part of his criticism and I think there is something relishing in it.

Our Finance Minister, though he said at the beginning of the budget speech that they have not formulated any policy, I am sure he showed some sort of determination when he said that they are going to push through all the schemes formulated by the Third Five Year Plan and that the deficit of 10 crores and odd should be made good some how or other. I would suggest to the Government that before aunching the scheme of new taxation they should see if they can augment the present income by plugging all the leakages in the tax collection and at the same time to see whether they can also reduce the expenditure by observing economy in all the schemes even in big projects. Often it is said by the Sales Tax Department that there are leakages in the collection of sales tax and that if all the leakages are closed, they could augment the sales tax by another 3 crores. I request the Government to find ways and means of closing the leakages and see that the sales tax collections enhanced.

(Sri K. Punniah in the Chair.)

In the plan projects and in other schemes as well as in the implementation of the planned schemes, we see that there is a lot of wastage. Why not the Government see that the expenditure is reduced to a great extent. If these two things are observed, I think the expenditure will be less and our income will be greater.

I would like to suggest one or two methods by which they can increase their income. Nowadays we are having Neera Societies and licenses are given almost for a nominal fee and these Societies as every one of us know, are not really Co-operative Societies. They are Co-operative Societies only on paper but not in practice. Often, one or two individuals who run this show get the lion's share of the profits of this Society. If the Government thinks of a method by which they can auction these neera shops, I am sure it will add to the coffers of the State. Therefore, I request the Government to study and see if the method of auctioning these neera shops can be introduced and if this were to be introduced, I am sure the State will get 6 to 8 crores every year, and our planned schemes can be pushed through without fresh taxation.

I would like to say a few words about the famine condition in Rayalaseema. For the last 4 years, Rayalaseema has been suffering from drought and famine and every year the Government was using or starting some works by which they can give employment to labourers and also used to open some fair price shops to supply grains at cheap prices. Does it solve the problem of warding off famine for ever? The Government has not given serious thought to this problem. The Government should seriously think and somehow or other devise ways and means to see that the people of Rayalaseema do not depend on vagaries of the monsoon. The first thing they should do is, that as in Rayalaseema where the subsoil water is very good and where not

a small percentage of ryots depend on well irrigation to increase the subsoil water and also help the ryots in increasing the number of wells. The Government is giving subsidies for this. That is good. These subsidies will no doubt help us. Unless the pulling out of water for irrigation purposes is made cheap, I am sure well irrigation is always costly. Therefore, the Government should give the highest priority in supplying electric power for these Districts which often suffer from drought conditions. No doubt, the Goverment is doing something. Recently we received a note that the Chief Engineer, Electricity Board has abolished two divisions saying that there are no funds to implement or construct new electric lines. If such is the state of affairs, how are you going to help the poor ryot who is habitually suffering from famine and drought conditions. I request the Government and the Finance Minister to allot immediately funds and see that these two divisions at Ananthapur and Cuddapah districts are retained and that some construction works of electricity are taken up.

A word about the backward class scholarships. As at present all the backward classes children in the authorised institutions in Telangana get scholarships but unfortunately in Andhra all of them do not get scholarships. Unfortunately, it is the deserving and very poor backward that do not get but the fairly well to do who rush up to Hyderabad and get things done are getting these scholarships. Actually, the poor and deserving are not getting the scholarships. I therefore request the Finance Minister to allow immediately some money from the Consolidated Fund and see that no one goes without a scholarship. Thank you, Sir.

**Sri J. T. Fernandez (Nominated Anglo-Indian)*:— Mr. Speaker Sir, I thank you for giving me this opportunity of participating in this general discussion. In a budget which starts with the candid confession that it, does not reflect any fresh policy taxation but only a stero-typed [budget there is not much scope for criticism. It is stero-typed] there is not much scope for criticism. It is stero-typed but it is a useful budget. It follows the usual lines of progress and for that we should be thankful to the Finance Minister.

I would now like to say a few words on matters relating to my community. In the first instance, Sir, I would thank the Government for the generosity that they have hitherto shown in granting the concession and scholarships which are allowed by the Constitution to the Anglo-Indian children. I am told that these concessions will cease from the next year. I would therefore appeal to the Hon. Finance Minister and through him to the Government that this concession, which affects 400 children and as a Constitutional guarantee to the Anglo-Indian children be continued. The amount involved is very small but the benefit goes far. Similarly, I would like to draw the attention of the Minister for Education of the handicap that the Anglo-Indian children suffer at the High School stage after having passed the High School with a poor class, naturally because they have to cope with Hindi and Telugu and they are not able to secure admission into the colleges and particularly into the professional colleges because of the low marks. A concession has been allowed for the backward and scheduled castes. It would be a great consideration if at least one or two children of the Anglo-Indian community are admitted who are deserving but do not have the high percentage of marks. In my last

speech on the budget last year, I had occasion to draw the attention of Government to the discrimination in the police services against Anglo-Indians. The then Hon Chief Minister who was also the Home Minister gave an assurance that this would be remedied. A year has passed and nothing has happened. The very specific cases to which I referred, have not been looked into. I shall be glad if the present Hon. Chief Minister will give his kind attention to this matter.

I feel happy to be in agreement to-day with the leaders of the opposition on one subject. Both of them have condemned prohibition and they asked for the scrapping of Prohibition Law. I fully endorse that appeal and hope that it will receive the attention of the Government. Whatever the loss to the Government in revenue my be, humanitarian considerations should drive the Government to the fact that the ravages of this illicit pernicious liquor is affecting thousands of poor people and if prohibition is withdrawn, then there will be no scope of illicit manufature and the harm done to the human race.

I would like also to refer with pleasure to one other matter. I congratulate the Government for having introduced the old age pensions. This is certainly a measure which is highly commendable but to be useful it should be implemented quickly and there should be no difficulty in the way of implementation. I have had practical experience in this matter. It has taken me weeks to get a sample form and thereafter I have not been able to get the necessary verification. There are difficulties in the way.

In the form prescribed, the ages of brothers, son, grandson, etc., should be given but not their names; but yet the Talukdar is asked to verify that from the National Register. As you are aware and as hon. members well know from their own experience, national registers are not reliable. I myself had an occasion to check the block in which some of my community applicants lived. The names are not there; and where they are given their ages are so given as to be detrimental to their interests. When the age is certified by a certain responsible person-say, a member of Parliament, a M. L. A. or M. L. C. or a Gazetted officer, there seems to be no further need to have further verification from an unreliable register. National Register of citizens, is, I repeat, unreliable, and earlier efforts must be made to bring it upto-date.

In that form, there are other difficulties as well. The Talukdar is asked to find out if the applicant has got sons, grandsons or brothers and to report if he or she was living with them. Does that mean, Sir, that a needy destitute person over 70 years of age will not be given pension because he or she happens to have sons and grandsons who do not help him/her. I would ask the Finance Minister to kindly look into this matter and make it more convenient.

There is another point also, and that is this: it is required that the person should be a destitute. I do not think that for an old age pension it is necessary that the person should be destitute, a beggar or a street mendicant. He or she may be living respectably on the bounty of somebody and a little pension would go a long way to relieve distress The relevant rule should therefore be amended. There are other matters in those rules which require looking into and if the Finance Minister who is the sanctioning authority for this pension will kindly

look into these rules and re-examine and simplify them he will be doing a great service to the needy. It is a social service and I hope it will be implemented soon.

I have heard the demand being made that Telugu be made the official language soon. I am not objecting to that. Nor am I pleading for the retention of English, as English will remain till such time that the Constitution allows and as long as it is necessary. But bearing in mind the fact that the national language of India after 1965 when English will have gone will be Hindi, I think due attention should be paid to the teaching of Hindi and making of Hindi the official language in the offices. In the budget itself – there is no need at this stage to criticise it – I foresee new taxation. I hope when this taxation is resorted to, it will not be indirect taxation which effects the less well-to-do and poor classes but will be levied on those who can well afford to pay it.

Thank you, Sir.

*శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు):— అధ్యక్షా, రాష్ట్ర పరిపాలనకు, ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రజల అభ్యుదయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆదాయం వుండవలసినదే. దానికై ప్రభుత్వము పన్నులు వేయటము సహజమే. కాని ఎవరిపైన ఎందుకు ఎప్పుడు ఎంతమట్టుకు పన్ను విధించాలి అనే విషయం ప్రభుత్వం గట్టిగా ఆలోచించాలి. ఈ సంవత్సరము భరించేవారిపైన పన్ను వేయాలని, చిన్న రైతులపైన పన్నులు వేసి వారిని బాధించకూడదని నా ఉద్దేశము. మనది ప్రజాస్వామ్యము. Eternal vigilance is the price of democracy. ప్రజలు, వారి ప్రతినిధులు, ప్రభుత్వము జాగ్రత్తగా చురుకుదనంతో విధానాలను పరిశీలించినప్పుడే ప్రజాస్వామ్యంలో ఫలితం ఏర్పడుతుంది. దానికి మనమంతరం ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని నిజమైన కృషి చేయటానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రిగారు మొన్న తమ సమాధానంలో ప్రజల శ్రేయస్సుకై ప్రతిపక్షం కూడా సహకరించాలని చెప్పారు. కనుక ప్రతిపక్షం యొక్క చర్చలు, వాదాలు, విధానాలు న్యాయంగా ధర్మంగా వుంటే ప్రజల శ్రేయస్సుకై ప్రభుత్వం వాటిని అంగీకరించి దానికి తగిన శాసనములు, శాసనములలో సవరణలు చేయగలదని విశ్వసిస్తున్నాను. ఎంతో బాధతో ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చే డబ్బును ప్రభుత్వం పొదుపు మార్గాలలో అభివృద్ధి స్కీములలో తగిన ఫలితం పొందేటట్లుగా పటుత్వంతో చురుకుతనంతో శ్రద్ధతో పని చేయాలని నా ఉద్దేశము.

ప్రభుత్వము పంచాయితీ ఎన్నికలు వాయిదా వేసే సూచనలు కన్పిస్తున్నాయి. అది చాలా విచారకరమైన విషయము. ఒకవేళ వాయిదా వేసినా కూడా పంచాయితీ ఎన్నికలలో బహిరంగ ఓటింగు పద్ధతి మాఫి చేసి రహస్య ఓటింగు పద్ధతి ప్రవేశ పెట్టాలి. బహిరంగ ఓటింగువల్ల వెనుకబడిన వారికి, పేదవారికి ఇబ్బందిగా వుంది. కనుక రహస్య ఓటింగు ద్వారానే పంచాయితీ ఎన్నికలు జరిపించాలని నా అభిప్రాయము.

మంత్రులు అనేక ప్రాజెక్టులకు, అనేక సంస్థల భవనాలకు ఫౌండేషన్ స్టోన్ వేయటం మాత్రమే జరుగుతున్నది కాని ఆ పిదప పనులు జరగటం లేదు,

చిత్తూరులో పోయిన సంవత్సరం ఇండస్ట్రియల్ ఎస్టేటుకు ఫౌండేషన్ స్టోన్ అప్పటి మంత్రిగారు వేశారు. ఇప్పటి మంత్రివర్గంలోవున్న ఇండస్ట్రీస్ మంత్రి గారు అయినా ఈ సంవత్సరంలో దానిని కట్టించి వారే ఓపెనింగ్ సెర్మనీ చేస్తారని ఆశిస్తున్నాను.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చాలా ముఖ్యమైన విషయం. ఎచ్చట చూసినా ఓల్టేజ్ తగ్గిపోవటం వల్ల మోటారులు దెబ్బతినటం వల్ల రైతులు బాధ పడుతున్నారు. ఉన్న విద్యుచ్ఛక్తి మనకే చాలని పరిస్థితులలో మనం మద్రాసుకు సప్లయి చేయటం Thine need is greater that mine అనే వేదాం తానికి సరిపోతుంది కాని రాజకీయాలకు సరిపోదని నా అభిప్రాయము. రాయలసీమలో విద్యుచ్ఛక్తి స్కీములకు కర్నూలులో 1,46,300 రు., కడపలో 700 రు., చిత్తూరులో 1,12,100 రు. కేటాయించారు. ఈ జిల్లాలు చాల వెనుకబడిన జిల్లాలు. ఇక్కడ ప్రాజెక్టులు లేవు, పెద్ద పరిశ్రమలు లేవు. కరువుతో బాధపడుతూ వుంటారు. ఈ జిల్లాలలో విద్యుచ్ఛక్తి సరఫరా అయినా లేకపోతే ఎంతవరకూ న్యాయం కలుగుతుందో ఆలోచించాలి. ఈ రాష్ట్రములో 3,50,000 బావులు ఉన్నాయి. దానిలో సగానికి పైగా రాయలసీమలో ఉన్నాయి. చిత్తూరు జిల్లాలోనె 93,000 బావులు ఉన్నాయి. అనగా రాష్ట్రములో ఉండే మొత్తం బావులలో నాల్గవవంతు ఒక్క చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. అటువంటప్పుడు, అక్కడ రెండు గ్రామాలకు సరిపోయే టంత డబ్బుకూడా కేటాయించక పోవడం అంటే చిత్తూరు జిల్లాకు చాలా అన్యాయం జరిగిందని చెప్పవలసివుంటుంది. దానికి డబ్బు లేదని సమాధానము చెప్పుతారు. కాని ఈ క్రింది విషయాలు గమనించాలని నేను కోరుతున్నాను. ఏ విధంగా అయితే ఉస్మానియా యూనివర్సిటీకి ఇచ్చిన తెలంగాణా సెక్యూరిటి మూడుకోట్ల రూపాయలు తెలంగాణా విద్యుచ్ఛక్తి విస్తరణకు ఇచ్చారో, ఆ విధంగానే Famine fund నుంచి రాయలసీమ విద్యుచ్ఛక్తి విస్తరణకు ఇవ్వ వచ్చునని నా ఉద్దేశ్యము, అంతేగాదు, శ్రీశైలం Upper Sileru ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తాలలో ఈ సంవత్సరం ఖర్చుకాని మొత్తంలో చిత్తూరు జిల్లా విద్యుచ్ఛక్తి విస్తరణకు వినియోగించవచ్చును. మద్రాసు రాష్ట్రములో హొండా ప్రాజెక్టు, నైవేలి ప్రాజెక్టు విదేశ సహాయాలను పొంది అనేక విధాలుగా ముందుకు సాగుతూ ఉన్నాయి. అదే విధంగా మన ఈ ప్రాజెక్టు విషయంలో కూడా విదేశ సహాయం పొందాలని నేను సూచిస్తున్నాను. తరువాత తిరుపతినగరం చాలా పుణ్యక్షేత్రమేగాక అన్ని విధాలా పెద్ద Cultural and tourist centre గా కూడా అవుతున్నది దాని ప్రాముఖ్యతను గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. భారత దేశం అన్నిచోట్లనుంచి ప్రజలు తిరుపతికి వస్తూ ఉంటారు అనే విషయం అందరికి తెలిసినదే. కనుక, కేంద్ర ప్రభుత్వాన్ని వొత్తిడిచేసి అయినా సరే సంప్రతింపులు జరిపి అయినాసరే అక్కడ ఒక Radio Station పెట్టించవలెనని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

తరువాత చిత్తూరులో లేకలేక ఒక కళాశాలను పోయిన సంవత్సరం స్థాపించారు; కాని దానికి buildings లేవు, hostel లేదు, playground లేదు, అందుచేత దానికి buildings కు, hostel కు, playgroundకు అన్నిటికి వెంటనే

కొంత డబ్బు ఈ బడ్జెటులో కేటాయించవలెనని కోరుతున్నాను. చిత్తూరులో వినాయకపురం, అశోకపురం, శరవణపురం, అనే ప్రాంతాలు దట్ట ప్రాంతాలు. కరువు కాటకాల సమయంలో 500 మంది కుటుంబాలవారు ఇళ్లు కట్టుకొని ఎంతో బాధపడుతున్నారు. అయిన ఈ నాటికికూడా వాళ్లకు ఆ ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వక పోవడం చాలా శోచనీయం. ముఖ్యంగా భిక్షుగాండ్ర సమస్యను ప్రభుత్వము ఆలోచిస్తుందని, ఆంధ్ర ప్రదేశ్‌లో భిక్షుగాండ్రు లేరు అనేటటువంటి అంతర్జాతీయ గౌరవం మన ఆంధ్రప్రదేశ్‌కు వస్తుందని నేను ఆశిస్తున్నాను. పేద విద్యార్థులకు మధ్యాహ్నపు భోజనము S. S. L. C. వరకు ఉచిత విద్యను ఇచ్చే ఏర్పాటును చేయవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

**Sri T. Balakrushniah (Satyavedu)* :—Mr. Speaker, Sir : I would like to say something about deficit budgeting. Deficit budgets are a common feature in all under developed countries. When we hear the word 'deficit budget' we need not be much worried about it, because it only means loss of revenue receipts and more of expenditure. We spend more money for improvements and on developmental schemes. Therefore, deficit budget is always a welcome feature. How far we can keep this deficit under control is the only question. We must only see that there is no inflation : only then, there is danger. To keep inflation under control, there is a way : we must keep the Reserve Bank under control. Therefore, if my friends talk much about deficit budget, it is always a stereotyped speech just to impress upon others and to find fault with the Government.

We want more amenities : whether one belongs to the ruling party or the Opposition party, we want more amenities to be done for the public, because we have promised that we will get this thing done or that thing done when we approached the people for their votes during the time of elections. But where is the money? Unless we get money we cannot do all these things. Sometimes we say that even a tax-payer who is paying a land revenue of Rs. 10 should be given remission. In our country, nearly 60 per cent of the ryots are paying land revenue of Rs. 10 and if they are given remission, where are we to get money from. Everybody is bound to support the nation to build up its economic position. Therefore whether one is a poor ryot or a rich ryot, he must contribute for the development of our country.

Some hon. Members have spoken about the hereditary system of village officers. It is true they know something about the village, its development etc., and they can effectively collect land revenue. But we must all know that these village officers are responsible for several litigations in villages. Therefore, my suggestion is that whoever is qualified, he must hold the post as village officer. It need not necessarily be a member of a particular family. The post must be given to all classes, so that all classes will have some improvement. One thing about these village officers, I want to say, and it is this: even if the father is removed he is sure, under the hereditary system, that his son will hold the same post, and he can do some mischief. The hereditary system has got certain drawbacks and certain defects.

In the present budget for the year 1962—63, a sum of Rs. 39,05,000 has been alloted for the uplift of scheduled castes. Last

year, it was about Rs. 38,96,000. The difference is only Rs. 9,000. There are many things to be done for the uplift of these scheduled castes. If the amount of grant is not increased, nothing can be done for their economic betterment and for their better living conditions. Out of this amount of Rs. 39,05,000, is given for scholarships. Every Harijan must be guaranteed of being given scholarship. In the Madras Government, what they do is that in the begining of the year they send a circular to all the institutions that Government undertakes to give scholarships to all Harijan candidates and on the strength of that circular the Harijan candidates could be admitted into the various institutions. But in our Andhra Pradesh, there is no such provision made, and after admission into the institutions these Harijan Students have to go about Government Offices for about three months to find out as to what had happened with reference to their scholarship applications or grants. No assurance is there, as in the Madras State. The Harijan Students find some difficulty in regard to admissions into hostels; in the begining for three months or so they are asked to pay the mess dues and other charges, which they cannot. These things have to be considered and such provision as exists in this regard in Madras should be made in our Andhra Pradesh State also.

In the Madras Government, we see that when they form roads from one cheri to another cheri, the entire cost is met by the Government. If it is formed from one caste-Hindu colony to a cheri, half the money is to be met by the caste-Hindus. But in our State no such scheme has been undertaken. There, again, in each Taluk, they are given 250 pairs of bulls (to harijans) free of cost; in addition to it, each ryot is given Rs. 50 for the purchase of agricultural implements. Why not introduce the same system in our State also. Whether he holds agricultural land or whether he cultivates land on lease or otherwise, why can't we give some subsidy to each ryot for his economic improvement. Such a provision has also to be made. And for all these schemes, we want more money. But this allotment which is only Rs. 39,05,000 for the year 1962-63 is insufficient. This may be considered at least at the time of the revised budget estimates.

Welfare is now under the control of Zilla Parishads. Zilla Parishads meet once in three months or six months. There are standing Committees, and all the schemes have to be approved by those standing committees: until then, they cannot disburse the amounts to hostels or any other management or individuals concerned with the social welfare schemes. I would therefore urge that instead of keeping this Welfare Department under the control of Zilla Parishads which contain politicians, it should be kept under the control of Collectors with an advisory committee to advise the Collector as regards the methods to be adopted for the improvement of their economic conditions, education, welfare, etc. This issue has to be re-considered. I do not know why from the control of the Collector this department was handed over to the Zilla Parishad. If they want to give more powers and portofoles to Zilla Parishads, the Government may do so, but they should not have given control of this to the Parishads. As it is, reclamation and other welfare schemes are kept under the direct control of the Collector, and this department also should be handed over back to the Collector, because the Collector, as father of the district, could do more for them in the matter of assignment, acquisition of house

sites, grant of scholarships etc. In all these and such other matters, the Collector can certainly do them justice.

With these words, I close my speech, and I thank you, Sir.

* శ్రీ యమ్. రామగోపాల రెడ్డి (మైదారం) :—అధ్యక్షా, రాబోయే కాలంలో 10 కోట్లు పన్నులవేస్తామని బడ్జెటు ప్రసంగంలో ఫైనాన్సు మినిస్టరు గారు సూచించారు. ఇవి ఎవరిమీద వేయాలనేది ఒక నిర్ణయం కావాలి. ప్రభుత్వ రక్షణ ఉన్నవారే యీ పన్నులు భరించాలి. ఎవరికైతే రక్షణ లేదో వారు పన్నులు కట్టేపరిస్థితిలో లేరు. శాసన సభ్యులు మొదలుకొని,ఉద్యోగస్థులు, వ్యాపారస్తులు industrialists కు assured income ఉన్నది. రైతులకు assured income లేదు. ఎప్పుడు వర్షము పడేది assurance లేదు; వర్షం తరువాత, దున్ని విత్తనం వేయవచ్చుననే నమ్మకం లేదు. మొలకలు వచ్చిన తరువాత పంట పండుతుందో లేదో, పండిన తరువాత ధర వస్తుందో లేదో తెలియదు. అటువంటివారివద్ద యింకా పన్నులు రాబట్టుతామంటే చాల అన్యాయం. National income లో 50 % contribution రైతులదే. వారిమీద యింకా income tax వేయాలని ఒక మెంబరు యిప్పుడే సూచించారు. అందులో ఎన్నో సాధకబాధకాలు ఉన్నవి. పన్నుకు నోటీసు పంపిస్తారు. కట్టేది రు. 10 లు అయినా అతడు వకీల్సుకు రు. 100 లు యివ్వవలసి వస్తుంది. ఇటువంటి పరిస్థితులలో రైతుల మీద భారం వేయకూడదు. రైతు వాడుకునే ప్రతి వస్తువు ధర గత సంవత్సరాలలో సంవత్సరానికి 6% చొ॥ 30 % వరకు పెరిగినాయి. National income కూడ 4% పెరిగినది. రైతు ఇంకా పన్నులు ఇవ్వాలంటే కష్టము. ప్రభుత్వ రక్షణ ఉన్నవారి మీద నే పన్ను వేయాలని కోరుతున్నాను.

ప్లానింగ్ విషయంలో కొన్ని ప్రాంతాలు చాల వృద్ధిచెందుతున్నాయి. కొన్ని ప్రాంతాలు వెనక్కు పోతున్నాయి. దేశం పురోగమనం చెందాలంటే అన్ని ప్రాంతాలు ఒకే మాదిరి అభివృద్ధికావాలి. ఒక శిశువు పెరిగేటప్పుడు, ముక్కు, చెవి, కడుపు బాగా పెరిగి తక్కినవి పెరగకపోతే ఆ పిల్లవాడు వినాయకుడి మాదిరి తయారవుతాడు. ఆ విధంగా కొన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. కొన్ని వెనక్కు పడ్డాయి. వెనకబడిన ప్రాంతములకు ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి అన్నింటిని అభివృద్ధిచెందిన ప్రాంతాలతో సమానస్థాయికి తీసుకురావాలి. కరీంనగర్ జిల్లా నేను మేడారం నియోజకవర్గం నుంచి వచ్చాను. అక్కడ ఒక గ్రామానికి రోడ్డులేదు, లైటులేదు, బ్లాక్ లేదు. అక్కడ ఒక స్కూలు 30 సంవత్సరాలనుంచి ఉన్న స్కూలే ఉన్నది. జనాభా మాత్రం రెండింతలు పెరిగింది. చెట్లు చేమ గుట్టలున్నవి. Forest Department వారు afforestation చేస్తామంటారు. కాని ఆ విషయమై శ్రద్ధచేసినట్టు కనపడుట లేదు. నిజాంసాగర్ క్రింద వ్యవసాయం ఉన్నది. ఇదివరకు చెరుకు ఎన్ని ఎకరాలకు వేసినారో యీ సంవత్సరం అంత తక్కువ భూమిలో వేశారు. ఇదివరకు టంత నీటి నష్టైలేదు. రైతు దెబ్బతింటున్నారు. తద్వారా నిజాం షుగర్ ఫ్యాక్టరీ దెబ్బతింటోంది. చెరుకు ధర దీసి తూకం మీద యిస్తున్నారు. షుగర్ రికవరీలో నష్టం అవుతుంది. అది దేశానికే ప్రమాదం. 1958-59 లో దాదాపు 50 లక్షల చెరుకు ఎండిపోయింది. ఈ సంవత్సరం కూడ అదే పరిస్థితి వస్తుందని

అనుకొంటున్నాము. నిన్న వ్యవసాయమంత్రి గారితో చెప్పారు. Adjournment motion కూడ తీసుకురావా లనుకున్నాను. ఈ సమావేశం పూర్తి కానిదే వారు వచ్చి పరిస్థితులు చూచి తగు ఏర్పాటు చేస్తామని హామీ యిచ్చారు. మిన్ను ముట్ట నున్నధరలు కంట్రోలు చేయవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వం వేసే పన్నుల ద్వారా ధరలుపెరుగుతున్నది. గవర్నమెంటు indirect taxes వేస్తున్నారు.గవర్న మెంటు ఒక రూపాయ పన్ను వేస్తే ప్రొడ్యూసరు ఒక రూపాయిపెంచుతాడు. టోకు వ్యాపారస్థుడు 1 రూపాయి చిల్లరవ్యాపారస్థుడు 1 రూపాయి, ఉద్దర తీసుకుంటే 1 రూపాయి పెంచుతున్నారు. ఈ విధంగా గవర్నమెంటు 1 రూపాయి పన్ను పెంచితే కన్స్యూమర్ 5 రూపాయలు యివ్వవలసి వస్తుంది. ఇదివరకు పన్నులు 450 కోట్లు వేశారు. ఇప్పుడు ప్లానింగ్ ఎస్టిమేట్ ప్రకారం 900 కోట్లు వేస్తామన్నారు. 450కి 6% పెరిగితే 900 కు 12 నుంచి 15% ధరలు పెరిగే సూచన ఉన్నది. Indirect taxes వేయకూడదని కోరుతున్నాను. డైరెక్ట్ టాక్సస్ కట్టేవారు సిటీస్‌లో ఉంటున్నారు. ఎన్నో taxes ఎగవేస్తు న్నారు. ఆ taxes సరిగా వసూలు చేసేందుకు ప్రయత్నం చేయుటలేదు. నోరు లేని అమాయిక రైతులనుంచి వసూలు చేస్తూ, వారిమీద అపారభారం వేస్తున్నారు. వారిమీద వేయకూడదని కోరుతున్నాను.

నిరుద్యోగ సమస్య ఉన్నది. మొదటి ప్రణాళిక ఆరంభంలో 50 లక్షల మంది పని లేకుండా ఉన్నారు. రెండవ ప్లానులో 70 లక్షలు, మూడవ ప్లానులో 1 కోటి 10 లక్షల, 4వ ప్లానులో 1 కోటి 70 లక్షలు పనిలేకుండ ఉంటారని వారే సూచించారు. ఇది దేశానికి భారం అవుతుంది. 50 లక్షల మంది చదువు వారున్నారు. అటువంటివారికి ఉద్యోగ అవకాశాలు కావాలి. పట్టణాలలో Employment Exchanges ఉన్నవి. పల్లెటూర్లు నుండి వచ్చేవారికి రిజిస్టరు చేయించుకొని, మూడు నెలలకొక సారి రెన్యూ చేయించుకొనుట కష్టముగా ఉన్నది. సమితులలో కూడ Employment Exchanges Officer ను పెట్టి రెక్రూట్‌మెంట్ జరిపితే, బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు) :—అధ్యక్షా, ఈ బడ్జెటుపైన గత రెండు రోజులుగా చర్చ జరుగుతోంది. ఇది పూర్తి Budget కాదని 'Vote on Account' అని అన్నారు. అయితే సంవత్సరానికి సరిపడే పూర్తి బడ్జెటుకు, Vote on Account కు వారు అందించిన కాగితాలనుబట్టి ఏమీ తేడా చూపించినట్లు కనబడుటలేదు. మొత్తంమీద సంవత్సరానికి బడ్జెటు తయారుచేసి మూడు నాలుగు నెలలకు అడుగుతున్నారని, భవిష్యత్తు దీనిలో మార్పులురావని అనుకోవాలా? లేక యింత కార్యక్రమం పెట్టుకొని వేరే బడ్జెటు జిల్లా వారిగా తయారుచేస్తున్నదా అనేది అర్థము కావటంలేదు. అయితే మొత్తం బడ్జెటు యిచ్చినప్పుడు కొన్నింటిని కావాలని మరచిపోయినట్లు కనబడుతుంది. R. T. C; Coal Mines, Rajahmundry Paper Mills ఇవన్నీ గవర్నమెంటు పెట్టుబడితో వారి అధ్వర్యాన నిర్వహింపబడుతున్నవి. అవి ఏవిధంగా నడుస్తున్నవి, లాభం ఎంత, నష్టం ఎంత, అనేది పరిశీలించటానికి శాసనసభకు ఈసారి అవకాశం లేకుండ చేశారు. ఆ విషయంలో యికముందైనా మంత్రివర్గం జాగ్రత్త తీసుకొన్నట్లు దానిని పొందుపరిచాలని ప్రార్థిస్తున్నాను.

"కొన్ని కారణాలవల్ల 1961-62 లో మేము పన్నులు వేయలేకపోయాము ; రానున్న నాలుగు సంవత్సరాలలో 45 కోట్ల రూపాయల పన్నులు మన రాష్ట్ర జనాభామీద వేయబోతున్నాము ; అందుకు మీ అందరి సహకారము కావాలి;" అని ఆర్థికమంత్రిగారు అన్నారు. గతసంవత్సరం ఎందుకువేయలేదో, దానికిగల కారణాలేమిటో వారు చెప్పలేదు. మూడవ జనరల్ ఎన్నికలముందు, అధికారంలో ఉన్న పార్టీ తాము పన్నులు వేయటంలేదనే ఉద్దేశ్యం ప్రజలకు కలుగవలెననే భావంతో కొత్తవి ఎట్టి పనులు విధించలేదు. 55 లో జరిగిన రెండవ జనరల్ ఎన్నికలలో, ఈ ప్రభుత్వపార్టీవారు ప్రజలవద్దకు వెళ్ళి పది రూపాయలలోపు శిస్తు మాఫీచేస్తామని వాగ్దానం చేశారు. కాని ఆ వాగ్దానం వారు ఎంతవరకు నెరవేర్చారో మనందరకూ తెలుసు. కొత్తపన్నులు లేవు అని జనం అనుకొనేరీతిగా, మొన్న ఎన్నికలముందు ప్రభుత్వం కొత్తపన్నులేవీ వేయకుండా, ఇప్పుడు-ఎన్నికలు అయినతర్వాత, ప్రజలమీద కొత్తపన్నులు వేయబోతున్నాము, మీఅందరి సహకారము కావాలి అని చెప్పటం ఆశ్చర్యంగా ఉంది. పన్నులు చెల్లించగలిగిన ఆర్థికస్థోమత కలవారిపైననే పన్నులువేయండి. అంతేగాని, డబ్బుగలవానిపైన, పేదవానిపైనకూడ సమానంగా తలసరి పన్ను వేయటం సరికాదు. ఎవరిపైన పన్ను ఏవిధంగా వేయాలో తగుసూచనలు ఇస్తే, వాటిని అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నామని మంత్రిగారు అన్నారు. నిజంగానే మంత్రిగారు మానుండి అట్టి సహకారం ఆశించినట్లయితే, యీ సెషన్ కాగానే ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేయండి. అందులో మేము తగు సూచనలు ఇవ్వగలము. దేశంలో ఎక్కడెక్కడ దుబారాఖర్చులు జరుగుతున్నవో, వాటిని తగ్గించటంద్వారా ఎంత డబ్బు మిగుల్చుకోగలమో, మనదేశాన్ని దోపిడిచేసి, తమగుప్పెట్లో ధనం పెట్టుకొన్నవారినుండి డబ్బు ఏవిధంగా రాబట్టవచ్చునో, ఆ డబ్బుతో ఎట్లా మన ప్లానును సక్సెస్‌ఫుల్ చేసుకోగలుగుతామో, మేము సవివరంగా ప్రభుత్వానికి తెల్పటానికి సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను.

ఈనాడు భూమిసమస్య చాలా ప్రధానంగా ఉంది. ప్రభుత్వభూమి 80 లక్షల ఎకరాలుండగా 8 లక్షల ఎకరాలు మాత్రమే పంచినట్లు ప్రభుత్వమువారు చెబుతున్నారు. పదేపదే బంజరుభూముల పంపకంగురించి ప్రభుత్వం స్కీములు వేయటము, ఏదో కారణంవల్ల అవి ఫెయిల్ కావటము జరుగుతున్నది. బంజరుభూముల పంపకం కార్యక్రమం చురుకుగా జరగటంలేదు. ఈ ఐదారేళ్ళలోనూ పదవవంతు భూమి మాత్రమే పంచగలిగారంటే, ప్రభుత్వం కావాలనే యీ పేదప్రజానీకానికి, వ్యవసాయకూలీలకు భూమి పంపకం చేయటంలో జాప్యం చేయటం జరుగుతున్నదని భావించవలసివస్తోంది. సులభంగానే ఆ బంజరుభూములనుండి ఎన్నాళ్ళనుండో సాగుచేసుకొంటున్న పేద రైతాంగాన్ని వెళ్ళగొట్టటం జరుగుతున్నది. బూర్గంపాడు తాలూకాలో సింగిరెడ్డిపల్లి గ్రామంలో ఇరవై, ఇరవైఐదు సంవత్సరాలనుండి కోయలు, లంబాడీలు మొదలైన రైతాంగం ప్రభుత్వ భూములను సాగుచేసుకొంటున్నారు. కాని వరంగల్ జిల్లాకు ఖమ్మంజిల్లాకు సంబంధించిన కొంతమంది భూస్వాములు ఆ భూములపై పట్టా చేయించుకొని, ప్రభుత్వాన్ని మభ్యపెట్టి, రిజర్వుపోలీసుల

సహాయంతో "ఆ భూమి ఫలానా భూస్వామి పేర పట్టాఅయిందికాబట్టి, మీరు భూమినుండి వెళ్ళిపోవాలి" అని చెప్పి, ఆ రైతులను భూములనుండి వెళ్ళగొట్టటానికి ప్రతినిత్యం వత్తిడిచేయటం జరుగుతోంది. అక్కడ చెట్లుకొట్టి, పుట్ట కొట్టి, 25 సంవత్సరాలుగా సాగుచేసుకొంటున్న ఆ కోయలకు, బెస్తలకు–అలాంటి వెనుకబడిన రైతులకు ఆ భూమి ఇవ్వకుండా, ఆ భూమి ఎక్కడ ఉన్నదోకూడ తెలియనటువంటి భూస్వాములకు పట్టా ఇవ్వటానికి ప్రభుత్వం ఏదైతే ప్రయత్నిస్తున్నదో, అది ప్రభుత్వం ప్రకటించిన పాలసీకి విరుద్ధంగా ఉన్నదని మనవిచేస్తున్నాను. రెవిన్యూమంత్రిగారు జాగ్రత్తగా విచారణచేసి, అక్కడి రైతాంగానికి అన్యాయం జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఈ మధ్య మా తెలంగాణాలో రాజకీయబాధితుల జాడ్యం ఒకటి బయిలుదేరింది. అంతకుముందు ఇక్కడ రాజకీయబాధితులుకానీండి, సాధారణ పౌరులుకానీండి, భూమి లేనివారికి భూమి ఇవ్వవలెను అనే సిద్ధాంతం అనుసరించబడింది. పది, పదిహేను సంవత్సరాల నుండి సాగుచేసుకొంటున్న భూమినుండి రైతులను వెళ్ళగొట్టి, ఆ భూమిని రాజకీయబాధితులనే పేరుతో మరొకరికి ఇవ్వటం అన్యాయమని మనవిచేస్తున్నాను. రాజకీయబాధితులనే పేరుతో, అధికార పార్టీకి చెందిన వ్యక్తులకు, వారి సహచరులకు ప్రభుత్వభూమి ఇవ్వటం జరుగుతున్నది. మా తెలంగాణాలో చాకళ్లు వెట్టిచేయటం అలవాటు ఉన్నది. ఇల్లెందుతాలుకా, కానపల్లిగ్రామంలో చాకళ్లు వెట్టిచేసినందుకుగాను ఎకరం మాగాణి మీకు నేను ఉచితంగా ఇస్తున్నాను అని తహశీల్దార్ ఒక కాగితం మీద వ్రాసి ఇచ్చాడు. దురదృష్టవశాత్తు అది సర్కార్ పాణీలో వ్రాయబడ లేదు. అయితే ఇప్పుడు ఆ భూముని రాజకీయబాధితుడనే పేరుతో ఒక ఆయనకు ఆ సాగుచేసుకొంటున్న రైతును వెళ్ళగొట్టి ఇవ్వటం జరిగింది. ఆనాడు నిర్బంధంగా జైలుకు పంపబడినవారుకూడ, తర్వాత దేశభక్తులు అయినారులెండి. లింగాల గ్రామంలో పదిహేను సంవత్సరాలనుండి హరిజనులు సాగుచేసుకొంటున్న భూమిని రాజకీయబాధితుడనే పేరుతో ఒకరికి ఇవ్వటానికి ప్రయత్నం చేయటం జరిగింది. కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ చాలా వెనుకబడిన ప్రాంతము. అక్కడ చెరువు మరమతుల విషయంలో ప్రభుత్వం చాలా జాప్యం చేస్తున్నది. పండితాపురం గ్రామంలో కొండారెడ్డి చెరువు ఉంది. అక్కడ ఎంత కేచ్ మెంట్ ఏరియా ఉన్నదో తెల్పమని పి.డబ్ల్యు.డి రెవిన్యూడిపార్ట్ మెంట్ను అడిగితే, రెవిన్యూ డిపార్ట్ మెంట్ ఇవ్వటంలేదట. ఐదారు సంవత్సరాలక్రిందటే దానికి ఎస్టిమేట్స్ తయారుచేసినా, ఆ స్కీము అమలు జరగని పరిస్థితిలో ఉంది. ఒక డిపార్ట్ మెంట్కు ఒక డిపార్ట్ మెంట్కు మధ్య యీ సంఘర్షణ ఎందుకు వస్తున్నది? దేశాభివృద్ధికి ప్రజలనుండి సహకారం కోరే యీ ప్రభుత్వము. ఒక డిపార్టుమెంట్తో ఇంకో డిపార్టుమెంట్ సహకరించే విధంగా యీ ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయటంలేదో నాకు అర్థంకావటం లేదు. మా ప్రాంతంలో కమ్యూనికేషన్స్ సౌకర్యాలు ఏమాత్రం లేవు. బూర్గుంపాడు నుండి ఏలూరు నగరానికి రోడ్ వేయాలని గత పది సంవత్సరాలుగా అక్కడి ప్రజలు కలలు కంటున్నారు. ఇంతవరకు దానిని కంప్లీట్ చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించటంలేదు. తెలంగాణా అదనపు ఆదాయంనుండి డబ్బు

ఇస్తే చేస్తామన్నారు. వెంటనే డెవలప్‌మెంటు కమిటీ కూర్చుని డబ్బు యిచ్చింది. కాని ఆ పని ఇంతవరకు ప్రారంభించబడలేదు. డబ్బులేదని కొంత కాలం ఎగనామం పెట్టటం-తీరా డబ్బు ఇచ్చాక, పనిచేయకుండా పోవటం—అది సరైనదికాదు. తెలంగాణా అదనపు ఆదాయం ఏదైతే ఉన్నదో అది తెలంగాణా ప్రజలకు సరైన పద్ధతులలో ఉపయోగపడేటట్లు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గార్లనుండి డోర్నకల్‌మీదుగా లింగాలవరకు రోడ్ వేసి—అది ఇల్లెందు ఖమ్మం రోడ్‌కు కనక్ట్‌చేస్తే—బిజినెస్ సెంటర్‌స్‌కు సమీపంకావటంతో, ఆ వెనుకబడిన ప్రాంతాల ప్రజలయొక్క ఆర్థికపరిస్థితి బాగుపడే అవకాశం ఉన్నది. అదికూడ ప్రభుత్వం వెంటనే చేయాలని కోరుతున్నాను. మా జిల్లా పరిషత్ అధ్యక్షులు, వేంసూరు శాసనసభ్యులు ఇక్కడ రెండుసార్లు ఉపన్యసించారు. మొదటిసారి గుండు పేల్చారు. రెండవసారి తుపాకీ పేల్చారు. వారు ఖమ్మం నల్లగొండ జిల్లాల తరపున వకాలత్ తీసుకొని అత్యాచారాలు దౌర్జన్యాలు, అన్యాయాలు కమ్యూనిస్టు పార్టీయే జరిపిందిగాని, తాము అహింసావాదులమని, అహింసనే జీర్ణించుకొని బ్రతకదలచామని, అందుకనితాము ఎట్టి దౌర్జన్యాలు చేయలేదని మాట్లాడారు. సిద్దారెడ్డిగారి కారునుబొందలో పడేశారన్నారు. పడేశారా లేదా అన్నది ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు. అసలు కార్లను బొందలకు తోలటం అన్నది ప్రారంభించింది వెంగళరావుగారా? కాదా? అన్నది ఒక్కసారి హృదయంమీద చెయ్యివేసుకొని వారిని చెప్పమంటున్నాను. ఎన్నికలమీటింగుల సందర్భంలో రాళ్లు రువ్వించటం, తాము ఊరేగింపు పేరుతో గ్రామాలమీదపడి హరిజనులు తమకు వోట్లు వేయరనే భీతితో హరిజను గుడిసెలను పీకించటం, కంచెలు పీకించటం, కుండలు బ్రద్దలకొట్టటం—ఇట్లాంటివి చేసింది ఎవరూ అని నేను ప్రశ్నించదలచుకొన్నాను. వేంసూరు నియోజకవర్గంనుండి తల్లాడకు మీటింగ్‌కు సుందరయ్యాగారు వస్తున్నప్పుడు, మొదట పైలెట్ కారు వెళ్ళి అక్కడ ఒక బొంద ఉన్నట్లు కనుక్కొని, ఆ బొందను పూడ్చింది. ఆ కారుకు, సుందరయ్యాగారి కారుకు మధ్య ఉన్న సమయంలోనే తిరిగి ఆ బొందను త్రవ్వి, సుందరయ్యాగారి కారును బొందలో పడేటట్లుగా చేసింది యీ వెంగళరావుగారు, యీ వెంగళరావుగారిబృందమూ కాదా అని నేను అడుగుతున్నాను. వెంగళరావుగారి నాయకత్వాన అధికారంలో ఉన్న పార్టీ చాలా దౌర్జన్యాలు చేసింది. పాలేరు నియోజకవర్గంలో చెరువుముదారం ఉంది. అక్కడ ఇళ్ళకప్పు ఊడదీసి, కిరసనాయిలుపోసి తగులబెట్టటానికి తయారు అయినారు. దాదాపు పదిమందిని దెబ్బలుకొట్టారు. నా నియోజకవర్గంలో గార్ల టౌన్‌లో పిల్లల హాస్టల్ ఉంది. ఆ హాస్టల్‌లో పిల్లలు నిద్రపోతున్న సందర్భంలో నడిరాత్రి ఆ ఇంట్లో ప్రవేశించి, ఆ పిల్లలు కప్పుకున్న గుడ్డలు తీసి మంటపెట్టటం అన్నది జరిగింది. ఎన్నికలలో దౌర్జన్యాలు జరిగాయని మనం పదేపదే అనుకొంటే లాభంలేదని చీఫ్ మినిస్టర్ గారు చెప్పారు. ఎన్నికలు అయిపోయాయి. ఎన్నికల తర్వాత విషయం ఏమిటని నేను అడుగుతున్నాను. మా తెలంగాణా గ్రామాలబయట ఉన్న ఇళ్ళ స్థలాలు గ్రామకంఠంలో చేరనికారణంగా, అవి ఇంకొకరిపేర పట్టా కలిగిఉంటాయి. మాజాగాలో మీ ఇళ్లు ఉన్నాయికాబట్టి ఇళ్లు పీకేయండి

అనిచెప్పి, వాళ్ళ ఇళ్ళు పీకెయ్యటానికి ప్రయత్నం చేయటం జరిగింది. మిరియాలగూడెం నియోజక వర్గంలో 20వ తారీఖున తమ్మడం అనే గ్రామంలో అక్కడ దేశ్‌ముఖ్‌గారు జీప్‌లో 10 మందిని ఎక్కించుకొని ముకుందాపురం, నారన్నగూడెం, తుమ్మడం అనే గ్రామాలలో తిరిగి- అక్కడ కాంగ్రెస్ candidate ఓడిపోయినాడట. 9 వేల రూపాయలు వారు ఖర్చుపెట్టినారట. ఆ 9 వేల రూపాయలు వారు యివ్వనైనా యివ్వాలి లేదా ఊరువదలి పెట్టి పోనైనా పోవాలి అని ఈరకంగా వారిని దెబ్బలుకొట్టడం, వాళ్లమీద సమిష్టి జుర్మానాలు వసూలు చేయడం కొరకు ప్రయత్నం చేస్తున్నారు. కొత్తగూడెంలో ప్రపంచ వ్యాపితంగా ఉన్న కార్మికవర్గం అంతా ఏకంకావాలని కొందరు, national integration అని కొందరు నినాదాలు చేస్తున్నారు. అక్కడ ఘోరక్‌పూర్ labour కూటికిలేక, బట్టకులేక పనిచేసుకుంటూ ఉంటే సహించలేక వెళ్ళగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఘోరక్‌పూర్ labourను మేనేజ్‌మెంట్ contract పైన తీసుకువస్తుంది. ఎవరూ ఒక సంవత్సరానికి మించి ఉండరు. ఎప్పుడు వచ్చినా 11 మాసాల contract తో వారు వస్తారు. వారిని ప్రత్యేకమైన camps లో management పెడుతుంది. వారు భార్యా పిల్లలతో రారు ఒంటరిగా వస్తారు. అక్కడ కార్మికులు తమయొక్క యిబ్బందులను management కు చెప్పుకోవలెనని లేక management మీద సమ్మె హక్కును ఉపయోగించుకోవడం ద్వారా తమ హక్కును సాధించవలెనని labour ప్రయత్నం చేసినప్పుడల్లా వీళ్లను వాళ్లమీద ఆయుధంగా ఉపయోగించి ఆవిధంగా ఆకార్మికులమీద దెబ్బకొట్టడానికి ఉపయోగిస్తున్న సైన్యం అది. అంతేగాని వాళ్లు ఎవరో యితర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి బ్రతకడానికి వస్తే యిక్కడ బ్రతకడానికి వీలులేదు. వెళ్ళిపొండి అనే సంఘటన కానేకాదు. contract basis మీద management తీసుకొని కార్మికుల హక్కులను తెగగొట్టడం కొరకు వాళ్లను ఉపయోగిస్తున్నది. వాళ్లు భార్యాపిల్లలతో ఉండరు. Camps లో ఉంటారు. స్థానికంగా ఉండే ఆడవాళ్లు పోతూఉంటే వాళ్ళను గేలిచేయటం దాదాపుగా చెరచిన ఘట్టాలు కూడ ఉన్నాయి. వారు జిల్లాపరిషత్ అధ్యక్షులుగా ఉన్నారు. స్థానిక నాయకులుగా ఉన్న వారికి ఈవిషయాలు ఎందుకు తెలియవో General Manager తో చర్చించిన సందర్భంలో యివన్నీ వచ్చినాయి. అప్పుడు ఈమాటలు అనలేదు. ఇక్కడకు వచ్చి ఈరకంగా చెప్పడం లేక essential service క్రింద ఆ coal mines తీసుకొని కార్మికులు తమ హక్కులను ఏమి కోరుకోకుండా చేసే పద్ధతులలో సలహాయివ్వడం అది ఏమాత్రం దేశానికి అక్కడి ఉద్యమానికి సరైనది కాదని మనవిచేస్తూ ఇట్లాంటి ఆలోచనలు యికముందైనా వదలుకొని దేశ భవిష్యత్ కొరకు తోడ్పడితే మెరుగు అని మీద్వారా వారికి సలహా యివ్వదలచుకున్నాను.

(Mr. Speaker in the Chair)

*శ్రీ ఎ. దశావతారం (బొడ్డం):—అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను support చేస్తూ నేను విశాఖపట్టణం జిల్లాలో ఉన్న mineral resources, agricultural resources గురించి చెప్పుతాను. విశాఖపట్టణం జిల్లాలో శృంగవరపుకోట తాలుకాలో అరకు ప్రాంతంలో

కొట్టు కేవ్స్‌లో ఖనిజ సంపత్తి అమితంగా ఉన్నది. Manganese, iron, hematite, copper, mica మొదలైన ఖనిజ సంపత్తి ఆ ప్రాంతంలో ఉన్నది. ఆఖనిజాలను త్రవ్వించి industries ను start చేసినట్లయితే మనరాష్ట్రానికి అదనంగా ఎంతో రాబడివస్తుంది. ఈఖనిజాలను త్రవ్వించుటకు గనుల త్రవ్వక సంఘంద్వారా ప్రభుత్వం encourage చేసినట్లయితే ఆప్రాంతంలో industries develop కావడానికి అవకాశం ఉంటుంది. Industries ఎప్పుడైతే develop అయాయో ఆప్రాంతంలోని వెనుకబడిన కూలీలు అందరు బాగుపడడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వానికి దానివల్ల చాల ఆదాయం వస్తుంది. ఈనాడు రైలు మార్గం కూడ అక్కడికి వేస్తున్నారు. కనుక అక్కడ ఈ ఖనిజ సంపత్తిని త్రవ్వి goods ద్వారా తీసుకువచ్చి విశాఖపట్టణంలో shipment చేయడానికి అవకాశాలు ఉన్నాయి. తద్వారా విశాఖపట్టణం రేవు స్థలం కూడ అభివృద్ధి చెందడానికి అవకాశాలు కలుగుతాయి. విశాఖపట్టణమును పట్టణంగా చూసినా, జిల్లాలో పల్లె ప్రాంతాలు చూస్తే వెనుకబడి ఉన్నదని చెప్పక తప్పదు. ఈవిధంగా రాబడి తీసుకుంటూ ప్రభుత్వం దానిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి చాల అవకాశాలు ఉన్నాయని మనవి చేస్తున్నాను. Irrigation sources విషయంలో మేజర్ ప్రాజెక్టులు ఆజిల్లాలో కట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. శారదపై రైవాడవద్ద ఒక కట్ట కట్టినట్లయితే చోడవరం, శృంగవరపుకోట తాలూకాల్లో నీరు సరఫరా కావడానికి అధికమైన భూములు రెండు పంటలు పండడానికి అవకాశం ఉన్నది. గంటికొండ ప్రాజెక్టు అనేది గోస్తనీ నదిపై కట్టినట్లయితే 2, 3 తాలూకాలకు నీరు సరఫరా కావడానికి చాల అవకాశాలు కనబడుతున్నాయి. అందుచేత ప్రభుత్వం శ్రద్ధవహించి ఈరెండు ప్రాజెక్టులను నిర్మాణం చేయాలని, వచ్చే revised budget లో దానికయ్యే ఖర్చును కేటాయించాలని నేను ప్రార్థిస్తున్నాను.

రాష్ట్రంలో విద్యావిధానంలో చాల మార్పులు కావలసిఉన్నవనీ, అవి చేయాలని తమద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు High Schools, Colleges, Universities వాటి తాలుకూ సంస్థలలోనుంచి విద్యార్థులు బైటికి వచ్చిన తరువాత ఉద్యోగం సంపాదించుకుంటేనేగాని ముక్తిలేదు అనే పరిస్థితిలో ఉన్నారు. ఈ నిరుద్యోగ సమస్యను solve చేయాలంటే ఒక్కటే విధానం కనబడుతున్నది. విద్యారంగంలో చాల మార్పు రావాలి. High schools లో mechanics ను, Electricians ను తయారు చేయాలని ఈప్రభుత్వం నిశ్చయం చేసుకోవాలి. Colleges లో scientists ను produce చేయడానికి ప్రయత్నం చేయాలి. University level వచ్చేసరికి atomic energy మీద research చేసేటటువంటి విధానాలను అవలంబిస్తే మనంకూడ పైదేశస్తులతో సమంగా పురోగమించి, రాకెట్‌లో మనదేశం ఉత్తమోత్తమమైన పద్ధతులమీద వెడుతుంది. మేము సంపాదించిన స్వాతంత్ర్యాన్ని మేము కాపాడుకోగలం అని చెప్పడానికి భౌతిక శాస్త్రాభివృద్ధిలో అనేక విధాలుగా అనేకరంగాలలో ప్రతినిత్యం కృషిచేయాలనే భావంతో ప్రభుత్వము నడిపించాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ యస్. అప్పలనాయుడు (గోలుగొండ) ;—అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశ పెట్టిన అదాయవ్యయ పట్టికలో రెండున్నర కోట్ల రూపాయిల కొరత అగుపడుతున్నది. ఒక సూత్రాన్ని అనుసరించి యిక ముందు నుంచి అయినా ప్రభుత్వం కొరతను లేకుండా చేస్తుందని నేను ఆశిస్తున్నాను. మన రాష్ట్రం ముఖ్యంగా వ్యవసాయ రాష్ట్రంగా పరిగణింపబడుతున్నది. అయిదింట నాలుగుమంది మన రాష్ట్రములో వ్యవసాయముల పై అధారపడి జీవిస్తున్నారు. అయితే మన రాష్ట్రములో వ్యవసాయము యింకా అభివృద్ధి చెందవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను. కరువు నుంచి, అధిక పన్నుల నుంచి రైతును, వ్యవసాయ కూలీలను తప్పించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను. దేశాన్ని అభివృద్ధి మార్గములో పయనించేట్లు చేయడానికి మహాత్ముడు ఒక సూత్రాన్ని చెప్పారు. కాని, మన ప్రభుత్వం మహాత్ముడు చెప్పిన ఆ సూత్రాన్ని మరచిపోయినట్లు కనబడుతున్నది. ప్రణాళికల పేర వేల లక్షలు, కోట్లు రూపాయిలు ఖర్చు పెడుతున్నారు. కాని అవసరమైన, ముఖ్యమైన విషయాలను మాత్రం విస్మరిస్తున్నారని చెబుతున్నాను. ప్రజలపై రోజు రోజుకు పన్నుల భారం పెరిగిపోతున్నది. ఇతర దేశాలలోకంటే మన దేశములో వర్ష పాతం హెచ్చు అయితే యితర దేశాలలో ఒక్క చంబుడు నీటిని గూడ వృధాచేయకుండా, సముద్రములోనికి ప్రవహింపనీయకుండ వుపయోగించుకుంటున్నారు. మన దేశములో మనమావిధముగా చేయలేక పోతున్నాము. దీనిని గూర్చే మహాత్ములు మనకు చెప్పివున్నారు. మన కున్న నీటి వనరులను ఉపయోగించుకుంటే మన దేశం సస్యశ్యామల మవుతుంది. ప్రభుత్వం యీ విషయం ఎందుకు విస్మరిస్తున్నదో నాకు అర్థం కావడం లేదు. రెండు ప్రణాళికలు దాటి మూడవ ప్రణాళికలో మనం యిప్పుడు వున్నాం. దీనిలో కూడ నీటి వనరులకు ప్రభుత్వం ఎంత కేటాయించిందో గమనించితే నిరాశమాత్రమే మనకు మిగులుతుంది. మహాత్ముని వాక్యాలకు కాంగ్రెసు ప్రభుత్వమే విలువ నివ్వకపోవడం చాలా విచారకరమైన విషయం. ప్రభుత్వానికి యీ సందర్భములో యింకొక ముఖ్య విషయము కూడ మనవి జేయదలచు కున్నాను. హంస ముందు పాలను నీళ్లను కలిపి వుంచితే నీళ్లను వదిలి పాలను గ్రహించునట్లే స్వపక్ష, పరపక్ష భేదము లేకుండ ప్రభుత్వం మంచి సూచనలను తీసుకొనవలయునని కోరుతున్నాను. ముందు పన్నుల భారము నుండి ప్రజలను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

నా నియోజకవర్గములోని నీటి వనరుల గూర్చి యీ సందర్భములో మనవి జేయదలచుకున్నాను. కొంత వరకు పని చేసి ఆపివేసిన ప్రాజెక్టులు రెండు మా ప్రాంతములో వున్నవి. వాటిని యింతవరకు పూర్తి చేయడం జరగలేదు. అలాగే ఏటి గట్టుపై రెండు బ్రిడ్జిలు వున్నాయి. వాటిని గూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కూడ జరిగింది. మాకవారిపాలెం వద్ద శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నాలుగు సంవత్సరాల క్రిందట ఒక పునాది రాయి వేశారు. అది మా దురదృష్టమే అనుకుంటాను. ఆ కార్యక్రమం యింత వరకు ప్రారంభించబడనే లేదు. ఇది నేను విమర్శచేయ వలయుననే దృష్టితో చెప్పడం లేదు. మా దురదృష్టమనే చెబుతున్నాను. అదే నదిపై

కొత్తకోట వద్ద మరొక కార్యక్రమం కొరకు టెండర్లు పిలిచి నట్లు తెలుస్తున్నది. అది పూర్తి చేయడం వలన రహదారి సౌకర్యం కలుగుతుంది. ముఖ్య మంత్రి గారు యీ విషయాన్ని తమ దృష్టిలోకి తీసుకుని వెంటనే ఆ కార్యక్రమాన్ని పూర్తిచేయిస్తారని ఆశిస్తున్నాను. మా ఆదృష్టంవలన యించు మించు పాత వారే తిరిగి మంత్రులుగా వచ్చారని అనుకుంటున్నాము. మా ప్రాంత ప్రజల యందు అభిమానము చూపించి ప్రభుత్వము మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను.

కొండ ప్రాంతాల నుండి వచ్చే సరకులను కొనడానికి, అమ్మడానికి గాను కార్పొరేషనులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నరసన్నపేటలో కూడా అటు వంటి కార్పొరేషన్ వుంది. ఆడ్డాకులు, చింతపండు వంటి సరకులు అక్కడ కొని, అమ్మకం జరుగుతుంది. కాని అక్కడ చాల అక్రమమైన పరిస్థితులు ఏర్పడుతున్నవని చెప్పడానికి విచారిస్తున్నాను. కోనే వారికి అవి ఏ మాత్రం అందు బాటులో వుండడం లేదు. ఒకప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారి వద్దకు నేను, లచ్చపాత్రుడుగారు, కొంత మంది మిత్రులము కలిసి వెళ్ళి మనవి చేశాము. దానిని యీ సందర్భములో తిరిగి వారికి జ్ఞాపకం చేస్తున్నాను. శ్రీ సంజీవరెడ్డిగారి వున్న 'సంజీవి'ని వుపయోగించి మా ప్రాంతాన్ని అభివృద్ధికి తెస్తారని, అశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

* *శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్)*: అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలను బలపరుస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు ఇందులో ఉప్పు, కారము లేదని విమర్శించారు. మంత్రిగారు గుంటూరు జిల్లా వారే; గుంటూరు మిరపకాయ ఘాటుగానే ఉంటుంది, అందుచేత బడ్జెటులో కూడా కారము ఎక్కువగానే కనబడుతుంది, రాష్ట్ర ఆర్థిక పరిస్థితినిబట్టి బడ్జెటును మంత్రిగారు చక్కగా తయారు చేసారనడంలో సందేహంలేదు. ఈ సందర్భంలో సభ్యులు తమతమ ప్రాంతాలను వెనుకబడ్డవి అని చెప్పుకోవడం కర్తవ్యం కనుక అలాగే చెప్పుతున్నారు, అందరూ తమ ప్రాంతాలు వెనుకబడ్డవే అని చెప్పు కుంటూతే ఎవరు వెనుకబడ్డారో, ఎవరు వెనుకబడలేదో కూడా తెలియదు. మా నియోజకవర్గం ఎంత వెనుకబడ్డదో గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి మాజీ ముఖ్యమంత్రి గారికి తెలుసును, వారు అక్కడ పర్యటించారు. ఒక పర్యాయం హైదరాబాదు నుంచి కొల్లాపూర్ వరకు వస్తే మూడు రోజులవరకు పర్యటన పెట్టుకోవలసిన అవసరం ఉండదు. రోడ్లు అంత చక్కగా ఉన్నాయి. సంజీవరెడ్డి గారు వెనుక ముఖ్యమంత్రిగా కొల్లాపూర్ వచ్చినప్పుడు స్వయంగా అక్కడ రోడ్లను చూచి మరల వచ్చేసాహసము చేయమేమో అని సెలవిచ్చి ఉండిరి, అపుడు నరిసింగరావు గారు పి. డబ్ల్యు. శాఖను చూస్తూండే వారు. మీరైనా చేయవల సిందని మేము వారిని అడిగితే నేను అన్నింటిని సమానంగా చూస్తాను, ఏమి తొందరపడవద్దు అని అన్నారు, కాలంగడచి పోయింది. ఇప్పుడైనా అక్కడి రోడ్ల విషయంలో శ్రద్ధతీసుకోవాలని కోరుతున్నాను. ఆ ప్రాంతం వర్షా కాలంలో అండమాన్ దీవి అయిపోతుంది. మూడు మాసాలు టపాకు ఇబ్బంది అవుతుంది. బస్సుల రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. అలాంటి కొల్లాపూర్ విషయంలో పి. డబ్ల్యు. మంత్రిగారు శ్రద్ధతీసుకుని పూర్తి చేయిస్తారని ప్రార్థిస్తున్నాను. మా

తాలూకాను అనుసరించి దాదాపు 40 మైళ్ళదూరం కృష్ణానది ప్రవహిస్తోంది. కృష్ణానది తీరాన ఉన్న 20, 25 గ్రామాలు శ్రీశైలం ప్రాజెక్టులో మునిగిపోయే ప్రమాదం ఉంది. మేము మునిగి అయినా ఇతర ప్రాంతాల ప్రజలకు సౌకర్యం చేయించ వలసిన బాధ్యత ఉన్నది. మేము ఒప్పుకున్నా, ఒప్పుకోక పోయినా ప్రభుత్వం చేస్తుంది; సందేహంలేదు. కాని మునిగిపోయే గ్రామాల ప్రజలకైనా కొన్ని సౌకర్యాలు ఇవ్వడం ప్రభుత్వ కర్తవ్యమని నేను మనవి చేస్తున్నాను. ఆ గ్రామాలలో పేద ప్రజలు అనుభవిస్తున్న పోరంబోకుకు పట్టాలు ఇవ్వవద్దని ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చారు. పట్టాలు ఇవ్వకపోయినా భూమినుంచి వెళ్లగొట్టకుండా ఉత్తరువులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీశైలం ప్రాజక్టు వచ్చి మునిగి పోయినపుడు ఆ ప్రజలకు నష్టపరిహారం ఇవ్వవలసి వస్తుందేమో అన్న కారణంచేత కాబోలు ప్రభుత్వం అటువంటి ఆర్డర్లు ఇచ్చారు. మునిగిపోయే వరకు భూమిసాగు చేసుకున్న వారిని చేసుకోనివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా జిల్లాలో చెప్పుకో తగిన పెద్దప్రాజెక్టులు లేవు. మధ్యతరగతి ప్రాజెక్టులు కూడా ఒకటి రెండు తాలూకాలలో మాత్రమే ఉన్నాయి. కొల్లాపూర్‌లో మూడు చిన్నతరగతి ప్రాజెక్టులు నిర్మాణం కావాలి, అని ఎనిమిది సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తున్నాము. జిల్లా రాజకీయ మహాసభ జరిగినపుడు కూడా అపుడు ముఖ్యమంత్రిగా వున్న సంజీవయ్య గారితో మనవిచేసుకున్నాము. వారు హామీ కూడా ఇచ్చిఉండిరి, సర్వేచేయడంలో నే సంవత్సరాలు అవుతున్నాయి ఒక ప్రాజెక్టుకు సంబంధించి ఆశాఖకు సంబంధించిన ఆఫీసుకుపోయి అడిగితే ఫైలులేదు అన్నారు. మాదురదృష్ట వశాతు ఆఫీసులకు వెళ్లి పైరవీలు చేసుకోడం తప్పలేదు. పైరవీలు చేసుకోవాలన్నా అవి ఏరకంగా చేసుకోవాలో తెలియడం లేదు. బి. రామకృష్ణరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఏదైనా శాసనసభ్యులు విచారించు కోవలసి వస్తే నేరుగా శాసనసభకో పార్టీనాయకుడికో, ప్రభుత్వం వారికో, తెలిపితే వారే చూస్తారు; నేరుగా ఆఫీసులకు వెళ్లివిచారించ వద్దని అన్నారు. అది సవ్యంగానే ఉంది, ఇపుడు మాత్రం అట్లా జరిగేటట్లు లేదు. చప్రాసీ మొదలుకొని సెక్రటరీవరకు పైరవీచేయడం తప్పడం లేదు. చేసినా ఎన్ని సంవత్సరాలకు బైటపడుతుందో చెప్పడంకష్టం. ఈ విమర్శ ప్రతిపక్షం నుంచి స్వంతంత్రుల నుంచే కాక అందరినుండి వస్తోంది, దానిని గురించి ప్రభుత్వం కొంత ఆలోచించాలి, ప్రజల బాగు కొరకు రాష్ట్ర క్షేమం కొరకు స్కీములు తయారు చేసి మంజూరుచేసి సక్రమంగా పరిపాలన చేయించవలసిన బాధ్యత ఉన్నప్పటికీ, క్రిందఉన్న ఉద్యోగులు ఎందుకు పాటించడం లేదో దృష్టిలో ఉంచుకుని కఠినమైన చర్యతీసుకుంటే ఈ విమర్శలు నుంచి బైట పడడానికి వీలుఅవుతుందని మనవి చేస్తున్నాను. జాగీరులు బాగాలేవని జాగీరుదారులను రద్దుచేసారు. అనాదిగా ఉండే ఆచారాల ప్రకారం 90 సంవత్సరాల నుంచి ఉంటున్న జాగీరు బకాయిలు మాత్రం రద్దుకాలేదు. 14 సంవత్సరాలు క్రితం జాగీరులు రద్దు అయిపోయాయి, తరతరాలనుంచి వస్తున్న బకాయిలు, దశరా, పొట్టేళ్ళు చెప్పుల మామూళ్ళు మొదలైనవి అన్నింటిని లాండ్ రివెన్యూ బకాయిలు క్రింద చూపెడుతున్నారు, ఇటువంటి బకాయిల రద్దుగురించి వెనుక ప్రయత్నం చేస్తే అప్పటి రివెన్యూ మంత్రిగారు స్టేఆర్డర్లు ఇచ్చి త్వరలో రద్దు చేస్తామని అన్నారు.

కాలం గడచిపోయింది, జాగీరు ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. ఎన్నో లక్షలు, కోట్ల రూపాయిలను సబ్సిడీలుగా పేదరైతాంగానికి ఇస్తున్నారు. అన్యాయమైన ఈ బకాయిలను రద్దుచేయాలని కోరుతున్నాను. లోటు బడ్జెటు ఎట్లాగు ఉన్నదే, అందులో 5, 6 కోట్ల రూపాయిలు గ్రాంట్లుక్రింద పెడుతున్నారు. అందులో ఏకొంచెమో తగ్గినంతమాత్రంచేత నష్టంలేదు. జాగీరుప్రజలు మూడు అంతస్థుల ప్రభుత్వంక్రింద నలిగిపోయారు. వారి దుస్థితిని గమనించి ఆ బకాయి లను రద్దు చేయాలని రద్దుచేసేవరకు స్టేఆర్డర్లు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. మా గ్రామానికి ఎక్కడ త్రవ్వినా ఉప్పునీరే పడుతోంది. దాదాపు 10 వేలమంది ఉన్న కొల్లాపూరులో మైలు దూరానికి ఒక మంచినీటి బావి ఉంది. రాజాగారు ఉన్నపుడు ఏదో ఒకరకంగా సౌకర్యం చేస్తూండిరి. ఇపుడు వారి రాజ్యం పోయింది. ప్రభుత్వం 12 వేల రూపాయిల ఖర్చుతో ఏదో స్కీము మంజూరు చేసారు. కాని అది ఎక్కడ ఉన్నదో తెలియడంలేదు. అక్కడ నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. ప్రజలు బాధపడుతున్నారు. ఆ గ్రామం దుస్థితిని గాంచి తప్పకుండా ఈ సంవత్సరం బడ్జెటులో అక్కడ మంచినీరు సప్లై చేయించడానికి మంత్రిగారు పూనుకుంటారని ప్రార్థిస్తున్నాను. పోయిన సంవత్సరం కరువు పనులకై కలెక్టరుగారికి ఆదేశాలు ఇవ్వడం, కొల్లాపూర్ తహసీల్దారుగారికి కొన్ని అధికారాలు ఇవ్వడం జరిగింది. ఆ ప్రకారంగా కొన్ని కుంటలు, చెరువులు మరమ్మతు చేశారు. మార్చి నెలలో బిల్లులుకూడా దాఖలు అయినాయి. ఏ లోపంవల్లనో డబ్బు మాత్రం ముట్టలేదు. ప్రయత్నంచేసి కనుక్కుంటే lapse అయిపోయాయని చెప్పారు. పేదప్రజలు కష్టపడి చేసినదానికి ప్రభుత్వం డబ్బు యివ్వకపోతే ప్రభుత్వం ఎంత అపకీర్తిపాలు కావలసివస్తుందో ఆలోచించాలి. కనుక ఈ విషయంలో చర్యతీసుకుని తప్పకుండా డబ్బు ఇప్పించే ఏర్పాటుచేస్తారని ప్రార్థిస్తున్నాను. జాగీరు గ్రామాల సర్వేజరిగి 8 సంవత్సరాలైనది. ఇంతవరకు సెటిల్మెంటు కాలేదు. ఎందుకు ఇలా జరుగుతోంది అంటే ఈ సర్వే రద్దు అయిపోతుంది; ఇది బొంబాయి పద్ధతిలో చేసాము; మద్రాసు పద్ధతిలో మరల సర్వే అవుతుంది; అంతవరకు ఆగి ఉండాలి అన్నారు. మరొకసారి అడిగితే మేము చేసేది అయినది, మంత్రిగారే మంజూరు చేయాలన్నారు. ఈ రకంగా పది సంవత్సరాల వరకు సెటిల్మెంటు కాకపోతే చాలా అవస్థలున్నాయి. గ్రామంలోవచ్చే భూమి వివాదాలకు ఆయా భూమి నంబర్లు కావాలంటే సరియైన నంబర్లు దొరుకవు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మంత్రిగారు ఈ విష యంలో శ్రద్ధ తీసుకుని వెంటనే సెటిల్మెంటు చేయాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ జి. అప్పన్న (సోంపేట) :— అధ్యక్షా, Vote on account (బడ్జెటు) ను గౌరవ నీయులైన మంత్రిగారు ఇది తొందర తొందరగా తయారు చేసుకోవలసి ఉండడం వల్ల పరిస్థితులన్నీ పూర్తిగా అవగాహన చేసి సరియైన బడ్జెటు తయారు చేయడానికి అవకాశం లేకపోయిందన్న భావం మొదటిలోనే ప్రకటించి యున్నారు. ఏమయినప్పటికీ కనీసం 61-62 కంటె 62-63 లో మనం కాస్త ముందుకు పోవడానికి ప్రయత్నిస్తున్నాం అన్న భావాన్నయినా సభ్యులుగాని మన ప్రజానీకంగాని పొందడానికి మాత్రం ఆస్కారం లేకుండా చేయడం చాల విచార కరమైన విషయం. ఎంత ఆందోళన ఉన్నప్పటికీ బడ్జెటు తయారు చేయడానికి

ప్రతిసారి ప్రతి పంచవర్ష ప్రణాళికలో ఒక ఏడాదికంటె ఒక ఏడాది మనం ముందుకు పోవాలనే ఆలోచనతో ప్రణాళికలు తయారు చేశామంటూనే మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రథమ ఘట్టంలో Vote on account అని మనం డిఫెన్సుగా చెప్పుకోవలసి వచ్చినప్పటికీ యీ బడ్జెటు ఫిగర్సు చూస్తే ఏ మాత్రం ముందు చూపులేదని తప్పనిసరిగా ప్రతివారు భావించడానికి ఆస్కారం అవుతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా Backward classes గురించి ప్రభుత్వం ఏదో చేయవలసి ఉన్నది కాబట్టి. చేస్తున్నాం అనే ధోరణి తప్ప నిజంగా వెనుకబడిన తరగతుల సమస్యలను మనస్ఫూర్తిగా ఆలోచించి యింతవరకు ఏమిచేశాము, యిక ఏమి చేయాలి అనేది సుహృద్భావముతో పరిశీలన జరగలేదని చెప్పక తప్పదు. వారి ఫిగర్సు 1961-62 లో గాని 1962-63 కి గాని స్కాలర్షిప్పులలోను మరి యే యితర ameliorative measures క్రింద గాని ప్రభుత్వం యిదివరకున్న అంకెలను యథాతథంగా వేసుకుని వెళ్లిపోవడం జరిగింది. 1961 వ సంవత్సరంలో కోస్తా జిల్లాలలోని తెలగాలు, కాపులు అనేవారిని, రాయలసీమలో సెట్టి బలిజలు అనే వారిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేరుస్తూ ఒక జి. ఓ. ప్రకటించారు. తద్వారా వారి జనాభా కనీసం 12 % పెరిగిందనే విషయంలో ప్రభుత్వం అభ్యంతరం పెట్టదని నా విశ్వాసం. ఆ విధముగా వెనుకబడిన తరగతుల సంఖ్య ఒక ప్రక్క పెరుగుతున్నది, వారికి యిస్తున్న సహాయం గాని చేస్తున్న సదుపాయాలు గాని ఆ ప్రాప్తికి proportionate గా అభివృద్ధి చేయవలసిన కర్తవ్యం ప్రభుత్వానికి ఉందన్న ఆలోచన వారు చేయలేదని యీ బడ్జెటు స్పష్టపరుస్తున్నది. అధ్యక్షా, తమకు తెలిసిన విషయమే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్ ఉండడం న్యాయమని అంగీకరిస్తూ ఒక జి. ఓ. జారీచేసినది. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ జనాభాలో 17 % హరిజనులు, గిరిజనులు ఉన్నారు, 38 % వెనుకబడిన తరగతులు ఉన్నారు. అందువల్ల వారికి ఏర్పాటు చేసిన రిజర్వేషన్ స్థానాలనుకూడా 16 % నుంచి 17 % కి పెంచుతూ 25 % నుండి 38 % కి పెంచుతూ ప్రత్యేకమైన జి. ఓ. ను జారీ చేసిన సంగతి తెలిసినదే, జి. ఓ. ను జారీ చేసినతరువాత కోస్తా ప్రాంతంలో ఉన్న తెలగాలు, కాపులను రాయలసీమలో సెట్టి బలిజలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చారు. ఆ సూత్రంపైన తిరిగి రిజర్వేషనును కనీసం 50 % అయినా పెంచడం ధర్మం. ప్రభుత్వం దానిని గమనించి చర్య తీసుకోకపోవడం చాల అన్యాయం. దానికి తగిన చర్య తప్పకుండా తీసుకోవాలి, అదే ప్రాప్తికి స్కాలర్షిప్పుల విషయంలోను తదితర ameliorative measures గురించి యిస్తున్న అలాట్మెంటుకూడా యిప్పుడు vote on account అనే డిఫెన్సుకి హైకోర్టుకి వెళ్లినా అప్పీలు లేని వాదన కాబట్టి కనీసం జూన్‌లో తేబోయే బడ్జెటులోనైనా యిది ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని దానికి తగిన అవకాశాలు కల్పిస్తారని ఆశిస్తున్నాను. వెనుకబడిన తరగతుల వారికి అందరికీ స్కాలర్షిప్పులు యివ్వడం లేదన్నమాట తెలిసినదే. Poverty certificate ఉండి, 45 % మార్కులు తెచ్చుకొన్నవారికే స్కాలర్షిప్పులకు ఎలిజిబిలిటీ ఉందని ప్రభుత్వం ఒక పాలసీని అనుసరిస్తున్నది. ఎలిజిబిలిటీ ఉన్నదరఖాస్తుదారులందరికీ స్కాలర్షిప్పులు అందడం లేదు. క్రిందటి 1961-62 లోనే ఆర్థిక మంత్రిగారి దృష్టికి అప్పటి ముఖ్యమంత్రి

గారి దృష్టికి స్కాలర్షిప్పుల విషయంలో తగినంత అలాట్మెంటులేక వారందరూ యిబ్బందిపడుతున్నారనీ కనీసం 20 లక్షలయినా స్కాలర్షిప్పులు యివ్వవలసినదని వెనుకబడిన తరగతుల సంఘం కోరడం, ప్రభుత్వం ఆలోచించి 12 లక్షలే శాంక్షను చేసినదని తెలుస్తున్నది. ప్రస్తుతం పరిశీలిస్తే హరిజనులు గిరిజనులు ఎలిజిబిలిటీ ఉన్నవారి దరఖాస్తులు 600 డబ్బులేక స్కాలర్షిప్పులు యివ్వబడకుండా సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో మూలబడి ఉన్నాయి. ఎలిజిబిలిటీ ఉన్న వెనుకబడిన తరగతులవారి దరఖాస్తులు 1500 మూలపడి ఉన్నాయి. ప్లానింగులో అట్ట అడుగునపడి ఉన్న వారిని సరాసరి స్వర్గంలోకి తీసుకు వెళతామని చెబుతారు, కాని పరీక్షలు పాసవుతూ చదువుకుందామనే అభిలాషతో కృషి చేస్తున్న వారికి సహకారం ప్రభుత్వం నుంచి లభించక పోవడం జరుగుతుంది. అందువల్ల అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారిని సభా నాయకులను తమ ద్వారా ప్రార్థించేది ఏమంటే దీనిలో ఎన్క్వయిరీ, రిపోర్టు కాల్ ఫర్ అనే ప్రొసీజరు పెట్టకుండా, యివ్వాళ 28 వ తేదీ — 31 వ తేదీ వస్తోంది. కనుక వెంటనే దయచేసి Concerned Minister ను శక్రటరీస్ను పిలిపించి, డైరక్టరును పిలిపించి న్యాయంగా అర్హత ఉన్న స్టూడెంట్సు, ఇంకా స్కాలర్షిప్పులు యివ్వవలసిన వారు ఎంత మంది ఉన్నారో రిపోర్టు తీసుకుని విచారించి రేపు సాయంత్రంలోగా గ్రాంట్సు యివ్వకపోతే 1500 మంది అర్హతలున్న వెనుకబడిన తరగతుల విద్యార్థులందరికి విద్య సర్వనాశనం కావడం భవిష్యత్తు లేకుండా పోవడం జరుగుతుందని 600 హరిజనుల గిరిజనుల దరఖాస్తులు మూలపడి ఉన్నాయనీ ప్రభుత్వ దృష్టికి తమ ద్వారా తీసుకు రాదలచాను. ఈ విషయంలో ప్రభుత్వం తప్పకుండా తగిన చర్య తీసుకుంటుందని ఆశిస్తున్నాను. Backward Classes విషయంలో వారి చదువులగురించి కొద్ది స్కాలర్షిప్పులు యిస్తున్నాం బాధ్యత తీరిపోతుందనే ధోరణిలో కాకుండా గ్రామాలలో వెనుకబడిన తరగతులకు హరిజనులకు ఇండ్ల స్థలాలు యిస్తున్నాం అంటున్నారు. అనేక చోట్ల—సోంపేటలో జలంధర కోట దగ్గర సైటు యిచ్చి రెండేళ్లయినది హరిజనులు డబ్బు లేక ఆ సైటును ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. బస్తీలో మధ్య తరగతి ఆదాయం ఉన్నవారికి లో ఇన్కం, మిడిల్ ఇన్కం, హయ్యర్ ఇన్కం గ్రూపులు క్రింద కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీని ఏర్పాటు చేసి కోట్ల కొలది రూపాయలు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటుల క్రింద, రుణాల క్రింద యిచ్చి సహకరిస్తున్నవి, అదే విధమైన ప్రణాళిక గ్రామాలలో హరిజనులు వెనుకబడిన తరగతులవారికి వేయండి. వారు తిరిగి ఎట్లా అప్పు తీరుస్తారని ప్రశ్న వేయవచ్చు. కట్టబోయే ఇల్లే Security అని మనవి చేస్తున్నాను. ఏ ఇల్లు కట్టించడానికి స్కీము వేస్తున్నారో దాని లైఫ్ నిర్ణయించి అన్ని ఏండ్లలో తీర్చుకునేటట్లు స్కీమువేసి ఆరోగ్యంగా వారు ఉండేటట్లు చేయాలి. ఆరోగ్యంగా ఉండాలని ఉపన్యాసము చేసి చక్కని ఫోటోలు ఎగ్జిబిషను చూపించి ఆరోగ్యం అభివృద్ధి జరిగిందని అంకెలు ఫోటోలు చూపిస్తే చాలదు. గ్రామాలలో ఆరోగ్యంగా ఉండడానికి మంచినీటి వసతి యింతవరకు లేదు. శుభ్రమయినగాలి వెలుతురు వచ్చే యిళ్లు కట్టించి యివ్వలేని దౌర్భాగ్య స్థితిలో ప్లానింగు సాగుతున్నది. ఒక ప్రక్కన విద్యాభివృద్ధికి కృషి

చేస్తున్నాం అంటూ టెక్నికలుగా కంపల్సరీ ఎలిమెంటరీ ఎడ్యుకేషను అమలుజరిపాం 1961-1962 లో కాన్స్టిట్యూషనులోని ఆర్టికల్సును శాటిస్ఫై చేశామని చెప్పుకోడానికి శాసన సభలో ప్రకటన వచ్చింది. కాని గ్రామాలలో ఎంత మందికి పశువులు నివసించడానికి వీలయిన పాఠశాలలైనా ఉన్నాయి ? ఎంత మందికి బల్లలున్నాయి ? పలకలున్నాయి ? ఒక చోట సింగిల్ టీచరు స్కూలు పెట్టామని డిక్లేరు చేస్తే అక్కడ సింగిల్ లేదు టీచర్ లేదు మనుష్యులు లేరు, మాయ అయిపోతున్నాయి. ఈరోజున మన జనాభాలో 20 కోట్ల మంది పిల్లలున్నారు. ఈ 20 కోట్లలోను 10 కోట్ల మంది చదువుకొనేవారు వున్నారు. మూడవ ప్రణాళికలో compulsory education ను అమలులో పెట్టాలంటే ఎంతమంది టీచర్సుకావాలి? ప్లానింగు మనదేశములో పరుగెత్తుకొని పోతూవుంది. లచ్చాపాత్రుడుగారు చెప్పినట్లుగా irrigation projects కు ప్రారంభోత్సవములు జరుగుతున్నవి. సమితులకు ప్రారంభోత్సవములు అవుతున్నవి. ప్రారంభోత్సవము అయినతరువాత recruitment for training తయారవుతూ వుంది. అంటే గుఱ్ఱము ముందు పరుగెత్తుతూవుంటే బండి వెనుక తయారవుతున్న పద్ధతిలో మన ప్లానింగు సాగిపోతున్నది. Technical personnel ను ముందు తయారుచేసుకొందామనే ఆలోచనలేదు. ఈనాడు ప్రాథమిక విద్యావిధానములో ప్రభుత్వము అవలంబిస్తున్న పద్ధతి చాల ఘోరముగా వున్నది. రిజిష్టర్సు చూసి ఇంతమంది పిల్లలు చదువుకొన్నారని సంతకం పెట్టి ఇనస్పెక్టర్సు రావలసినదే కాని మరొకటి కాదు. High School standards, College standards చాల దిగజారిపోయినవని అందరు అంగీకరిస్తున్న విషయమే ప్రాథమిక విద్యగురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోకపోవడము శోచనీయము. మూడవ ప్రణాళికా కాలములో అయినా ప్రత్యేక శ్రద్ధతీసుకొని వెనుకబడిన జాతులపిల్లల విజ్ఞానాభివృద్ధికి దోహదము కల్పిస్తారని ఆశిస్తున్నాను. Prohibition గురించి పెద్దలయిన విశ్వనాథంగారు స్పష్టముగాచెప్పారు దేశములో జరుగుతున్న పరిస్థితులను, అనుభవాలను చెప్పారు. ఈనాడు ప్రతిపక్షములో వున్నారని చెప్పడం కాదు. లోకసభ స్పీకరు అనంతశయనం అయ్యంగారు గొప్ప కాంగ్రెసువాది. ఆయన చెప్పినమాటలు గవర్నరుగారి సందేశానికి అభినందన తీర్మానము సందర్భంలో చెప్పాను. ఆ మాటలను ప్రభుత్వమువారు గమనించి వుంటారని అనుకొంటాను. ఇది రాష్ట్రప్రభుత్వముయొక్క purview లో వున్న subject కాదని చెప్పవచ్చు. Recommend చేసే అధికారము వుంది. అనేక సమస్యలను recommend చేస్తున్నాము. మనము కావాలనుకుంటే ½ గంటలో Constitution లోని ఎన్నో సూత్రాలు మారిపోతున్నవి. అవి నీతికి, అరాచకానికి దారితీస్తూ, ప్రజారోగ్యాన్ని సర్వనాశనము చేస్తున్న ఈ prohibition వుందని చెప్పకొనడము సిగ్గుచేటు, ఆంథోనిరెడ్డిగారు కాంగ్రెసువాదిగా ఎంతవరకు చెప్పాలో అంతవరకు చెప్పి, వేలము వేయమని చెప్పారు. Prohibition విఫలమయినదని ప్రతివారు అంగీకరిస్తున్నదే. చేతకాదని చెప్పక ఎందుకు పనికిమాలిన ప్రతిష్టకోసము ప్రాకులాడుతున్నారో అర్థముకావడము లేదు. దీనివల్ల రోజురోజుకు అవినీతి పెరుగుతోందని, ప్రజలహిాత్తు దుబారా

అవుతోందని నెహ్రూగారి దృష్టికి తీసుకొనిరావలసిన అవసరము వున్నది. డిపార్టుమెంటువారు చేస్తున్న surprise-raids వల్ల ఎంతఖర్చు పెడుతున్నారు, దీనివల్ల ఏమిసాధిస్తున్నారు అనే విషయము పరిశీలిస్తే లెక్కలేకుండా ప్రజల తాలూకు సొత్తు కోట్లకొలది మామూళ్లు క్రింద, లంచాలక్రింద దుర్వినియోగమవుతున్నదని స్పష్టముగా తెలుస్తుంది. ఈనాడు prohibition Sub-Inspector గా వున్న ఆయనకు రాష్ట్రపతి ఉద్యోగము ఇస్తాము అంటే కూడ అక్కరలేదని అంటాడు. అంతకంటే ఎక్కువ గౌరవ మర్యాదలతో ఇక్కడ చలామణి అవుతున్న సంగతి అందరికి తెలిసివుండి కూడ దానిని సవరించుకోడానికి ప్రయత్నించకపోవడము శోచనీయము. పాత కాంగ్రెసు వాది అయిన బ్రహ్మయ్యగారు కౌన్సిలులో ఉపన్యాసము చేస్తూ నీరాలో నీరా లేదని గొప్ప సంగతి కనిపెట్టినట్లుగా చెప్పారు. ఈ విషయాలను అందరూ అంగీకరిస్తున్నదే. తెలంగాణాలో Prohibition అమలులో పెట్టే ఆలోచన లేదని మంత్రిగారు అంగీకరించినందుకు సంతోషము. Prohibition వున్నచోట ఏ విధముగా వున్నదో చూడవలసిన అవసరము వుంది. Tappers గురించి మనవి చేస్తున్నాననే దురభిప్రాయము పడవద్దని కోరుతున్నాను. గీత కార్మికులు S. S. L. C. వరకు చదువుకొన్నట్లయితే రోజుకు రు. 1,000 లు ఇస్తాము అన్నా చెట్టు ఎక్కడానికి అంగీకరించరు. మద్యము ఎన్నికలలో ఆక్సిజన్ గ్యాస్ లాగ పనిచేసిన సంగతి అందరికి తెలిసినదే. ప్రతి ఒక్కరు దీని వల్ల లాభమో, నష్టమో కొంత అనుభవించే వున్నారు. కాబట్టి ఈ prohibition గురించి ఆలోచించమని మనవి చేస్తున్నాను. Communal G. O. రద్దు అవుతోంది అనే వదంతులున్నాయి. ఎంతవరకు నిజమో తెలియదు. Files తెప్పిస్తున్నారని బజారులో, లాబీలలో, ఎక్కడపడితే అక్కడ చెప్పుకొంటున్నారు. అటువంటి ఆలోచనలు ఏమైనా వుంటే చాల తొందరపాటు అవుతుందని, ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తుందని మనవి చేస్తున్నాను. Communal G. O. కాదు. ఇది G. O. regarding Social justice అనే పదము దృష్టిలో పెట్టు కొంటే సరిపోతుంది. వెయ్యిన్నర ఉపన్యాసాలు వేదికమీద చెప్పవచ్చు. అట్టడుగున వున్నవారికి చేయూత ఇవ్వడమనే దానిని communal అనే పేరుపెట్టి చిందర వందర చేస్తాము అంటే చేయవచ్చు. వారికి మెజారిటీవుంది కాని పరిణామాలు తీవ్రముగా వుంటాయని మాత్రము హెచ్చరించదలచుకొన్నాను. ప్రభుత్వము తొందరపాటు పడదని నేను భావిస్తున్నాను. Communal G. O. will stand అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారికి నా ధన్యవాదాలు. వదంతులమీద మాట్లాడడము తప్పుఅంటే దిద్దుకోడానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు. కొంతమంది కాంగ్రెసు సభ్యులే శాసనమండలిలో తీవ్రముగా మాట్లాడివున్నారు. కాబట్టి ప్రత్యేకముగా చెప్పవలసి వస్తున్నది. ఎలక్షను విషయమై నేను చెప్పిన మాటలు గురించి మా పున్నయ్యగారు మా అంటే తప్పేమో- పున్నయ్యగారు చాల విపులముగా మాట్లాడివున్నారు. వారి మాటలకు సమాధానము చెప్పాలని ఏమాత్రము నాకు లేదు. ఒక్కటి మాత్రము ఆతృత పడుతున్నాను. ఈ మాటలద్వారా అయినా పున్నయ్యగారు మంత్రి అయితే అందరికంటె ముందు సంతోషించేవాణ్ణి నేను అవుతానని మనవి చేస్తున్నాను. ఈ ఎలక్షన్సులో

secrecy వుందని అనుకొంటే చాల పొరపాటు అని నా మనవి. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎలక్షన్ కమీషన్ ఉద్యోగులు పరిశీలించి కేంద్ర ఎలక్షన్ కమీషన్‌వారి దృష్టికి తీసుకొని రావలసిన అవసరము వున్నది. Instructions లో marking system గురించి స్పష్టముగా చెప్పారు. ఏ విధముగా బాలెట్ పేపరుమీద ముద్రవేయాలో ముందు అసిస్టెంట్సు ఓటరుకు చూపించి బూతులోకి పంపించమని అన్నారు. ఆ instructions విపరీతమైన దుర్వినియోగానికి దారి తీసింది. భవిష్యత్తులో అయినా- ఎవరు అధికారములో వుంటారు, ఎవరు ఉండరు అనేది విడిచిపెట్టండి. secrecy ని maintain చేయడానికి ప్రయత్నము చేయాలి. నేను ఎలక్షను కమీషనుకు వ్రాశాను. స్థానికులను పోలింగు బూతులలో అసిస్టెంట్సుగా వేయడము తప్పు. దానివల్ల ప్రమాదము వున్నది. ఒక తాలూకా వారిని ఇంకొక తాలూకాకు వేయండని ముందుగా హెచ్చరించాను. కాని ఎలక్షను కమీషన్ నా సలహాను పాటించలేదు ఎక్కడివారిని అక్కడే వేశారు. అందువల్ల వచ్చిన ఓటరు ఎవరికి వోటు ఇచ్చేవారు అనేది పోలింగు బూతులో వున్న ప్రతి అసిస్టెంటుకు తెలుసును. వారు ఎంత చెప్పినా వినరు అన్నవారికి బల్లమీద ముద్ర వేయండని చెప్పి పంపించారు. బల్లలమీద ముద్రలు చాల విపరీతముగా వున్నవి. కొద్దిగా సందేహముగా వున్నవారిని వలానాచోట ముద్రవేసి ఓటుకాగితం తెమ్మనమని చెప్పారు. ముద్ర వేశారా అంటే అమాయకులు ఓటు కాగితాలను విప్పి చూపించిన ఘటనలున్నవి. ఈ విధముగా నూటికి 90 పాళ్లు secrecy లేకుండా ఎన్నికలు జరిగాయి. టీచర్సులో కాస్తో కూస్తో ఒక రాజకీయ సిద్ధాంతానికి కట్టుబడి వున్నవారు లేరని అనను. అటువంటి వారికి ఎవరెన్నిచెప్పినా వారు మారరు. ఏ పార్టీకి సంబంధించి కాని ఉద్యోగస్థులు తమ అధికారులను తృప్తిపరచటానికి అనేక విధముల ప్రయత్నించారు. ఓటర్‌కు ముద్రవేసే విధానం చూపండి అని వారికిచెప్పి అధికారమును దుర్వినియోగం చేశారని చెప్పటానికి ఎలాంటిసందేహం లేదు. దీనిని అందరు అంగీకరిస్తారని నా నమ్మకం. ఇటువంటి పరిస్థితులు వచ్చే ఎన్నికల నాటికైనా రాకుండ తగిన జాగ్రత్త తీసుకోవాలి. దానికి తగిన బందోబస్తు చేయాలని మనవి చేస్తున్నాను. ఈ నాడు మార్చి 28 వ తేది. స్కాలర్ షిప్స్‌కు అర్హుడు అయిన విద్యార్థికి 60-61 లో వున్న దానిని 61-62 లో రిన్యూ చేయించటానికి మార్చి 28 వరకు పడుతున్నదంటే ప్రభుత్వవిధానం ఎలా వున్నదో తెలుస్తుంది. నాకు రెన్యూ వస్తుందని ఎంత కాలం విద్యార్థి అప్పులు చేసుకొని బాధలు పడుతూ పరీక్షకు తయారు అవుతూవుంటాడు? రిన్యూచేసే వ్యవహారం అంతా ఆగస్టులోగా ఎందుకు పూర్తికాదు ? ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ వహించి అక్టోబరు 30 తేదీలోగా స్కాలర్‌షిప్స్‌కు అర్హులైన వారికి అవి అందేటట్లు చేయాలి. అక్టోబరులోగా చేయటానికి ప్రభుత్వానికేదైనా ఇబ్బందులు వుంటే కనీసం డిసెంబరు నెలాఖరులోపునైనా ఇవ్వాలి తప్ప అంతకంటే ఆలస్యం ఎట్టి సమయంలోనూ చేయకూడదని మనవి చేస్తున్నాను. దానిని ప్రభుత్వం వెంటనే అమలులో పెట్టాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు బడ్జెటును ఓట్ ఆన్ ఎక్కౌంట్ గా ప్రవేశపెట్టటం జరిగింది. ఆర్థిక మంత్రిగారు క్రొత్త కాబినెట్ యొక్క విధానమును పరిశీలన చేసి, చర్చించి దీనిని ప్రవేశపెట్టలేదని చెప్పారు. అయితే ఇది పాత కాబినెట్ యొక్క విధానం ప్రకారం వుండి వుంటుంది. పాత కాబినెట్ లో వున్న ఆర్థికమంత్రిగారే క్రొత్త మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా వున్నారు కనుక బహుశా వారి విధానాలే దీనిలో వున్నాయనుకొంటున్నాను. ఇది క్రొత్త బడ్జెటు కాదు కనుక మంత్రివర్గం దీనిని చర్చించి పునరాలోచిస్తుందని దీనిలో తెలియ చేశారు. కనుక మేముచేసే విమర్శలను దృష్టిలో పెట్టుకొని వాటికి అనుగుణ్యంగా తమ విధానాన్ని మార్చుకొంటారని ఆశిస్తున్నాను. ఈ బడ్జెటులో సప్లయి చేసిన అంకెలు చూస్తే ఒక విషయం స్పష్టపడుతున్నది. రెవెన్యూ క్రింద ఇచ్చిన అంకెలు చూస్తే బడ్జెటు ఎస్టిమేట్స్ కంటె రివైజ్డ్ ఎస్టిమేట్స్ చాల ఎక్కువగా వున్నాయి. బడ్జెటు ఎస్టిమేట్స్ 73 కోట్ల రూపాయలు వుంటె రివైజ్డ్ ఎస్టిమేట్స్ లో 75 కోట్ల పైచిల్లర అని ఫైనాన్షియల్ మెమొరాండంలో యిచ్చారు. అవి 79 కోట్ల వరకూ పెరిగే అవకాశం వున్నట్లు తెలుస్తున్నది. అంటే దాదాపు 6 కోట్ల వ్యత్యాసం కన్పిస్తున్నది. ఇక పన్నులు ఎక్కువ వేయాలనే విధానాన్ని కూడ మంత్రిగారు సూచించారు. నాలుగు సంవత్సరాలలో 45 కోట్ల రూపాయల వరకూ వసూలు కావాలనుకొంటే సంవత్సరానికి దాదాపు పదకొండు, పన్నెండు కోట్లు వసూలు కావలసివుంది. అయినా ప్రభుత్వం ఫిగర్ సరిగా ఇవ్వకుండా మభ్యపెట్టటంసరి కాదని మనవిచేస్తున్నాను. రావలసిన డబ్బు సక్రమంగా వసూలుచేస్తే ఆదాయం పెరగటానికి అవకాశం వుందని కొందరు గౌరవసభ్యులు చెప్పిన మాట వాస్తవం. అధికారాన్ని చేబట్టినవెంటనే ఏవిధంగా పన్నులు వేయాలనే ఆలోచన పెట్టుకొనే దానికంటె లీకేజస్ ఏవిధంగా ఎక్కడెక్కడ వున్నాయి, వాటిని ఎలాప్లక్ చేయాలని ఆలోచిస్తే చాలా మంచిదని మనవి చేస్తున్నాను. 1961–62 లో తయారుచేసిన బడ్జెటు ఎస్టిమేట్స్ కు, రివైజ్డ్ ఎస్టిమేట్స్ కు కన్పిస్తున్న 6 కోట్ల రూపాయల తేడాను సంపాదించటానికి వున్న వాటిని కట్టుదిట్టంచేసి ఇండివిడ్యువల్ కన్ సరన్స్ లో పెట్టిన పెట్టుబడి నుండి ఎంతెంత రావటానికి వీలుంటుందో పరిశీలనచేసి ప్రయత్నిస్తే వెంటనే పన్నులు వేసే కార్యక్రమమును తీసుకోవలసిన అవసరం లేదని నా అభిప్రాయం. నిజంగా మన కాపిటల్ ఎక్స్ పెండిచర్ తగ్గిపోతున్నదంటే దానికి అందరం బాధ పడాలి. కాపిటల్ ఎక్స్ పెండిచర్ 1961–62 ఎలాట్ చేసింది ఎందువల్ల ఖర్చు పెట్టలేక పోయామో ఆలోచించుకోవలసివుంది. అది కూడా మామూలు విషయాలలో కాదు. ఎలక్ట్రిసిటి అండ్ పవర్ లో తగ్గింది. ఇర్రిగేషన్ లో తగ్గింది. అవి ప్రజా జీవనానికి చాలా ముఖ్యమైనవి. ఏ ఏ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలనుకొంటున్నామో, వేటి వేటి ద్వారా విద్యుచ్ఛక్తి లభించాలని తహ తహ లాడుతున్నామో వాటికి పెట్టవలసిన కాపిటల్ ఎక్స్ పెండిచర్ పడిపోతున్నదంటే దానికి కారణం ఏమిటో పరిశీలించవలసివుంది. కేవలం కాపిటల్ ఎక్స్ పెండిచర్ పడిపోవటం మాత్రమే కాదు. 62–63 లో ఇచ్చిన ఎలాట్ మెంట్ కూడా తగ్గించారు. పరిశ్రమలు ఎక్కువ కావాలనుకొన్నప్పుడు విద్యుచ్ఛక్తి ఎక్కువ

అవసర మవుతుంది. ఇవన్నీ దృష్టిలో వున్నప్పటికి ఇచ్చిన ఎలాట్ మెంట్ తగ్గుతున్నది. భారత ప్రభుత్వం ఇర్రిగేషన్‌కు కాపిటల్ ఎక్స్‌పెండిచర్ పది పర్సెంటు ఎక్కువ చేశారు. మనం తగ్గించటం జరిగింది. అదేవిధంగా పవర్ కు తగ్గించటం జరిగింది. ఆ ఫిగర్స్‌ను పరిశీలించాలని కోరుతున్నాను. ఇక, ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ విషయం చూస్తే మనకిచ్చిన ఎలాట్ మెంట్ రెండుకోట్ల అరవై ఎనిమిది లక్షలకు తగ్గిపోయింది. అంటే మనకు ఇండస్ట్రీస్ ఏమీ రాలేదని ఖచ్చితంగా తెలిపోయింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా మనకు అన్యాయం చేస్తున్నది. అదేవిధంగా ఇర్రిగేషన్‌లో 20 లక్షలు తగ్గింది. విద్యుచ్ఛక్తి స్కీములకు ఒక కోటి ఏభై లక్షల రూపాయలు తగ్గింది. విద్యుచ్ఛక్తి తగ్గటానికి కారణాలు ఏమిటో ముందు తెలియచేస్తాను. నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ బట్టి కొత్తగూడం, రామగుండంలకు ఇచ్చిన ఎలాట్ మెంట్స్ తగ్గిపోయాయని తెలుస్తున్నది. అక్కడకు కావలసిన టర్బన్స్ కొనవలసివుంది. అవికొని థర్మల్ స్కీమ్సును డెవలప్ చేయవలసివుంది. థర్మల్ స్కీమ్సును డెవలప్ స్తే చాలా ఎక్కువ ఖర్చు అవుతుందనే వాదన వుంది. విద్యుచ్ఛక్తి లేకపోతే మనకు పెద్ద పరిశ్రమలు, కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం వుండదు. కొత్తగూడెం రామగుండంలో థర్మల్ స్కీమ్సు పూర్తిచేయటానికి పూనుకోవాలి. టర్బన్స్ తెచ్చుకొంటే ఆరు నెలలలోగా ఆ స్కీమ్సు పూర్తి కావటానికి చాలా అవకాశాలు వున్నాయని తెలుస్తున్నది. అందుకు ఎక్కువబ్బు ఖర్చు అవుతుందని కాకుండా ఆ రెండు ప్రదేశములలో థర్మల్ స్కీమ్సు ఎంతత్వరగా పూర్తిచేయిస్తే అంత మంచిదని మనవిచేస్తున్నాను. మనకు ఎలక్ట్రిసిటి కన్‌సమ్షన్ ఇరవై పర్సెంటుకు తగ్గించారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందనుకొంటాను. అటువంటప్పుడు కొత్తగా పరిశ్రమలను పెట్టదలచు కొన్నప్పుడు విద్యుచ్ఛక్తి సప్లయి ఎక్కడినుండి అవుతుంది? విద్యుచ్ఛక్తి చౌకగా సప్లయి కాకపోతే నిర్మాణానికి యింకా ఎక్కువ ఖర్చు అవుతుంది. వీటన్నింటిని మనం దృష్టిలో పెట్టుకోలేదు. విద్యుచ్ఛక్తిని చౌకగా సప్లయి చేయాలనేది దృష్టిలో పెట్టుకోలేదు. ఇర్రిగేషన్ ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసుకోవాలనేదానిని దృష్టిలో పెట్టుకోలేదు. అవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు మనకిచ్చిన ఎలాట్ మెంట్స్‌ను ఏ రకంగా మార్చాలన్నది ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. అందువల్ల Budget memorandum లో 128 పేజీలులో refer చేసుకోవలసిందని ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాము. Commercial undertakings కు Budget estimates 1,56 లక్షలు ఉంటె, 90 లక్షలు మాత్రం ఖర్చు చేయడం జరిగింది. మళ్ళీ Revised estimates లో 1, 76 లక్షలకు మార్చారు. Investment of shares in Commerial concerns తీసుకొంటె, 8, 82 లక్షలు చిల్లర Budget estimates వేస్తే, 123 లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. మళ్లీ ఈ రోజున 171 లక్షలు allot చేశారు. అంటె, Budget estimates లో 3,32 లక్షలు ఉంటె దానిని 171 లక్షలకు తగ్గించారు. అంటె, దాన్నిబట్టి, ఎక్కువగా ప్రోత్సహించ వలసినటువంటి ఈ పరిశ్రమలను తగ్గించడానికి ఆలోచించారన్నమాట. అనగా ఈ అయిదు సంవత్సరాలలో మనకు కొత్త పరిశ్రమలను వేటిని ప్రోత్సాహించే దానికి అవకాశంలేదని ప్రభుత్వము చెప్పదలుచుకొన్నదేమో నాకు బోధపడడం లేదు.

అదేవిధంగా capital expenditure లో, ఇందాక చెప్పినట్లు, Budget estimates లో 7,11 లక్షలు ఉంటె అది Revised estsmates లో 4,60 లక్షలు అయింది. మళ్ళీ 1962-63 లో, 4,37 లక్షలు మాత్రమే capital expenditure క్రింద పెట్టారు. Plan expenditure చూచినట్లయితే 27 కోట్లు చిల్లర Budget estimates లో ఉన్నది. అది revised estimates లో 26 కోట్లు అయిపోయింది. తరువాత 1962-63 లో అది 20 కోట్లు చిల్లర అయిపోయింది. మూడవ ప్రణాళికలో capital expenditure కు ఎక్కువఖర్చు పెడతామని చెబుతూ, దాన్ని ఏమైనా plan క్రింద ordinary క్రింద కూడా తగ్గించారంటె దానిఅర్థము ఏమిటి ? అయితే ఈ అయిదు సంవత్సరాలలో మన యొక్క అభివృద్ధి ఏమిఉండదన్న మాట. మూడవ పంచవర్ష ప్రణాళిక యొక్క మొదటి సంవత్సరంలోనే ఈ విధంగా తగ్గించి ఖర్చుపెట్టడానికి పూనుకుంటున్నారంటె అర్థం కావడంలేదు. ఈ రోజు మన irrigation projects కు గాని, electricity projects కు గాని, ఎంతడబ్బు ఇచ్చినా ఖర్చుపెట్టగలిగిన స్థితిలో ఉన్నాము. దేనికైనా ఖర్చు పెట్టడం లేదంటె, డబ్బు యివ్వకపోవడంవల్ల ఖర్చు పెట్టడంలేదు గాని, డబ్బు ఇచ్చినట్లయితే ఎంతైనాఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము అనేటటువంటిది మనకందరికి తెలుసును. అలాంటప్పుడు, ఈ సమయంలో ప్రభుత్వము capital expenditure ను తగ్గించడమనేది ఏవిధంగాను సవ్యంగా లేదని నేను అభిప్రాయ పడుతున్నాను. అదేరీతిగా, industrial development చూచినట్లయితే, దానికి 5,28 లక్షలు Budget estimate ఉంటె, Revised estimates లో అది 2,60 లక్షలకు తగ్గింది. మళ్లీ ఈవేళ Budget estimate లో, అంటె 62-63 లో చూచు కుంటె, 4 కోట్లు చిల్లర మాత్రమే దానికి ఇచ్చినారు. దానికి కూడా తగ్గించడం ప్రారంభమైంది. ఇతర States అన్నీ industrial development కు ఎక్కువ కేటాయించుకొంటూఉంటె మనమేమో తగ్గించడం జరుగుచున్నది. అదే విధంగా Capital out-lay on irrigation కు Budget estimate లో 4 కోట్లు చిల్లరఉంటె, Revised estimate లో అది 4,56 లక్షలు అయింది. మళ్ళీ ఇప్పుడు 1962-63 Budget estimate లో దానికి 3,20 లక్షలకు తగ్గించారు. అంటె 4,56 లక్షల నుంచి ఇప్పుడు 3,20 లక్షలకు తగ్గించారన్నమాట. తరువాత Capital outlay on Electricity కి 5,56 లక్షల నుంచి, 3,97 లక్షలకు తగ్గించడం జరిగింది. కనుక మనకు అత్యవసరమైనటువంటి వాటిమీద ఏవిధంగా కేటాయింపు తగ్గించబడు తున్నదో పరిశీలనచేసి తప్పకుండా తిరిగి ప్రవేశపెట్టేటటువంటి బడ్జెట్ లో అయినా సరే ఈ లోటును సవరించవలెనని నేను ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మొత్తంమీద ఈ 5 సంవత్సరాలలో మన యొక్క అభివృద్ధి ఏవిధంగా వున్నదని reviewచేసుకుంటె, ఏరంగములో కూడా సంతృప్తికంగా లేదని చెప్పితే ఆశ్చర్యపడనవసరంలేదు. ముఖ్యంగా electricity విషయంలో, ఈరోజు, మూడవ ప్రణాళిక చివరికి కూడా, 3,788 గ్రామాలు మాత్రమే electrify చేయ డానికి నిశ్చయించుకొన్నాము. రెండవ ప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి 2,880 గ్రామాలు మాత్రం electrify అయినాయి. అంటె ఈ అయిదు సంవత్సరాలలో మొత్తము ఒక వెయ్యి గ్రామాలకు మాత్రమే కొత్తగా electrify చేయదలచు కొన్నామన్నమాట. మొత్తం మీద చూస్తే ఏమాత్రం ambition అనేది ప్రభు

త్వానికి ఎక్కడకూడలేదు. మన పొరుగున ఉన్నటువంటి మద్రాసు రాష్ట్రము మూడవప్రణాళిక పూర్తి అయ్యేటప్పటికి, అన్ని గ్రామాలకు electricity supply చేయగలుగుతుంది. కాని, మనము ఏమో కేవలం 3,700 గ్రామాలకు మాత్రమే electricity supply చేయాలనే నిర్ణయానికి వచ్చామంటె, ఈ విషయాన్ని కొద్దిగా ఆలోచించుకోవలసిందిగా ప్రభుత్వానికి నేను విజ్ఞాప్తి చేస్తున్నాను. మొత్తంమీద రెండవ ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము పూర్తిగా విఫలం అయిందని చెబితే దాంట్లో ఏమీ ఆశ్చర్యంలేదు. తరువాత food production లో ఏవిధంగా వెనుకపడిపోతున్నామో కొంతమంది మిత్రులు ఇదివరకు కొన్ని అంకెలు కూడా తీసుకువచ్చారు. Land actually cultivated చూచినట్లయితే, రోజు రోజుకు ఎట్ల తగ్గిపోతున్నదో మనకు బోధపడుతుంది. మనము ఈ అయిదు సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి చాలా స్వల్పము. అసలు కొన్నింటిలో అభివృద్ధి లేదు. చాలా negligible అని చెప్పవచ్చును. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలలోని development చూస్తే, మనము ఎంత వెనుకబడి ఉన్నామో అనేది స్పష్టంగా కన్పడుతూంది. దీనిని ఎదుర్కొనవలసిన పరిస్థితి ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రధానంగా ఈ అయిదు సంవత్సరాలు క్లిష్టమైన సంవత్సరాలుగా ఉండబోతున్నాయని మన ప్రధాన మంత్రి గారు కూడా చెప్పారు. కాని దానిని మన ఆర్థిక మంత్రి గారు కేవలం పన్నులు వేయవలసిన విధంగానే అర్థం చేసుకొన్నారు. లేకపోతే వారు ఇప్పుడు ఏవైతే targets fix చేసుకొన్నారో, అవి, ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించినంతవరకు, ఏ మాత్రము క్లిష్టంగా లేవు. మూడు వేలు చిల్లర గ్రామాలను electrify చేయాలనుకొన్నది. ఇది ఒక పెద్ద సమస్య అంటారా ? అని నేను అడుగుతున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళిక వరకు రెండు వేల గ్రామాలకు మాత్రమే తీసుకుపోగలిగినారు. అందుచేత ఈ rate of development ఏ విధంగా కుంటుపడిపోతున్నదో అది ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ విషయం కొంత జాగ్రత్తగా పరిశీలించవలెనని కోరుతున్నాను. అంతేకాదు. నిన్న Council లో బ్రహ్మానందరెడ్డి గారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పుతూ ఇంకొక విషయం కూడా బయటపెట్టారు. మనం Matching grants ను ఉపయోగించుకోవడంలో విఫలం అయిపోయినాము, 28 కోట్లు,82 లక్షలు చిల్లర matching grantsమనకువస్తూఉంటే, దాంట్లో దాదాపు 22 కోట్లు మాత్రము మనము ఉపయోగించుకో గలిగాము. మిగిలింది ఉపయోగించుకో లేకపోయాము. కనీసం matching grants కూడా ఉపయోగించుకోలేకుండా పోతున్నాము. ఇంకొక విషయంకూడ ఉన్నది. Page 121 of the financial memorandum ను refer చేయమని కోరుతున్నాను. అక్కడ "Miscellaneous and unforeseen charges" అని ఒకటి ఉన్నది. దానికి 61,42,000 రూపాయలు బడ్జెటు ఎస్టిమేటు మిగలినవన్నీ, Capital expenditure, electricity మొదలైనవన్నీ కూడా దిగజారి పోయినాయి. Revised Estimate లో ఆ unforeseen expenditure క్రింద ఒక కోటి, 30 లక్షల వరకు ఖర్చు పెట్టగలిగారు. ఈ unforeseen expenditure ఏమిటి, ఇంత ఖర్చు ముందుగా ఏ విధంగా ఊహింపలేక పోయినారని నేను అదేమిటో చూశాను, దాంట్లో, page 123 లో ఈ విధంగా వ్రాయబడి ఉంది.

"*Miscellanous and unforeseen charges*:—This had record charges which cannot be booked under any other Head of Account e. g., (1) Charges in connection with State finances, (2) Rewards for the destruction of wild animals and reptiles which means human life, cattle or crop, (3) Compensation to Government servants for loss of property incurred in discharge of their duties, (4) Rewards for information relating to lost and stolen properties of Government or Rewards for saving life..."

దానిని ఈ విధంగా వ్రాసుకొని వచ్చారు. ఇది ఎంత ముఖ్యమైన విషయమో, దీనిని ఎంత పెంచారో ఆలోచించండి.. దీనిని 1962-63 Budget Estimate లో 3.28 లక్షలకు పెంచారు. ఈ రకమైనటువంటి లెక్కలు ఎట్లా తయారు చేశారో, ఎందుకు తయారుచేశారో నాకు అర్థం కావడంలేదు. ఇట్లాంటివన్నీ కొంచెము జాగ్రత్తగా పరిశీలించి, కనీసం ఈ మూడు కోట్లు అయినా తీసి ఏ irrigation కో, electricity కో ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుందేమో చూడవలసిందని కోరుతున్నాను. ఈ బడ్జెటు prepare చేయడంలో మళ్లీ తిరిగివచ్చిన సంజీవరెడ్డిగారికి ఏమి సంబంధం లేదంటే నాకు అర్థం అవుతుంది గాని, బ్రహ్మానందరెడ్డిగారు దీనితో తనకేమీ సంబంధం లేదని తన బాధ్యతను అంత తేలికగా విస్మరిస్తారని మాత్రం నేను అనను. అందువల్ల ఈ రకమైన బడ్జెటు ఒకటి తీసుకువచ్చి పెట్టి, ఈ అయిదు సంవత్సరాలలో development బ్రహ్మాండంగా చేయబోతున్నామని అంటె, నాకు ఈ అంకెలు అగపడుతూ ఉంటాయి ప్రతి నిమిషము కూడా.

మనయొక్క capital expenditure తగ్గిపోతోంది. ఆ ప్రకారమే జరిగితే మనం రాబోయే అయిదు సంవత్సరాలలో డెవలప్ అవుతామో, వెనక్కు పోతామో అనేది మూడవ క్లాసులో చదివే పిల్లవాడు కూడ తేలికగా సమాధానం చెప్పగలడు. దీనిని ప్రభుత్వం పరిశీలించి మార్చటానికి ప్రయత్నం చేయాలి లేకపోతే ముందు జనాభా చాల బాధపడుతుంది.

గవర్నమెంటు సర్వెంట్సు సమస్య ఉన్నది. సెంట్రల్ గవర్నమెంటు ధరలు విపరీతంగా పెరుగుతున్నవి కాబట్టి D. A. రివైజు చేయాలని సూచిస్తోంది. కాని ఇక్కడ ప్రభుత్వంలో బ్రహ్మానందరెడ్డిగారు, యీ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత యన్. జి. ఓలు భయపడు తున్నారు. Pay revision, D. A. revision ఉండదనే భీతి ఉన్నది. ఒకటి ఖచ్చితంగా కనబడుతోంది. బ్రహ్మానంద రెడ్డిగారి అధ్యక్షతన Pay Committee వచ్చినప్పుడు 1958 లో cost of living 360 point ఉన్నది, అది 1961 లో 441 points, యీనాడు 492 వరకు పెరిగింది. 1958 లో బ్రహ్మానందరెడ్డిగారు ఒక వాక్యం వ్రాయించారు. 360 Points stand-still గా ఉంటాయి, పెరగవు అని అపుడు వ్రాశారు. అది బ్రహ్మానందరెడ్డిగారు చదివినారో లేదో తెలియదు గాని ఆనాడున్న 360 points, యిప్పుడు 492 వరకు పెరిగింది. సెంట్రల్ గవర్నమెంటు, ప్రక్క రాష్ట్రాలు, కరువు భత్యం పెంచాలని చూస్తుంటే, మన ప్రభుత్వం వీటన్నింటికి డబ్బు ఎక్కడ నుంచి వస్తుందని అంటారు. అయితే మిగిలిన వాటన్నింటికి డబ్బు ఎక్కడ నుంచి వస్తోంది. మిగతా ప్రాజెక్టు ఏది చూసినా, అక్కడ

మిగతా material తో బాటు human labour లేదా? గవర్నమెంటు సర్వెంట్సు human labour ను contribute చేస్తున్నారా, లేదా? అటువంటప్పుడు డబ్బు ఎక్కడ నుంచి వస్తుందంటే ఎట్లా? ప్రభుత్వాన్ని అడిగితే—"మీ ఊళ్లో స్కూల్సు ఆపివేయ మంటారా? కృష్ణా బారేజ్ మొదలైన ప్రాజెక్ట్సు ఆపివేయ మంటారా? నాగార్జున సాగర్ ప్రాజెక్టు మానివేయ మంటారా?" అని అడ్డు ప్రశ్నలు వేస్తారు. ఆ దృక్పథం విడనాడాలి. ముఖ్యమంత్రిగారు N. G.Os Association లో మాట్లాడుతూ తాము దేశమంతా తిరిగి చూసి వచ్చామని, యిదివరకు సంజీవరెడ్డి కాదని, యిప్పుడు అనుభవం వచ్చిందని, దానిని సద్వినియోగం చేస్తామని చెప్పారు; ఆమాటమీద నిలబడతామన్నారు. మన దేశంలోని అధ్వాన్న పరిస్థితులు యింకొక రాష్ట్రంలో లేవు. వాటిని వెంటనే పరిష్కారం చేయవలసిన అవసరం ఉన్నది. ఈ మధ్య కాలములో ప్రమోషన్సు వాటిల్లో జరిగిన కుంభకోణం, అవినీతి గురించి ఏమని చెప్పాలో తెలియడం లేదు. ముఖ్యంగా క్రిందటి సంవత్సరం జరిగిన వ్యవహారాలు చూస్తే చాల అధ్వానంగా ఉన్నది. P. W. Department అందులో పేరు పొందింది. ప్రభుత్వం ఏమి చేస్తుందో చూడాలి. D. P. H. ఆఫీస్ లో ఒకాయన సూపరింటెండెంట్ చేస్తున్నాడు. ఆయనను U.D.C. చేసి జూనియర్ గా ఉన్నవారిని సూపరింటెండెంట్ చేశారు. ఎక్కువ సర్వీసు ఉన్న U.D.C. ఉంటే, ఆయన మీద రిమార్క్సు ఏమిలేవు, చక్కగా పనిచేస్తుంటే, ఆయనకు ప్రమోషన్ లేకుండ, యింకొకరికి—బంధుత్వం వల్లనో, ఏకారణమో చెప్పటం కష్టం—Junior most గా ఉన్నవారికి ప్రమోషన్ యివ్వటం, సీనియారిటీని గమనించకపోవటం జరుగుతోంది. లెజిస్లేచరు సెక్రెటేరియట్ తీసుకుంటే యిక్కడ ప్రమోషన్సే చాల తక్కువ ఉంటాయి. జనరల్ గా సెక్రెటేరియట్ లో ఉండేవారికి ఒక రూలు, లెజిస్లేచరు సెక్రెటేరియట్ లో ఉండే వారికి యింకొక రూలు ఎందుకు అప్లై చేయాలో నాకు తెలియదు. ఇక్కడ Assistant Secretary Posts ఉన్నవి. ఒకరు రిటైర్ కావడంతో ఒక పోస్టు ఉన్నది. ఇంకొక రెండు పోస్ట్సు create చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసరు పోస్టు ఒకటి అసిస్టెంటు సెక్రెటరీ పోస్టుకు సమానమయినది ఉన్నది. వీటికి బయటినుంచి తీసుకురావలసి ఎందుకు తహతహో తెలియుట లేదు. ఎవరికైనా వారు చుట్టాలు కావచ్చును, ఏమైనా కావచ్చును. సర్వీస్ లో 10, 20, 30 సంవత్సరాలు, U.D.C. గానో, సూపరింటెండెంట్ గానో ఉంటే, వారి మీద ఏ బంధువునో తీసుకువచ్చి నెత్తిమీద కూర్చోపెట్టి "నీవు మాత్రం ఫైల్సు పుచ్చుకొని అటూయిటూ పచార్లు చెయ్యి" అని చెబితే అతను ఏ విధంగా పని చేస్తాడో ఆలోచించుకోండి. ఈ పద్ధతి అంతరించాలి. లెజిస్లేచరు సెక్రెటేరియట్ నుంచి యిద్దరికి లోక్ సభకు ట్రైనింగుకు కూడ పంపారు. ఈ రకంగా ట్రైనింగుకు పంపి వారిని మరొక రకంగా ఉపయోగించుకోనటం లాంటివి అనేక సంఘటనలు ఉన్నవి. ఇక్కడ నుంచి లోకసభకు ట్రైనింగుకు పంపారు. వారికి qualifications ఉన్నవి. untowards remarks, adverse remarks ఏమీలేవు. కనీసం chance వచ్చినప్పుడైనా అది వారికి వచేట్లు చూడకపోతే, వారు ఏ విధంగా సంతృప్తి పడతారు? మన ఎదుట నిలబడి పనిచేసే వారికే యింత అన్యాయం జరుగుతుంటే, మిగిలిన చోట్ల ఎన్ని

అన్యాయాలు జరుగుతున్నవో చెప్పవలసిన అవసరం లేదు. Adverse remarks విపరీతంగా ఉంటే తప్ప, లేనిచో ప్రమోషన్సు సీనియారిటీ బట్టి యివ్వాలి. సీనియారిటీని పాటించకపోతే staff లో విపరీతమైన అసంతృప్తి వస్తుందని, దానికి తప్పకుండ rectify చేయాలని కోరుతున్నాను. ప్లానింగ్ డిపార్టుమెంటులో చూసినా కూడ అనేకం ఉన్నవి. రిటైర్ కావలసిన వారికి ప్రమోషన్సు యిచ్చి continue చేయటం మంత్రివర్గం పునః పరిశీలించి త్వరగా stop చేయాలని, staff కు న్యాయం కలిగేట్లు చేయాలని కోరుతున్నాను.

ఎలక్షన్సు ప్రచారం, ఆ భీభత్సంలోకి నేను పోదలచుకోలేదు. అయితే ప్రతిచోట వాగ్దానాలు జరిగాయి. మా ఏరియాలో నందిగామ దగ్గరనుంచి పొక్కునూరుకు రోడ్డు ఉన్నది. ఎలెక్షన్సు టైములో కొలతలు కొలిచారు. కాని ఆ పని అంతటితో ఆగిపోయింది. రోడ్డు వేయిస్తామని వాగ్దానాలు చేశారు. వారు కూడ మీ పార్టీ సభ్యులే. వారి గౌరవం కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. ప్రముఖ ఇంజనీర్సు కూడ వాగ్దానం చేశారు. అలాంటి వాగ్దానాలు కొన్నింటినైనా నెరవేర్చటానికి పూనుకోవలసిన అవసరం ఉన్నది. నందిగామా తాలూకా చాల వెనకపడిన తాలూకా. అక్కడ ఒక్క రోడ్డుకూడ డెవలప్ కాలేదు. కృష్ణా జిల్లా బోర్డులో కాకాని వెంకటరత్నం గారు అధ్యక్షులుగావుండి పునాది రాళ్లు వేసినవి ఉన్నవి. అవి ఏ ముహూర్తాన వేశారోగాని యిప్పటికీ అట్లాగే పడిఉన్నవి. పనులు ఆరంభంకాలేదు. అవి తీసేసి మళ్లీ మంచి ముహూర్తం చూసి పునాది రాయివేసి ఆ పనులు తొందరగా పూర్తి అయేట్లు చేయాలని కోరుతున్నాను. సంజీవరెడ్డిగారు P. W. D. మంత్రిగా ఉన్నప్పుడు 1954 లో మున్నేరు దగ్గర తూము, drainage channel శాంక్షన్ చేశారు. మళ్లీ వారు 1955 ఎలెక్షన్సులో వచ్చారు. తూము అట్లాగే ఉన్నది, దాని క్రింద కాలవ త్రవ్వారు. వాగ్దానం చేశారు. అన్ని పార్టీలు ఆందోళన చేశారు. ఆ పని ఆరంభించ లేదు. పోచంపల్లి వద్ద ఆనికట్ట ఉన్నది. షట్టర్సు పెంచితే ఆ ప్రాంతంలో ఎక్కువ భూమి సాగు చేయటానికి అవకాశం ఉంటుంది. అది యీ మంత్రి వర్గం దృష్టికి తెస్తున్నాను. ఆ వాగ్దానాలు నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. విల్లేజి ఆఫీసర్సు విషయమై, గ్రూపింగ్ సిస్టమువల్ల నష్టాలు కలుగుతున్నాయి. అవి అమలు జరపవలసిందిగా ప్రకటించాలి. దానివల్ల చాలమంది నిరుద్యోగులవు తారు. అసలే నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయలేక పోతున్నాం. వారి మీద expenditure సరైనదా, కాదా, అందరూ సక్రమంగా పని చేస్తున్నారా, లేదా, అంటే, ప్రభుత్వం పన్నులు ఎక్కువ వేయటమనేది చూస్తే వాటన్నిటినీ లంచాలు తీసుకోకుండ సక్రమంగా వసూలు చేస్తే వారిని తగ్గించాల్సిన అవసరం ఉండదు. అందువలన గ్రూపింగ్ సిస్టమ్ అమలు జరిపించాలని వెంటనే స్టేటు మెంటు యివ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

డిశంబరు ఆఖరుకు బంజరుభూముల పంపిణీ పూర్తికావాలని ప్రభుత్వం ప్రకటించి ఆవిధంగా ప్రకటించిన పెలరోజులలోనే, చాలా భూములు ప్రాజెక్టు ఏరియాక్రిందకు వస్తున్నాయి గనుక, వాటి పంపిణీ వెంటనే ఆపుదల చేయాలని మరోఉత్తరువు చేయటం జరిగింది. ప్రాజెక్టులక్రింద కాలవల ఎలైన్‌మెంట్ అంతా పూర్తి అయింది. ఆ కాలవ ఏ మూలనుండి పారుతుందో అక్కడున్న ఇంజనీర్లకు

తెలుసు. అయినప్పటికీ, ఆ బంజరు భూముల పంపిణీని ఆపుచేయమని ప్రభుత్వం ఉత్తరువు చేయటంలో ఉద్దేశ్యం ఏమిటని అడుగుతున్నాను. రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు పనిపాటా లేకుండా, కళ్లుమూసుకొని వేసిన ఉత్తరువా అది? ఆ ఉత్తరువు వల్ల హరిజనులకు, భూమిలేని పేదవారికి చాలా ద్రోహం జరిగిందని చెప్పక తప్పదు. ప్రభుత్వం వెంటనే ఆ ఉత్తరువును రద్దుచేసి, బంజరుభూములను భూమిలేని పేద హరిజనులకు పంపిణీ చేయటానికి ప్రయత్నం చేయాలి. గోదావరి షెట్టర్స్‌గురించి మిత్రులు వంకా సత్యనారాయణగారు తెల్పారు. ఆ షెట్టర్స్ కోసం గత సంవత్సరం లక్షా 20 వేలు ఖర్చు పెట్టిన తర్వాత, యీ సంవత్సరం ఒక దమ్మిడికూడ ఖర్చు పెట్టబడలేదు. బడ్జెట్‌లో టోకెన్‌గ్రాంట్‌గా 100 రు లు కూడ అందుకు కేటాయించలేదు. ఈ సంవత్సరం అందుకు ఒక దమ్మిడి కూడ ఖర్చు పెట్టకపోవటానికి కారణం ఏమిటని అడుగుతున్నాను. మెడికల్ కాలేజీకి విద్యార్థులను మెరిట్‌నుబట్టి, మార్కులను బట్టి సెలక్ట్ చేస్తున్నారని తెలుస్తున్నది. ఆ మార్కులు గ్రూపులోనా? ప్రతి సైన్సు సబ్‌జక్టులోనా? పరీక్ష అంతా ఒక తడవ పాసైనవారికా? లేక ఎన్ని తడవలు తప్పినా, ఆ ఒక్క గ్రూప్‌లో వచ్చిన మార్కులు దృష్టిలో పెట్టుకొని చేస్తారా? ఆ విషయంలో క్లారిఫికేషన్ లేదు. ఒకసారితప్పి, రెండవసారిప్యాసైన వారికికూడ, వారికి వీలుగా ఉన్నచోట్ల గ్రూపులో వచ్చిన మార్కులు మాత్రమే తీసుకుని సీటు ఇస్తున్నారన్నది తెలుస్తున్నది ఈ విషయంలో ఏదో ఒకరకమైన ఇతమిద్ధమైన పాలసీ ప్రభుత్వం ప్రకటించవలసిన అవసరం ఉన్నది. జిల్లా పరిషత్‌లకు అధికారాలెక్కువ ఇవ్వాలని కొందరు సభ్యులు చెప్పారు. ఖమ్మం జిల్లాలో టీచర్‌గా పనిచేస్తున్న షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌కు చెందిన ఒకరు జగ్గయ్యపేట నియోజకవర్గంనుండి పోటీచేయటానికి నామినేషన్ దాఖలుచేసి, తన రాజీనామాను ఖమ్మం పరిషత్‌కు పంపించినపుడు, ఆ నామినేషన్స్ స్క్రూటినీ అయ్యేంతవరకు కూడ అతని రాజీనామాను అంగీకరించడం జరగలేదు. అతని రాజీనామా అంగీకరించటానికి ఏమి ఇబ్బంది వచ్చిందో తెలియదు. ఆయన డిస్‌క్వాలిఫై అయితే, కాంగ్రెస్ కేండిడేట్ అనపోజ్డ్‌గా వస్తాడనే ఉద్దేశ్యంతో మీరు అతని రాజీనామా అంగీకరించక, చేయాలనే ఆలస్యం చేశారని మేము భావించటానికి ఎందుకు ఆస్కారం కలుగచేస్తున్నారు? జిల్లా పరిషత్‌లలో సెలక్షన్ కమిటీలున్నవి. ఉద్యోగాలు ఇచ్చే అధికారం నాన్ అఫిషియల్ కమిటీకివ్వటం చాలా పొరపాటు. ఆ ఎపాయింట్‌మెంట్ అధికారం జిల్లా పరిషత్ ప్రెసిడెంట్‌కు ఇచ్చినా ఫరవాలేదు. లేదా, అందుకు ఒక నాన్ అఫీషియల్ కమిటీకి ఆ అధికారం ఇస్తే తమ బంధువులకు తప్ప, ఇతరు లెవరికీ ఉద్యోగాలు ఇవ్వనటువంటి ప్రమాదం ఉన్నది. లేదా సర్వీసు కమీషన్‌లాంటిది ఒకటి చిన్న మెషినరీ ఇంకోటి సెటప్‌చేసి, యీ ఉద్యోగాలు ఇచ్చే అధికారం వారికి వదిలివేయ వలసివుంది. లేకపోతే అధికారం దుర్వినియోగం అయ్యేదానికి అవకాశాలున్నాయి. దానిని పరిశీలన చేయమని కోరుతున్నాను. ప్రోహిబిషన్‌గురించి, విశ్వనాథంగారు, లచ్చన్నగారు చెప్పారు. అనంతశయనం అయ్యంగార్ కూడ ప్రోహిబిషన్ విఫలమయిందని, దుర్వినియోగ మవుతున్నదని తెలిపారు. త్రాగేవానికి ప్రోహిబిషన్ అడ్డుపడటంలేదు. త్రాగనివానికి అసలు ప్రోహిబిషన్‌యే అక్కరలేదు. అలాంటప్పుడు ప్రోహిబిషన్ దేనికి? ఉద్యోగులు

లంచాలు తీసుకోటానికి పేదలపై యీ త్రాగుడుక్రింద కేసులు పెట్టటానికితప్ప ఈ ప్రొహిబిషన్ వల్ల ఉపయోగంలేదు. జిల్లాలో అవినీతి ఎక్కువ కావటానికి ప్రొహిబిషన్‌యే ముఖ్య కారణము. తెలంగాణాలో ఎవరు పడితేవారు ఇష్టం వచ్చినట్లు త్రాగటానికి అవకాశం ఉన్నది. కాని ఆంధ్రలో అది నిషేధము. కాంగ్రెస్‌వారి పాలసీ తెలంగాణాలో ఒకరకంగాను, ఆంధ్రలో మరొక రకంగానూ ఉండవలసిన అవసరము ఏమిఉన్నదో నాకు బోధ పడటంలేదు. ఈ రోజున ప్రొహిబిషన్ పూర్తిగా విఫలమయినది. గ్రామగ్రామాన ఇంటింటా కాపు సారా ఒక అమ్మవారులాగా వెలిసింది. ప్రతిఇంటిలో దేవునిఫొటో ఉంటుందో ఉండదోగాని, కాపుసారా మాత్రం ప్రతి ఇంటిలో ఉంటున్నది, కనుక ప్రభుత్వం వెంటనే ప్రొహిబిషన్‌ను రద్దుచేయాలని కోరుతున్నాను.

వచ్చే నాలుగు సంవత్సరాలలో 45 కోట్ల రూపాయల పన్నులు క్రొత్తగా ప్రజలపైన వేయబోతున్నట్లు ఆర్థికమంత్రిగారు చెప్పారు. అంటే సంవత్సరానికి 12 కోట్ల రూపాయల చొప్పున పన్నులు వేయబోతున్నారన్నమాట. ఒరిజినల్ బడ్జెట్‌కు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌కు మధ్య డిఫరెన్స్ ఆరుకోట్లవరకు ఉన్నది. ఇప్పుడు క్రొత్తగా పన్నులు ఎవరిమీద వేయాలి అని ఆలోచించి ప్రయోజనం లేదు. ప్రభుత్వానికి రావలసిన ఆదాయం సక్రమంగా రావటానికి కృషిచేయాలి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పూర్తిగా వసూలు చేయగలుగుతున్నామా లేదా అన్నది ఆలోచించాలి ఎక్కడైతే లూప్‌హోల్స్ ఉన్నవో పరిశీలనచేసి, వాటిని పూడ్చి సక్రమంగా డబ్బు వసూళ్లకు పూనుకోవాలి. సేల్స్‌టాక్స్ వసూళ్ల విషయంలో అనేక అత్యాచారాలు జరుగుతున్నవి. చివరకు ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి చిన్న వ్యాపారస్థులుకూడ ఆందోళనచేసి హర్తాళ్ చేయటం జరిగింది. సేల్సుటాక్స్ వసూళ్లకు సంబంధించి ఇప్పుడున్న రూల్సు మార్చవలసిఉంది. 50 వేల రూపాయలలోపు టరనోవర్ ఉన్నవారు లెక్కలు సబ్‌మిట్ చేయనక్కర లేదని మద్రాసు సేల్స్‌టాక్స్ యాక్టులో ఉన్నట్లు తెలుస్తున్నది. మనంకూడ ఆ విధంగా చేసి, చిన్నచిన్న వర్తకులకు యీ లెక్కలు సబ్‌మిట్‌చేసే బాధలేకుండా చేసే మార్గం ఆలోచిస్తే యీ హరాస్‌మెంట్ తగ్గుతుంది. దాంతోపాటు లీకేజ్ కూడ తగ్గి ప్రభుత్వానికి హెచ్చుఆధాయం రావటానికి అవకాశం ఉన్నదని మనవి చేస్తూ, యీ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అధ్యక్షా, Vote on Account ను present చేసిన తరువాత షుమారు 75 మంది గౌరవ సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ఇదివరకు ఎప్పుడూ యింతమంది main budget discussion లో కూడ పాల్గొని ఉండలేదు. నూతనంగా వచ్చిన శాసనసభ్యులు రెండు వంతులు పైగా పాల్గొన్నారు. నాకు ఉన్న వ్యవధిలో గౌరవ సభ్యులు చేసిన అన్ని సూచనలకు సమాధానం చెప్పడం కష్టం. చాల మంది సభ్యులు Minor Irrigation sources, roads, decentralisation programme లో అక్కడక్కడ జరుగుతున్న కార్యక్రమాల గురించి, rural electrification, Social welfare మొదలైన స్థానిక విషయాలగురించి చాల చెప్పారు. వాటికి ప్రతి ఒక్కటి సమాధానం చెప్పడం,

అసాధ్యమైన మాట. అందుకని ఒక్కమాటలో చెప్పాలంటే Main budget proposals జూన్ నెలలో వస్తాయి. అప్పుడు general discussion ఒక్కటే కాకుండా individual demands కూడ cansideration కు House ముందుకు వస్తాయి. అప్పుడు దానికి సంబంధించిన మంత్రులు, general discussion లో సాధ్యమైనంతవరకు నేను సమాధానం చెప్పుకొనేటటువంటి అవకాశం దొరుకుతుంది అని మనవిచేస్తున్నాను. ఇప్పుడు గౌరవ సభ్యులు raise చేసిన కొన్ని general విషయాలమీద మాత్రమే నా సమాధానాన్ని confine చేస్తూ చెపుతాను. నేను ఈ Vote on account proposals పెట్టినపుడు క్రొత్త policies ఏమి ennumerate చేయడానికి వ్యవధి లేదని మనవిచేశాను. మన రాష్ట్ర వ్యవహారాలకు సంబంధించినంతవరకు ఈ శాసన సభ Supreme body కాబట్టి మన financial position, candid గా ఉన్నటువంటి వాస్తవమైన పరిస్థితులను తమ ఎదుట ఉంచదలచినాను అని చెప్పినాను. ఇందులో మభ్యపరచినది ఏమీలేదు. గత సంవత్సరాలలో జరిగిన ఖర్చులు వగైరాలు, over draft వగైరాలు, ways and means position, లో ఉన్న difficulty, Third plan period లో కావలసిన అవసరాలు, ఆ అవసరాలకు డబ్బు సమకూర్చుకునేందుకు ఏమి చేయాలనే విషయాలగురించి నేను విపులంగానే చెప్పడం జరిగింది. మన finances గురించి మన మందరం joint గా consult చేయకపోతే మన plan progress కుంటు పడుతుంది. మనం అభిలషించే అభివృద్ధిని కూడ సాధించలేము, అనే అనుమానం కూడ వస్తూ ఉంటుంది. గత Second plan period లో 175 కోట్ల పైచిల్లర రాష్టంలో ఖర్చు పెట్టుకుందాము అనుకున్నాము. అనేక heads క్రింద Major irrigation, power, agricultural development, Socia services, communications వగైరాల క్రింద మన performance బాగానే ఉన్నది. రు. 189 కోట్లవరకు ఖర్చు పెట్టినామని యిప్పుడు తెలుతూ ఉన్నది. ఒకప్పుడు నేను ఈ శాసన సభలోనే మాట్లాడుతూ రు. 175 కోట్లు కాద బహుశః రు. 182, 183 కోట్ల వరకు పోతామేమో అని చెప్పాను గాని యిప్పుడు దానిని కూడ మించి 189 కోట్ల రూపాయలను మనం Second plan period లో ఖర్చు పెట్టుకోవడం జరిగింది. అంటే Second plan లో మనం వేసుకున్న అంచనాలకంటే 14 కోట్ల ఖర్చు పెరుగుదల అయింది అని మనవి చేస్తున్నాను. Finances strain అయినప్పటికి, కొంచెం యిబ్బందులు కలుగ జేస్తున్నప్పటికి, overdraft జరిగినప్పటికి, progress ను సాధించినందుకు అందరము సంతోషించవలసిన విషయమేనని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలోనే అనేకసార్లు మనకు కేంద్ర ప్రభుత్వ Finance Ministry మన financial position గురించి పదే పదే హెచ్చరించడం, దానికి తగు సమాధానాలు యిచ్చుకోవడం జరుగుతూ వచ్చినది. మూడు మాసాల క్రితం, డిశంబరు నెలలో ఈ పరిస్థితిని గ్రహించి కేంద్ర ప్రభుత్వంవారు మనకు రెండు అప్పులు యిచ్చారు. (1) రు. 8 కోట్ల అప్పు overdraft ను దిద్దుకోవడానికి, (2) రు. 3 కోట్ల అప్పు ఇచ్చారు. 8 కోట్ల అప్పు 4 % interest తో, 3 కోట్ల అప్పు 3½ % interest తో ఒకటి 9 సంవత్సరాలలో తీర్చేది, ఒకటి 4 సంవత్సరాలలో తీర్చేటటువంటిది మనకు యివ్వడంవల్ల హెచ్చు భాగం overdraft ను తగ్గించు

కొనే పరిస్థితి ఏర్పడ్డది. Finance Commission వారికి శాసన సభ్యులు, వేరే institutions case ను చక్కగా present చేసుకోవడం జరిగింది. Strong గానే present చేసుకున్నాము. మనం కోరినంత లభించకపోయినప్పటికి Third Finance Commission కొంతవరకు మన రాష్ట్రానికి న్యాయం కలుగజేశారు అని చెప్పుకోవలసివస్తున్నది. అందుచే నే Third Finance Commission అధ్యక్షులకు సభ్యులకు thanks చెప్పడం జరిగింది. మనకు ఉన్నటువంటి financial strain ను కొంచెం relieve చేయడానికి రు. 11 కోట్లు అప్పు యిచ్చి సహాయం చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి కూడ thanks చెప్తున్నాను. మనం చేసిన recommendations లో ఒక్కటి తప్ప కదమ సిఫార్సులన్నీ యథాతథంగా ఒప్పుకున్నారు. దానివల్ల మనకు అదనంగా 6 కోట్ల పైచిల్లర వస్తుందని మనవి చేశాను. కొంత relief దొరుకుతుందని మనవిచేస్తున్నాను. ఇవన్నీ జమలోకి తీసుకున్నప్పటికి Third Plan లో 305 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుకోవాలంటే అదనంగా ఎంత డబ్బును రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవలసి ఉన్నదో నేను మనవిచేశాను. షుమారు 45 కోట్ల రూపాయలను వచ్చే 4 సంవత్సరాలలో సమకూర్చుకోవలసిన అవసరం ఉంటుంది. దానిని ఏ విధంగా సంపాదించాల్సినది ముందు ముందు ఆలోచన చేసుకోవలసి ఉంటుంది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు Third Five Year Plan schemes పుస్తకాలు అచ్చువేసి శాసన సభ్యులందరికి distribute చేయడం జరిగింది. దానిలో each sector లో మనయొక్క progress ఎలా ఉన్నదో చెప్పబడి ఉన్నది. food grains లో గాని, major irrigation, minor irrigation, industrial progress మొదలైన అనేక subjects ఉన్నాయి. వీటన్నిటి గురించి T'hird Five Year Plan for the State of Andhra Pradesh' అనే ఒక పెద్ద పుస్తకాన్ని అచ్చువేసి గౌరవ సభ్యులందరికి పంచిపెట్టినాము. Agricultural production కూడ షుమారు 70 లక్షల టన్నులు Second Five Year Plan చివరకు పూర్తి చేస్తాము అన్నాము. మన targets అన్నీ achieve చేసినాము. Third Five Year Plan endకల్లా 94 లక్షల పైచిల్లర పూర్తి చేసుకోవాలని అంచనా వేసుకుంటున్నాము. అదికూడ జరుగుతుందని మనం ఆశించవచ్చు, మన రాష్ట్రం వ్యావసాయక రాష్ట్రం, minor irrigation కు, Major irrigation కు medium irrigation కు వసతులు ఉన్న కారణాలవల్ల వాటిపైన హెచ్చు ఖర్చు పెట్టుకోవలసి వస్తున్నమాట నిస్సందేహం. Second plan provision చూసినా 3rd plan provision చూసినా Major irrigarion, minor irrigaton కు allot చేసిన డబ్బు మన ప్రక్క రాష్ట్రాలకంటె హెచ్చు, Industrial Development కు వారు కేటాయించిన డబ్బు కంటె తక్కువ అయినప్పటికి irrigation sources కు మనం allot చేసుకున్న డబ్బు హెచ్చుగానే ఉన్నది.

తామందరికీ ఒక విషయం తెలుసు. నాగార్జునసాగర్ సెంట్రల్ సెక్టర్ లో లేదు, స్టేట్ సెక్టరులోనేవుంది. సుమారు 50 కోట్ల రూపాయల వరకు మూడవపంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేసుకొన్నాం. మొత్తం మైనర్ యిర్రిగేషన్ లోకూడకలిసి 76 కోట్ల పైచిల్లరవరకు ఏర్పాటు

చేసుకుంటున్నాం. నాగార్జునసాగర్ కు 50 కోట్లవరకు పోను మిగిలినది తతిమ యిర్రిగేషన్ సౌకర్యాలకొరకు వుపయోగపడుతుంది. శాసనసభ చర్చలద్వారా అయితేనేమి, వుత్తరంద్వారా అయితేనేమి నాగార్జునసాగర్ కు సెంట్రల్ సెక్టర్ లోనికి తీసుకొనవలసిందిగా వత్తిడి తీసుకొరావడం జరిగింది. ఈ విషయం తామందరికీ తెలుసు. ఏది ఏమైనప్పటికి, నాగార్జునసాగర్ ప్రాజెక్టుయింకా State schemes లోనే continue అవుతున్నది. దీనివలన యితర రాష్ట్రాలలో యితర విభాగాలు కొంతవరకు suffer అవుతున్నమాట నిజం. అయితే పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని చెప్పడం మాత్రం చాలాబాధగావుందని మనవిచేస్తున్నాను. మనం ఆశించినంత progress లేకపోయినప్పటికి, రెండవ ప్రణాళికలో మనం ఏర్పాటుచేసుకున్న targets achieve అయినవని, అంతేగాక targets కు మించిన అభివృద్ధిని సాధించినామని మనవిచేస్తున్నాను. దీనికి ఆంధ్ర ప్రజలు అభినందనీయులు. మనకు పరిశ్రమలు ఎక్కువగా లేనిమాట నిజం. Private sector యొక్క effecet చాలా తక్కువగావుంది. 1960 వ సంత్సరంలో దీనికి సంబంధించి మన యొక తీర్మానం చేసినాము. నేషనల్ డెవలప్ మెంటు కౌన్సిల్ లో కూడ యీవిషయం అక్కడవున్న పెద్దల దృష్టికి తీసుకురావడం జరిగింది. అయితే యిప్పుడిప్పుడే evidence of more industrial development కనబడు తున్నదనే చెప్పాలి. మనం చాల ఎక్కువ మొత్తం యిర్రిగేషన్ సౌకర్యాలకై ఖర్చు పెడుతున్నాం. మైనర్ యిర్రిగేషన్ అయితే returns వెంటనే కన బడతాయిగాని, మేజర్ యిర్రిగేషన్ విషయంలో మాత్రం అలావుండదు. చాలా ఆలస్యంగా returns వస్తాయి. అందుకు వుదాహరణంగా నాగార్జున సాగర్, తుంగభద్ర హైలెవెల్ కెనాల్ వంటి వాటిని తీసుకొనవచ్చు. వాటి returns చాలా కాలానికి గానిరావు. వీటిపై పెట్టుబడి ఎక్కువగా పెట్ట వలసి వస్తుంది. దీనికి interest liability పెరిగిపోతుంది. దీనికి return త్వరగా రావడంలేదు. ఈ యిబ్బందిని మనరాష్ట్రం ప్రత్యేకంగా ఎదుర్కొంటున్నదని మనవిచేస్తున్నాను. పారిశ్రామికాభివృద్ధి గూర్చి యీ సమయంలో నేను కాస్త detailed గా మనవి చేద్దామనుకుంటున్నాను. Praga Tools Corporation ను కేంద్రం తీసుకున్న విషయం తామందరికీ తెలుసు. ప్రస్తుతం 38 లక్షల రూపాయలు అందులో ఖర్చు పెడుతున్నారు. మొత్తం నూరు లక్షలు ఖర్చు పెట్టవలసిన అవసరంవుంది. తప్పక ఆ మొత్తం పెట్టుబడిగా పెడతారని అనుకుంటున్నాం. ఇంతవరకు మనమంతా చేసిన ఆందోళన ఫలితమనుకోండి, ప్రభుత్వం కేంద్రంపై తీసుకువచ్చిన వత్తిడివలన అనుకోండి Heavy Electricals Project, Synthetic Drugs Project సుమారు 40.45 కోట్లరూపాయిల పెట్టుబడితో ఏర్పాటు చేసుకొనడానికి, హైదరాబాద్ లో locate చేసుకొనడానికి నిర్ణయం జరిగింది. దీనికి అవసరమైన భూమి అయితే నేమి, neces ry other efforts కూడా చేసుకున్నాము. Civil works కూడా Progr ss అవుతున్నవి అని మనవి చేస్తున్నాను. National Metallurgical Laborataries Jamshedpur వారు ప్రతి సంవత్సరం సుమారు లక్షటన్నులు, ఉత్పత్తి చేసే Pig Iron Plant ను ఏర్పాటు చేయుడానికి కొత్తగూడెంవద్ద

ఖమ్మంమెట్టు జిల్లాలో establish చేయడానికి అవకాశమున్నదని చెప్పారు. ఆ తరువాత — Low temperature carbonisation plant at Kothagudem has been recommended to the Government of India and the investiment is also expected to be some crores of rupees. Plan Provision లేనందువలన, సింగరేణి కాలరీస్ వారు inability express చేయడంవలన యీ విధంగా చేయడం జరిగింది. ఇంతేగాక, 1961-62 లో చాలా major industries కు licences issue చేయబడ్డాయని మనవి చేస్తున్నాను. Manufacture of sewing machines, cast iron workshops, heavy cast iron workshops, kerosine engines మొదలైన వాటికి లైసెన్సులు issue చేయబడ్డాయి. హైదరాబాద్ సమీపంలో యివి ఏర్పాటు చేయబడతాయి. Barium Salts కు సంబంధించిన factory ఖమ్మంమెట్టు జిల్లాలో కొన్ని లక్షల రూపాయలతో ఏర్పాటు చేయడానికి లైసెన్సులు యివ్వబడ్డాయి. తమకందరికీ తెలుసు. సుమారు 50 కోట్ల ఖర్చుతో కొత్తగూడెంవద్ద fertilizer factory ఏర్పాటు కాబోతుంది. A factory for the manufacture of water meters is to be located at Visakhapatnam. So also a unit for the manufacture of switchgears etc., is to be located at that place. వీటికి లైసెన్సులు issue చేయబడ్డాయి. Co-operative Sugar Factories విషయం నేను చెప్పవలసిన అవసరంలేదు. ఆముదాలవలస, చిత్తూరు, చోడవరం, పాలకొల్లు, నిజామాబాద్‌లలో యిదివరకే వున్నాయి. అనకాపల్లి, ఏటికొప్పాకలలో substantial గా గవర్నమెంటు invest చేసింది. ఈ విషయం తమకు తెలుసు. Co-operative Spinning mills విషయంలో కూడా-చీరాల, గుంటూరు, హైదరాబాద్‌లలో ఎక్కువగా invest చేశామని చెబుతున్నాను. State sector undertakings లో-under the expansion schem of Andhra Paper Mills a plan of 50 tons capacity at an estimated cost of Rs. 450 lakhs——some of the machinery has already arrived and the new plant is expected to go into production by October, 1962. 13, 14 లక్షలు ఖర్చుపెట్టి, గూడూరులో సిరమిక్ ఫ్యాక్టరీ expand చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ expansion విషయం కూడా ఆలోచన వుంది. 3,200 టన్నులు వున్న crushing capacity ని 4,200 టన్నులకు పెంచబోతున్నాం. Praga Tools Corporation కు సంబంధించి యింకా technical collabration వస్తుంది. సింగరేణి కాలరీస్‌కు సంబంధించి expansion విషయం చెప్పాను. Expansion is estimated to cost Rs. 23 crores and should achieve production of 5.6 million tons as against 2.4 millon tons at present. 1961-62 లో సెంట్రల్ గవర్నమెంటు 150 లక్షలు అడ్వాన్సు చేసింది. Hyderabad Chemicals and Fertilizers limited కు కూడా 5 లక్షలు అడ్వాన్సు చేశారు. దాని expansion కూడా జరుగుతోంది. హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్సు expansion programme ఉంది— for the manufacture of electrically operated washing machines and metal cutting band saws, etc. The expansion programme is expected to cost about Rs. 1.25 crores. Rated capacity of Sirpur Paper Mills is also to be increased. They have entered into a technical callboration with a foreign firm for this purpose ఈ విధంగా కొంత evidence ఉందని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కూడా కొన్ని incentives offer

చేసినమాట ఇదివరకే ఈ శాసనసభలో మనం చర్చచేసినాము. Power supplyలో కాని water supply లో కాని land ఇవ్వడంలో కాని ఎక్కువగా ఇతర private investors ను attract చేయడానికి ఎక్కువ industrial undertakings రావడానికి ప్రయత్నంజరిగిందని మనవిచేస్తున్నాను. Industrial estates సంగతి తమకుతెలుసు. సనత్‌నగర్ విశాఖపట్నం, విజయవాడ, వరంగల్లు, సామర్లకోట, కడప, నంద్యాల ఇవన్నీ తీసుకున్నారు. ఇదివరకే రెండుసంవత్సరాలు పూర్తిచేయడం జరిగింది. మిగిలినవి various stages of development లో వున్నాయి. Assisted private industrial estates అని క్రొత్త స్కీము క్రింద ప్రభుత్వం కొంత land, water, electricity వగైరాలు సప్లైచేసి ప్రవేటు ఇన్‌డస్ట్రియలిస్టులు వీటిని establish చేయడానికి loans ఇవ్వడానికి ప్రోగ్రాం అని తమకు తెలుసు. అనేకసార్లు ఇక్కడ చర్చల సందర్భంలో వచ్చింది కాబట్టి నేను వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. నేను ఎందుకు మనవి చేస్తున్నాను అంటే_industrial progress విషయంలో రాష్ట్రంలో చేసిన కృషి కొంతవరకు ఫలిస్తున్నదని తెలియచేయడానికి మాత్రమే. కొన్ని సెంట్రల్ సెక్టరు యూనిట్లు మాత్రమే కాకుండా ప్రయివేటు సెక్టరు effort కు సంబంధించి more evidence కనిపిస్తున్నది అని ఇతర రాష్ట్రాలవారు కాని మన రాష్ట్రాలవారు కాని లైసెన్సులు కోరే వారి సంఖ్య పెరుగుతున్నదని మాత్రం మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు చాలామంది చెప్పారు — Labour Welfare, Social Services, unemployment case చేసే position ఎక్కువగా చేస్తేనే తప్ప Socialist pattern of society డైరెక్షన్‌లో పోతున్నామా, లేదా అనేది గమనించడానికి లేదని చెప్పారు. నిజమైన మాట. Labour Welfare లో చాలా కార్యక్రమాలు చేసాము. సంతోషించదగిన కార్యక్రమాలు. సుందరయ్యగారు ఒప్పుకుంటూ తల ఊపుతున్నారో, లేకపోతే — ఏమైనప్పటికి, industrial relations committees ను మనం వేసుకోవడం జరుగుతోంది. ఆ కమిటీలలో Workers representatives, employees representatives, with the Commissioner of Labour as chairman ఉంటారు. Implementation of wage Board recommendations–అనేక industries విషయంలో మనం ఒప్పుకున్నాము. Textile, Cement, Sugar Industries విషయంలో వేసుకోడం జరిగింది. 13 textile mills వుంటే పదింటిలో రికమెండేషన్సు accept చేసి ఆరు రూపాయలు ఎక్కువగా వర్కర్లకు ఇవ్వడం తటస్థించింది. All the sugar mills in the state have agreed to implement the recommendations of the Sugar Wage Board and most of them have implemented the recommendations. ఇదివరకే Labour Welfare Centres పని చేస్తున్నాయి. పది Labour Welfare Centres పనిచేస్తున్నాయి. Twelve more centres are proposed to be set up in the Third plan State Labour Department వారు 14 workers' education classes ఇదివరకు run చేస్తున్నారు. మరొక 12 మూడవ ప్లానులో increase చేయాలని అనుకుంటున్నాము. నాలుగు అప్పుడే open చేయడం కూడా జరిగిందని మనవిచేస్తున్నాను. Labour Welfare Fund Act గురించి necessary steps have been taken to promote labour welfare fund legislation on the lines of the Bombay Act and a draft bill in this regard is under the consideration of the Government. మోటార్ ట్రాన్స్‌పోర్టు

వర్కర్లకు సంబంధించి తమకు తెలిసినదే. అగ్రికల్చరులో minimum wages ఒప్పుకుంటూ రికమెండేషన్సు చేసిన సంగతి ప్రభుత్వం నుంచి ఉత్తరువులు జారీ అయిన సంగతి పాత లేబర్ మినిస్టర్ గారు చెబుతున్నారు. అది కూడా అందరికి తెలిసిన విషయమే. చాలా కష్టమైన problem—Unemployment situation in the country as a whole and in the State also. నేను figures అన్నీ తమకు మనవిచేయలేనుకాని last year తో compare చేసుకుంటే కొంత వరకు అయినా ease అవుతున్నది—మొత్తం unemployment situation ease అయినదని నేను చెప్పడంలేదు; ఇంతత్వరలో సాధ్యమయ్యే విషయంకాదు—రెండవ ప్రణాళిక evaluation చేసినా, మూడవ ప్రణాళికలో మన రిపోర్టు చదువుకున్నా, మనం ease చేయాలనుకున్నంతగా సాధించలేకపోయినప్పటికి, నేను పెర్సంటేజ్‌స్ మాత్రం కొంచెం చెప్పగలను.

శ్రీ పి. సుందరయ్య :—రెండవ ప్రణాళిక ఆరంభంకంటె ఆఖరుకు unemployed సంఖ్య పెరిగిందని రిపోర్టులో ఉంది. Ease కాలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పెరుగుతుంది, జనాభా పెరిగినపుడు; పెరుగలేదని నేను చెప్పడంలేదు. సెంట్రల్ సెక్టరులో కాని స్టేటు సెక్టరులో కాని లోకల్ బాడీస్ సెక్టరులో కాని ప్రవేటు సెక్టరులో కాని placements చాలా improve అయినాయి. Unemployment solve అయినదనికాని pressing problem కాదనికాని తొందరగా ease చేయవలసిన అవసరం లేదనికాని నేను అనడంలేదు, ఉన్న situation లో last year తో ఇపుడు compare చేసుకుంటే, సెంట్రల్ సెక్టరులో 131.4%, స్టేటు సెక్టరులో 20.6%. లోకల్ బోర్డ్సులో 197.4%, ప్రవేటు సెక్టరులో 8.8% increase అయినది, లోకల్ బోర్డ్సులో ముఖ్యంగా డిసెంట్రలైజేషన్ కారణమని మనవిచేస్తున్నాను. ఎంతవరకు చెప్పగలను అంటే—when compared to last year the placements in several sectors, either in the Central sector or in the private sector or in the State sector or local bodies sector, have been improving. To that extent I can make a definite statement.

శ్రీ పి. సుందరయ్య :—Employment exchanges లో register చేసుకొన్నవారి సంఖ్య కాని పర్సంటేజికాని ఏమైనా తగ్గిందా? పదిమందికి ఉద్యోగాలు ఇచ్చాము; 15% increase అయినదంటే కాదు. నమోదైనవారి సంఖ్య ఏమాత్రమైన తగ్గిందా—పెరిగిందని లెక్కలున్నాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మనం verify చేసుకుందాము. మైనర్ ఇరిగేషన్ విషయం గౌరవసభ్యులనేకమంది చర్చవచ్చినప్పుడల్లా చెబుతూనే ఉన్నారు. Tank repairs వంటి మైనర్ ఇరిగేషన్ పనులకు మనం మూడవ ప్రణాళికలో 18½ కోట్ల రూపాయిలు కేటాయించుకున్నాము. దీనికి ఇంకా అదనంగా ఖర్చు చేసుకుంటే, సెంట్రల్ గవర్నమెంటువారు ప్లానింగ్ కమిషన్‌వారు అదనంగా 7,8 కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పారు. Details లోనికి వెళ్ళవలసిన అవసరంలేదు. కాని ఈ programme అంతను phase చేసుకోవడం జరిగింది. ప్రతిసంవత్సరం 380, 400 లక్షలచొప్పున phase చేసుకుని

అన్ని జిల్లాలలోను distribute చేసుకుని మైనర్ ఇరిగేషన్ పనులు జరిగే ప్రయత్నం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంలోనే గౌరవ సభ్యులు చాలమంది చెప్పారు. 48 కోట్ల రూపాయల పై చిలుకు first year of the Third Plan లో ఖర్చు పెట్టాము. రెండవ సంవత్సరం 50 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ మాదిరిగా అయితే 305 కోట్ల రూపాయలు ఎప్పుడు ఖర్చు చేస్తారు? ఇంకా 200 కోట్లపైచిల్లర ఖర్చుచేయవలసి ఉన్నదికదా, 65 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ఖర్చుపెట్టవలసి ఉంటుంది next three years లో. అందుకని యిది సక్రమంగా లేదు. రెండవ సంవత్సరం పంచవర్ష ప్రణాళికలోనే 65 కోట్లు ఖర్చుపెడితే గాని tempo of development maintain చేయడానికి లేదు. Equitable గా 5 years లో ప్లాన్ ప్రోగ్రాం డిస్ట్రిబ్యూట్ చేసుకోడానికి అవకాశం ఉండదనే మాటకూడా గౌరవ సభ్యులు చాల మంది చెప్పినారు. కొంతవరకు వాస్తవమే. కాని సెకెండ్ ప్లాన్ పెర్ఫార్మెన్సు చూసినా లేక సెంట్రల్ అసిస్టెన్సును యిచ్చే ప్రోగ్రామును గమనించినప్పటికిని కేవలం 305 ని 5 పెట్టి భాగించి వచ్చిన ఖర్చును ప్రతి సంవత్సరం పెట్టుకోలేదు. మొట్టమొదట రెండు సంవత్సరాలలోను tempo of development కొంచెం తక్కువగా ఉంటుంది. As work progress అది కొంచెం increase అవుతూ మనం target reach అవుతాము. కాని మీ అందరి యొక్క సహాయం ఉంటే అనుకున్న ఆర్థిక పరిస్థితి చక్కబరచుకుంటే తప్పకుండా Second year of the Third plan లో మనం అనుకున్న 50 కోట్లను సుమారు రు. 53-54-55 వరకూ తీసుకొని వెళ్లడానికి అవకాశం ఉంటుంది. అది మనం చేసే effort పైన ఆధారపడి ఉంటుంది. సెంట్రల్ అసిస్టెన్సు గురించి మీకందరకు తెలుసును; అనేకసార్లు చర్చకు వచ్చింది. 305 కోట్లలో సెంట్రల్ అసిస్టెన్సు 200 కోట్లు ఫిక్సెడ్. ఈ 200 కోట్లను ఏ సంవత్సరంలో ఎట్లా వారు phase చేసినప్పటికీ 200 కోట్ల రూపాయలు సెంట్రల్ అసిస్టెన్సు వస్తుంది. ఇది మనకు ఒక్కరికే కాదు. ప్రతి రాష్ట్రానికి కూడా సెంట్రల్ అసిస్టెన్సు ఖచ్చితమైనది, చక్కని విషయమని కూడా నేను మనవి చేస్తున్నాను. Second plan విషయంలో ఇబ్బంది అనుభవించాము ఎప్పుడు ఎంత అసిస్టెన్సు వస్తుందో, ఎంత ratio లో వస్తుందో మనకు తెలియకుండా ఉండేది. ఇప్పుడు మూడవ ప్లానులో 305 కోట్లలో సెంట్రల్ అసిస్టెన్సు 200 కోట్లు వస్తుంది. 105 కోట్లు మన రిసోర్సెస్ నుంచి పన్నుల ద్వారా లోన్ ప్రోగ్రాం ద్వారా స్మాల్ సేవింగ్సు ద్వారా సమకూర్చుకోవలసిన అవసరం ఉన్నదన్న సంగతి మనకు తెలిసిపోతున్నది. Natural గా మనకున్న రిసోర్సెస్ నుంచి రు. 105 కోట్లు సమకూర్చుకోవలసి ఉంటుందని ఖచ్చితంగా తెలిసిపోతుంది. అందుకని మనం ఏమైనా సరే మనరాష్ట్రంయొక్క ప్రొగ్రెసును maintain చేసుకొని గౌరవ సభ్యులు చెప్పిన అనేక స్కీములను non-plan schemes అయినాసరే అవసరమైతే తీసుకొని చేసుకోవాలంటే financial stability సక్రమంగా ఉంటేనే తప్ప సాధ్యంకాదని నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. మనం సహజంగా అనేకం కోరుకోవచ్చు. చేయవలసిన విషయాలే పంపకానికి అవసరమైన విషయాలే అయినప్పటికీ మన

రిసోర్సెస్‌ను జాగ్రత్త పరచుకోనిదే గాలిలో ప్రయాణం చేస్తాంఅంటే సాధ్యమైన మాటకాదు. అందుకని గౌరవ సభ్యులు సూచనలు చేయవచ్చు. దానిని ఆలోచించి సమకూర్చుకుంటే రు. 305 కోట్ల ప్రోగ్రాముకు బాగా ఫుల్‌ఫిల్ చేసుకోవచ్చు. అదేకాక రాష్ట్రానికి అవసరమైన **non-plan expenditure** అయినా కాస్తో కూస్తో ఖర్చు పెట్టుకోవాలంటే దానికి కూడా వీలుంటుందని మనవి చేస్తున్నాను. తరువాత బంజరు భూముల పంపకం గురించి చాల మంది గౌరవ సభ్యులు చెప్పినారు. దాని గురించి తమకు తెలుసును అదేమిచేసారని రిపీట్ చేయవలసిన అవసరం లేదు. ఇక నిర్ణయం చేసుకున్నాం. అయితే గౌరవ సభ్యులు అనేకమంది ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న భూమిని వాళ్ల ఊహా ప్రకారం ఒకరు 30 లక్షలు ఎకరాలంటే, ఒకరు 40 లక్షల ఎకరాలని వారికి యిష్టం వచ్చినట్లు చెబుతున్నారు. 9 లక్షల ఎకరాలను పంపకం చేశారు. మిగతావి ఎప్పుడు పంపకం చేస్తారని అంటున్నారు. కాని ప్రభుత్వానికి వచ్చిన అంచనాల ప్రకారం రెవిన్యూ బోర్డు ఫిగర్సునుబట్టి 17 లక్షల పైచిలుకు ఎకరాలు ఉన్నాయి. వాటిలో 9లక్షల పైచిలుకు యిదివరకు పంపకం జరిగింది. ఇంకా పైచిలుకు తప్పకుండా శీఘ్రకాలంలో మూడు నెలలలోనే పంపకం పూర్తి చేయాలని మాఅభిప్రాయం.

శ్రీ జి. లచ్చన్న:—17 లక్షల ఎకరాలలోను 9 లక్షల ఎకరాలు పంపకం అయినదని అన్నారు. మిగతా 8 లక్షలు అన్ ఆక్యుపైడ్ భూమిగా ఉన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అన్ ఆక్యుపైడ్ అంటే గవర్నమెంటు అధికారంలో స్వాధీనంలో ఉంటున్నది.

శ్రీ జి. లచ్చన్న:—పట్టాలు యివ్వకుండా (బి) మెమోలక్రింద ఉన్నవి యిందులో లెక్కలోకి వస్తాయా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అటువంటివి కొద్దికేసులు ఉంటే ఉండవచ్చు. నేను ఆ ఫిగర్‌ను కరక్టుగా చెప్పలేను. కేవలం squatters ను కూడా కన్సిడర్ చేయడానికి వీలులేదు. ఏమైనా సుమారు 7-8 లక్షల ఎకరాలు పంపకం చేయవలసి ఉన్నది.

శ్రీ పి. సుందరయ్య:—రెవిన్యూ బోర్డు ప్రకటించిన Crop and Season Reports లో 40 లక్షల ఎకరాలు cultivable waste land అనీ ఫారెస్టు క్రింద బంజరు లెక్కలోకి తీసుకోకుండా 70 లక్షల ఎకరాలు నమోదు అయిఉన్నది. ఇప్పుడు వారు చెప్పిన 17 లక్షలు కాక మిగతావి అన్నీ private ownership క్రింద ఉన్నదని వారి వాదనా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఆ రిపోర్టు నేను చూడలేదు. దానిలో ఏమిఉందో నేను చెప్పలేను. కాని రెవిన్యూబోర్డువారు లెక్కలలో యిచ్చినవి 17 లక్షల పైచిలుకు ఎకరాలు. The land is available for distribution to the landless poor under the scheme managed by the Government అదే ఉన్న భోగట్టా.

శ్రీ పి. సుందరయ్య:—వారు issue చేసిన crop and season reporterలో 40 లక్షల ఎకరాలు cultivable waste అనీ 30 లక్షల ఎకరాలు pasture land అనీ ఉన్నది. 17 లక్షల ఎకరాలు అంటే మిగిలిన 53 లక్షల ఎకరాలు private ownership క్రింద ఉన్నదని వారి వాదనా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—కాదని అనుకుంటాను. ఏమైనా మూడు నెలలలో పంపకం చేయాలని ఉత్తరువులు యివ్వడం జరిగింది. తప్పకుండా పంపకం చేస్తారని అనుకుంటూనే ఉన్నాం. ఈసమస్య గురించి మనం ఉపన్యాసాలు చెప్పినంత తొందరగా పంపకం కావు. అనేకమైన తగాదాలుంటాయి. పదిమంది ఒకటే భూమిని కోరడం, అనేక చిక్కులతో కూడిన సమస్య. ఏమయినప్పటికీ చునుకుగా సాగి వచ్చే మూడు మాసాలలో ఈకార్యక్రమం పూర్తవుతుందని ఆశించవచ్చు.

శ్రీ పి. సుందరయ్య:—ఈమధ్య ప్రత్యేకమైన ఆఫీసర్లను నెల్లూరు జిల్లాలో కనిగిరి తాలూకాలోను మిగత 2, 3 జిల్లాలలో తీసివేశారని రిపోర్టు వచ్చింది. అది సరియైనది కాదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మిగిలినవి తొందరగా పంపకం చేయండి అని చెప్పాము. కొన్నిసార్లు ఏమవుతుందంటే staff ను perpetual చేయడానికి చిన్నగా చేస్తుంటారు. అందుకని శీఘ్రంగా చేయండి మూడునెలలో కార్యక్రమం పూర్తిచేయండి అని ఉత్తరువులు చేశారు. కాని staff తగ్గించటం కాదు. గౌరవసభ్యులు చాలమంది N. G. O.'s విషయం చెప్పినారు. N. G. O. విషయంలో యిప్పుడేకాదు యిదివరకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన దగ్గరనుంచీ వారి బాగోగులను చూచి వారికి ఏవిధముగా సహాయం చేయాలని ఆలోచిస్తూనే ఉన్నారు. They are under the constant care of the Government, మీరు చిత్తగించినట్లయితే 1958లో ఒక కమిటీని వేసుకోవడం 1959లో సుమారు 5 కోట్ల రూపాయలను మనం Local Boardsలో ఉండేవారికిగాని State Sector లో ఉండే ఉద్యోగులకుగాని increase చేయడం తెలిసినదే. 1959లోనే అమలులోకి వచ్చింది. తదుపరి కూడా మొన్న ఫైనాన్సు కమీషన్ వచ్చిన తరువాత అనేక మాసాలుగా ఉన్న సమస్యను merger of D. A in the basic pay చేయాలని నిర్ణయించుకుని శీఘ్రంగానే ఆకార్యక్రమాన్ని కూడా పూర్తి చేసుకుని కేంద్ర ప్రభుత్వంవారు అవలంబించిన పద్ధతిని ఒక్క 300 రూపాయలు తక్కువ ఉద్యోగస్తులకు మాత్రమే D. A. తక్కిన వారికి అవసరం లేదని దానిలో కూడా 10 రూపాయలు 150 రూపాయలు లోపువారికి 150-300 రూపాయలు లోపువారికి 20 రూపాయలు యివ్వాలని అనుకున్నాం. ఈకార్యక్రమం చేసినందువల్ల మొట్టమొదట రూ. 2.5 కోట్లు అనుకున్నాం గాని లెక్కల ప్రకారం సుమారు 3 కోట్ల వరకు ఖర్చు తేలుతూ ఉన్నది.

1959 నుంచి ఇప్పటివరకు local bodies లో వున్న ఉద్యోగులకు అనండి, ఉపాధ్యాయులకు అనండి, clerical staff కు అనండి మొత్తముమీద రు. 8 కోట్ల వరకు ఖర్చుపెట్టడము జరిగింది. ఏ రాష్ట్రముతో చూసినా పోలికలేదు అని

బాధ్యతారహితమైన ఉపన్యాసము అనుకోండి ఇంకొకటి అనుకోండి - అంకెలు లేకుండా వట్టిగా పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పడము అంత బాగాలేదు. మనము వేతనాలు హెచ్చు చేసినమాట నిజమే. Cost of living ఎక్కువ అవుతున్న మాట నిజమే అయినప్పటికి మనకువున్న ఆదాయమంతా ఒకేదానికి ఖర్చుపెట్టలేము. 1958 లో రు. 26 కోట్లు salary bill వుంటే ఈరోజున 41 కోట్లు సుమారుగా వుందని నిన్ననే కౌన్సిల్లో సమాధానము చెప్పాను. అందులో అదనముగా ఇచ్చిన ఉద్యోగాలకు సంబంధించి 5, 6 కోట్లు తీసివేసినా మిగిలినది ఖర్చు అవుతున్నది. ఏమీ చేయలేదని అనుకోవద్దు. మనకువున్న పరిస్థితులనుబట్టి ఆలోచించగలమేగాని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో compare చేసుకోలేము. అభివృద్ధి చెందిన దేశాలవారితో compare చేసుకోలేము. ఉద్యోగస్థులు పదేపదే వారి ఇబ్బందులు ప్రభుత్వానికి చెప్పవచ్చు. ప్రభుత్వము సానుభూతితో ఆలోచిస్తుంది. ప్రతిసారి ఏమీ చేయలేదని చెప్పడము అంతబాగుగా లేదని మనవిచేస్తున్నాను. ఒక్కమాట మాత్రము ఈ శాసనసభా వేదికనుంచి చెప్పగలను. ఈ రాష్ట్రములోని local bodies లోని employees కు State Government Employees కు వున్న తేడాను తీసివేశాము. Central Government Employees కు State Government Employees కు difference వుండరాదని plead చేస్తున్నాము. ఎక్కడయినా place ను బట్టి ఎక్కువ వేతనాలుఇస్తే ఇవ్వవచ్చును గాని అందరికి ఒకేరకముగా వుండాలని plead చేస్తున్నాము. వారి Pay Commission చేసినా చేయకపోయినా మనము ఈ రాష్ట్రములో local bodies employees నుంచి State Government Servants వరకు అందరికి ఏ తరగతి ఉద్యోగస్థుడయినా ఆయా తరగతుల ప్రకారముగా వేతనాలు ఇవ్వాలని నిర్ణయము తీసుకొని అమలు జరిపినాము. Departments చెప్పనందువల్లగాని, overlook అయిన cases గాని వుంటే తప్పక పరిశీలించి వారికి న్యాయం కలుగచేస్తాము. Pay fixation లో కూడ కొంత జాప్యం కల్గింది. దానికి కారణము ఏమంటే option ఒకసారి exercise చేయడము, 2 నెలల తరువాత వద్దని చెప్పడము ఇలా జరగడముచేత కొంత జాప్యము అయినమాట నిజమే. మనకు వున్న పరిస్థితులలో సాధ్యమయినంతవరకు సహాయము చేశామనేది నిర్వివాదము.

మిస్టర్ స్పీకర్:—మద్రాసు రాష్ట్రములోని employees కి వున్న scales కు మన రాష్ట్రములోని employees కి వున్న scales ఏమైనా వ్యత్యాసము వుంటే చెపుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది కూడా compare చేశాము. అధ్యక్షా, merger విషయము consider చేసినపుడు మద్రాసు రాష్ట్రములో ఎలా వుంది, మైసూరుతో ఎలా వుంది అని చూశాము. ఇప్పుడు ఎవరైనా Compare చేసుకోవచ్చు. అనేక Categories లో మనము బాగావున్నాము. 1, 2 Categories లో మనము మద్రాసు రాష్ట్రముకంటే తక్కువగా వున్న మాట నిజమే, ఇది వరకు అక్కడున్న Scales ను బట్టి కూడ గమనించవలసి వుంటుంది. మొత్తముపైన మద్రాసు, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ లలోని చార్టు దగ్గర పెట్టుకొనిచూస్తే మనము ఏ మాత్రము తగ్గిపోము. 1, 2 categories లో

తక్కువ వుండవచ్చు, 20, 25 Catogoies లో ఎక్కువగా వున్నాము. సందర్భము వచ్చినది కాబట్టి మరొకసారి జ్ఞాపకము చేస్తున్నాను. V. os. కి చాలా సహాయము చేశాము. 1958 లో కళా వెంకటరావుగారు ఇక్కడ రెవెన్యూ మినిష్టరుగా వున్నప్పుడు తాత్కాలిక సహాయమని సుమారు 25, 26 లక్షల రూపాయలుసహాయము చేశాము. ఇటీవలఆందోళనరావడము, దానిమీద ఉన్నితన్ కమిటీని ఏర్పాటు చేయడం తమకు తెలిసినదే. వారు విచారణచేసి interim relief అని recommend చేశారు. ఇతర recommendations వున్నవి అనుకోండి. Regrouping అనండి హెచ్చుగా జీతాలు ఇచ్చే విషయము అనండి ఈ recommendations పట్టివే decide చేయవలసినవికావు. Future set up ఎట్లావుండాలి, future development activity లో ఎట్లా fit in అవుతుంది; ఏమిచేయాలి. ఏమి చేయకూడదు అనేవి స్థిమితముగా ఆలోచించవలసిన విషయాలే గాని తాత్కాలికమునా accepted అనో non-accepted అనో అనడానికి వీలులేని సమస్యలు ఇవి. చాల పెద్దసమస్య లక్ష పై చిలుకు ఉద్యోగులతోకూడిన సమస్య. మన ప్రభుత్వానికి అండదండలుగావుండి పని చేస్తున్న విషయము తమకు తెలుసు. వారు సిఫార్సు చేసిన దానికి అదనముగానే ఒక్క నయాపైసాకూడ తక్కువ కాకుండాinterim relief ఇచ్చాము. Village Munsifs కు 5 రూపాయల వరకు ఎక్కువ చేశాము మొత్తము 90 లక్షల రూపాయలు interim relief క్రింద అయినది. ఇది వరకు 25, 26 లక్షలు ఖర్చు అయినది. నేను ఏమీ grudge చేయడము లేదు. ఉన్న విషయము మనవి చేస్తున్నాను. prohibition సంగతి చెప్పారు. ఇది చాల old subject. అసలు దీనిని introduce చేసినవారు విశ్వనాథంగారే. 1946 మినిస్ట్రీలో వారు ఒక భాగస్వామిగా వున్నారు. వారు చెప్పారు దీనిని తీసివేయాలని అభిప్రాయాన్ని మార్చుకోడానికి అవకాశము లేదని కాదు. మార్చుకోవచ్చు, తప్పు ఏమీ లేదు. ఎప్పుడయినా మార్చుకోవచ్చు నిజమే. సామాన్యమైన social evil కొంత వుంటుందనుకోండి. ఆ argument ను repeat చేయవలసిన అవసరము లేదు. ఏమైనప్పటికీ ఇతర laws మాదిరిగానే అక్కడక్కడ prohibition law ను కూడ break చేస్తూ వుండవచ్చు. Prohibition ఉండాలి. అది కాంగ్రెసు పాలనే కొంతమంది త్రాగుతున్నప్పటికి poor people కు benefit చేసినది అనేమాట ఒప్పుకొని తీరాలి. ఎంత పర్సంటేజ్ benefit అయినది అంటే statistics చూస్తేగాని తెలియదు. ఏమైనప్పటికి ఎవరికయితేసహాయము చేయాలని prohibition ను introduce చేశామో వారికి కొంతవరకు సహాయము జరిగినదని చెప్పితీరాలి అని నా అభిప్రాయము.

శ్రీ జి. లచ్చన్న :— Poverty ఎక్కువగా వున్న ప్రాంతాలలోనే illicit liquor cases ఎక్కువగా వున్నవనే సంగతి ప్రభుత్వం గుర్తించినదా ?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— అది సరే. ప్రతిచోట cases వుంటూ వుంటాయి. అది fundamental faultఒప్పుకోవాలి. Law ను break చేస్తున్నారనే సంగతి cases ను బట్టి తెలుస్తున్నది. ఏదో ఎన్నికలు అయినతరువాత ఇక్కడకు వచ్చి prohibition fail అయినది అని అనుకోవడము పొరపాటు.

Corruption గురించి పదే పదే చెప్పడం జరుగుతోంది. Corruption లేదని ప్రభుత్వము అనడములేదు. కాని అందరిని అదేమాదిరి అనడము services కు అంత మంచిది కాదేమో అనుకొంటాను. దీనిని reduce చేయడానికి అందరి effort కావాలి. ప్రభుత్వానికి సంబంధించినంతవరకు తగిన చర్యలు తీసుకొంటూనే వున్నది. Departmental actions తీసుకొంటూనే వున్నది. Anti-corruption Bureau ను స్థాపించాము. చిన్న చిన్న వారిని పట్టుకోవడమే కాదు పెద్ద పెద్ద గెజిటడ్ ఆఫీసర్లను మంచి మంచి ఉద్యోగాలు చేస్తున్నవారినే వీలున్నంతవరకు పట్టుకొంటున్నారు. Moral value in Society పెరగాలి. ఇంగ్లండులో ఇప్పటికి కొన్ని corruption cases detect అవుతున్నవని నేను ఎక్కడో విన్నాను. రష్యాలో వున్నదో లేదో నాకు తెలియదు. సుందరయ్యగారు చెప్పాలి. ఒక మాట మనవి చేస్తున్నాను. గవర్నమెంటు ప్రయత్నము చేస్తున్నది. దీనికి సభ్యులు ప్రజల సహకారం కావాలి అని మనవి చేస్తున్నాను.

ఎక్కడయితే dry lands వున్నవో అక్కడ, ముఖ్యముగా రాయలసీమ ఏరియాలో విపరీతమైన కరువు పరిస్థితిని 1960 లో ఎదుర్కోవలసి వచ్చింది. కేంద్రప్రభుత్వ సహాయంవల్లకాని, ఈ ప్రభుత్వం యొక్క సహాయంవల్లకాని దాదాపు కోటిన్నర రూపాయలు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. మళ్లీ దురదృష్టవశాత్తూ ఈ సంవత్సరం కూడా అంత విస్తృతంగా కాకపోయినా అనేక ప్రాంతాలలో ఇటువంటి కండిషన్స్ రావటం, తాత్కాలిక సహాయంగా 80 లక్షల రూపాయలు ఖర్చు పెట్టటం జరిగింది. ఏదో జబ్బు చేస్తే మందు వేసినట్లుగాగాక పర్మెనెంట్ ఫామిన్ రిలీఫ్ పనులు ఏమైనా చేయాలని ప్రభుత్వం ఆలోచించటం, కేంద్రప్రభుత్వానికి వ్రాయటం, వారితో ఆలోచించటం వారు కొన్ని పైలట్ ప్రాజెక్టులు తీసుకోండని ఆంధ్ర తెలంగాణాలలో పదమూడు ఏరియాలను సూచించటం జరిగింది. దానికి అయ్యే ఖర్చు, సాయిల్ కన్సర్వేషన్‌కు అనుకోండి, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్స్‌కు అనుకోండి, వెల్స సింకింగ్‌కు అనుకోండి లేదా మరేమైనా పనులకనుకోండి మొత్తం సుమారు ఏడు కోట్ల ఇరవై అయిదు లక్షల రూపాయలతో ఒక ప్రోగ్రాం వేయటం, అది కేంద్రప్రభుత్వానికి చెప్పటం జరిగింది. ఏరియాను బట్టి, వున్న జనాభాను బట్టి సుమారు ఏడు కోట్ల ఇరవై అయిదు లక్షలతో ఒక ప్లాను వేయటం జరిగింది. దానిని కేంద్రప్రభుత్వ కూడ కొంత ముందుకువెళ్లి ముందు రోజుల్లో అందచేస్తుందనే ఆశ కూడా వుంది. ఏదైనా మన ప్రభుత్వం కూడ శ్రద్ధతీసుకొని పర్మెనెంట్ రిలీఫ్ పనులు ఫామిన్ ఏరియాలలో చేయటానికి ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:— ప్రభుత్వం ఇప్పటికి ఆ ఏరియాలో ఎంతమందికి పని కల్పించింది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఎంతమందికో మనవిచేయలేను కాని దాదాపు కోటిన్నర వరకూ ఖర్చు పెట్టాము. తక్కావీలకు, బావులకు, రోడ్లకు, ఇతర అప్పులకు ఖర్చు పెట్టాము. ఎందరిని ఎంప్లాయ్ చేశారన్నది నేను చెప్పలేను. సాధారణంగా రోడ్ల పనులు, హైలెవెల్ ఛానల్ ఏరియాలో ముందుగా చేయటం

జరుగుతున్నది. I cannot give correct figures as to how many were employed, but I can give the heads under which money was spent and how much money was spent for granting interim relief.

శ్రీ టి. నాగిరెడ్డి:— తాత్కాలికంగా ఖర్చుపెట్టబడింది 30 లక్షల రూపాయలు. ఆ సొమ్ము రాయలసీమలో ఆ ఫామిన్ ఏరియాలలో కాకుండా రాష్ట్రం మొత్తం మీద ఖర్చుపెట్టిన డబ్బు. అలా కాక ఆ ప్రాంతాలలో ఖర్చు పెట్టబడిన డబ్బు ఎంత ఆ 30 లక్షలలో ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఆ వివరాలు లేవు కాని అనంతపురం జిల్లాకు పదిహేడు లక్షలు ఇచ్చాము. అవిశ్వాన్ని తగ్గించటానికి ప్రయత్నిస్తున్నాము. దానితోపాటు ఆర్గనైజేషన్ మెథడ్స్ డివిజన్ పెట్టాము. అది కూడా కొంత పని చేస్తున్నది. వేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించటానికి పని చేస్తున్నాము. ప్రభుత్వ చేతుల్లోవున్న, హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్ చేతుల్లోవున్న అధికారాలను చాలా కేసెస్‌లో క్రిందవున్న స్టాఫ్‌కు ఇవ్వటం జరుగుతున్నది. ఏదైనా స్పీడ్‌గా జరగాలనే ఉద్దేశంతోనే చేయబడుతున్నది. రిక్రూట్‌మెంట్ విషయంలో సభ్యులు ప్రశ్నలు వేశారు, క్లరికల్ స్టాఫ్, స్టెనో టైపిస్టులు, టైపిస్టులు వీరిని పబ్లిక్ సర్వీస్ కమీషన్ రిక్రూట్ చేస్తూవుండేది. అది దానికి భారంగా వుంది. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటి కూడ సిఫార్సు చేసింది. వీరి లెవల్‌లో రిక్రూట్‌మెంట్ జిల్లా లెవల్‌లో జరిగితే మంచిదని సిఫార్సు చేస్తే గత ఫిబ్రవరిలోనే కాబినెట్ ఒప్పుకొని ఉత్తరువులు జారిచేయటం జరిగిందని మనవిచేస్తున్నాను.

మెడికల్ స్టోర్స్ ఇక్కడే లొకేట్ చేద్దామనుకొన్నాము. కేంద్రప్రభుత్వం వారు ఒక సెంటర్ లొకేట్ చేస్తామని నిర్ణయం చేసుకొన్నప్పుడు మన యొక్క స్కీము డ్రాప్ చేసుకొన్నాము. వారు లొకేట్ చేయటం జరుగుతున్నది. బిల్డింగ్ తీసుకొన్నారు. ఇక్కడ వారు ఆ స్టోర్స్ లొకేట్ చేస్తారు. ఇక, గౌరవ సభ్యులు చేసిన డిమాండ్స్‌ను రేపు రాబోయే బడ్జెటులో ఇండివిడ్యువల్ డిమాండ్స్ వచ్చినప్పుడు చూసుకోవచ్చు. ప్లాన్ ప్రొగ్రెస్ యొక్క టెంపోను మైన్‌టైన్ చేసుకొంటూ మన కార్యక్రమములను నిర్విఘ్నంగా కొనసాగించుకోవాలన్నప్పుడు తప్పకుండా మనం బోర్డ్ పాలసీని ఎడాప్ట్ చేసుకొని ముందుకు పోవాలని మనవి చేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— లెజిస్లేటర్స్‌కు కొన్ని ఫెసిలిటీస్ ఇవ్వాలని నేను మనవిచేశాను. వాటిని రాబోయే సమావేశానికైనా ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— చిన్న విషయాలు ఆలోచించవచ్చును.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— చిన్నవే కాబట్టి తప్పకుండా చేయించండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ముఖ్యమంత్రిగారు నిన్న ఒక ప్రకటనలో నాగార్జునసాగర్ ఒకటే ఫేజ్ క్రింద చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం చేసే ఫేజ్ 21 క్యూసెక్కులకు సంబంధించినదిగా చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అటువంటి విషయాలు హఠాత్తుగా రైజ్ చేస్తే కష్టం. మన ఉద్దేశంలో నాగార్జున సాగర్ ఒకటే ఫేజ్ అనుకొంటున్నాము. ఇతరులు అది అంగీకరిస్తారో లేదో చూడాలికదా.

శ్రీ వి. సుందరయ్య:— అన్ని చిన్నవిషయాలకు కూడ సరిగా సమాధానం రాకపోవటం వల్లనే దాదాపు 300 లకు మించి కట్ మోషన్స్ వచ్చాయి. వాటిని సానుభూతితో ఆలోచించి పరిష్కరిస్తామని ప్రభుత్వం అంటున్నది. రేపు రాబోయే బడ్జెటు ముందు ఈ కట్ మోషన్స్ ఇచ్చిన సభ్యులకు ఆయా డిపార్టుమెంటుల ద్వారా అసలు దానిపై ప్రభుత్వం యొక్క దృక్పథం ఏమిటో ఆ యా మెంబర్లకు సమాధానం ఇవ్వాలని నేను గత 5, 6 సంవత్సరాలనుండి చెబుతున్నాను. ఇంత వరకు సానుభూతితో ఆలోచిస్తామని చెప్పటమే కాని చేయలేదు. ఇప్పుడయినా అలా సమాధానం ఇస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— చాలా కట్ మోషన్స్ వుంటున్నాయి. సాధ్యమైనంత వరకు ఇంపార్టెంట్ అయినా అయిన వాటికి సమాధానం ఇస్తునే వున్నాము. కట్ మోషన్స్ కే కాకపోయినా ఫలానా స్కీము ఏమయింది అని ఉత్తరం వ్రాసినా సమాధానం ఇస్తున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇవ్వటంలేదు. అపొజిషన్ అయితే సమాధానం ఇవ్వనక్కరలేదని ఫైల్ మీద వ్రాస్తున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— చాలా పొరబాటు. ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు అపొజిషన్ అని, మా పార్టీ అని విచక్షణ లేకుండా అంతా న్యాయంగా జరుగుతున్నది. దానిలో అనుమానం లేదు. పెద్ద పెద్దవిషయాలను గురించి, స్కీముల గురించి, డెవలప్ మెంట్ కార్యక్రమాల గురించి ఉత్తరం వ్రాస్తే సమాధానం వస్తుందని మనవిచేస్తున్నాను. నేను అనేకం చూశాను.

*తెన్నేటి విశ్వనాథం:—ఇప్పుడు cut motion విషయంలో వాటిగురించి Department వారు ఏదైనా వ్రాసి ఉంటారు. వ్రాయక తీరదు. ఇక్కడ జవాబు చెప్పడానికి time లేకపోయింది మంత్రిగారికి. కాని ఆ cut motions పెట్టినటువంటి మాకు ఏదైనా జవాబు అందజేస్తే, ఈ బడ్జెటు సమావేశం అయ్యేలోపల, చాలా బాగుంటుంది. ఆ సమాధానం satisfactory గా ఉంటే, ఇన్ని cut motions రావు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి.—సమాధానాలు ఇచ్చినా ఇవ్వకపోయినా, cut motions పెరుగుతూనే ఉంటాయి. దాంట్లో ఏమీ అనుమానం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇంగ్లాండులో కూడా ఇటువంటి సాంప్రదాయం ఉన్నది. Cut motions ఇచ్చినట్లు అయితే, వాటికి జవాబులు డిపార్టుమెంటు ద్వారా కనుగొని వ్రాయడము జరుగుతుంది. అది మంచి పద్ధతి. అది ఇక్కడ కూడా అవలంబిస్తే బాగుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అయితే, బహుశ, అక్కడ ఇన్ని cut motions ఉండవేమో అనుకొంటాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— వాటికి జవాబులు ఇవ్వడంవల్ల అవి తగ్గిపోతాయండి.

శ్రీ వి. రాజగోపాలనాయుడు:—అధ్యక్షా, ఇంతకుముందు నూకల రామ చంద్రారెడ్డిగారు Agricultural minister గా ఉన్నప్పుడు, వారు cut Motions కు జవాబు ఇస్తూ ఉండేవారు. అది చాలా సులభ సాధ్యమైనదని వారు నిరూపణ చేసినారు కాబట్టి ఇప్పుడు కూడా అలాగే ప్రతి మంత్రిగారు కూడా జవాబులు ఇవ్వడానికి వీలుంటుంది. ఆ విధంగా చేస్తారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—అది వచ్చే సమావేశములో ఆలోచన చేయవచ్చు.

DEMAND No. I - LAND REVENUE: Rs. 1,06,88,100.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 1,06,88,100 for land Revenue by .. Rs. 100

For not abolishing tax on land.

The motion was negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 1,06,88,100 for land Revenue by .. Rs. 100

For not abolishing taxes to the peasants who pay taxes less than .. Rs. 10

The motion was negatived.

A poll was demanded. The House divided thus:—
Ayes 70; Noes 155; Neutrals nil.

The motion was negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Re. 1

భూమిలేని వారికి బంజరు భూముల పంపకము పూర్తి చేయుటలో విఫలమైనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

జిల్లా స్థాయీ పరిపాలనలో లంచగొండితనమును నిర్మూలించుటకై ప్రభుత్వం ఎట్టి చర్యలను తీసుకొనక పోయినందుకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

ప్రస్తుతము ప్రభుత్వము భూమిశిస్తు బకాయీలను, సర్ చార్జి బకాయీలను, తక్కావి బకాయీలను, భూమిశిస్తులో కల్పి అన్ని ఒకేసారి వసూలకు పూనుకొన్నందుకు విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

రెవిన్యూ బోర్డును రద్దుపర్చకుండ అమలు జర్పుతున్నందుకు ప్రభుత్వము విధానమును ఖండించుటకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

రైత్వారీ గ్రామాలలో కూడ పంపకాలు, విక్రియాలవల్ల సంబంధించిన ఉపభాగముల హద్దులనిర్ణయము సమగ్రమైన సర్వేజరుపుటకుఅవసరమనితెల్పుటకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

తెలంగాణా గ్రామాలలో సేత్‌సింధీలకు నెలసరి 6-0-0 రూపాయలకు బదులు 15 రూపాయలు నెలసరి జీతము నిర్ణయించనందుకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

గ్రామాధికారుల వారసత్వహక్కులను నేటివరకు గూడ రద్దు పర్చకుండ అవలంబిస్తున్న ప్రభుత్వ విధానమును ఖండించుటకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

తెలంగాణాలో జాగీరు గ్రామాలలో భూమిశిస్తు ఖాల్సా గ్రామాల్లోవున్న భూమిశిస్తుకు సమానం చేయకుండ జాగీరుదారుల కాలములో విధించిన భూమిశిస్తు పైన వసూలు చేస్తున్నందులకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

ప్రస్తుతము వ్యవసాయ కూలీలు, పేదరైతులు దాదాపు 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములకు బంచరాయి, పోరంబోకు, ఖారిజుఖాత చేరువులో దట్టునది గర్భభూములను సేద్యము చేయుచున్న రైతాంగం పేర పట్టా చేయకుండ ప్రతి సంవత్సరము పెనాల్టీ- శాపీను విధించుతున్నందులకు.

To reduce the allotment of Rs. 1,06,88,100 for Land Revenue by .. Rs. 100

బంజరు భూములు రాజకీయ బాధితులకు యిచ్చుటలో ప్రస్తుతము ప్రభుత్వము అనుసరిస్తున్న పద్ధతి మార్చవలెనని సమీప అడ్డుభూములతోను, భూములు లేని పేదల స్వాధీనములో లేని భూములను వారికిచ్చుటకు యోచింపవలెనని తెల్పుటకు.

